తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
RNI NO.APTEL / 2013 /50370
ఆదివారం 14.04.2024 | సంపుటి : 10 సంచిక : 275 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
తెలంగాణ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# పతనమవుతున్న పత్తి.. ఘాటుతగ్గిన మిర్చి

## రైతులపై మోదీ సర్కారు అలక్ష్యం

### పత్తి సాగు ఇలా..

| సం॥ | ఎకరాలు(లక్షల్లో) |
|---|---|
| 2014 | 42 |
| 2019 | 54.50 |
| 2020 | 60.53 |
| 2021 | 75 |
| 2022 | 50 |
| 2023 | 44.92 |

### మిర్చి ఎర్ర బంగారమే.. కానీ..

రాష్ట్రంలో మరో ప్రధానమైన వాణిజ్య పంట మిర్చి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో సుమారు 2.5 లక్షల ఎకరాల్లో పండిస్తున్నారు. మిగిలిన జిల్లాల్లో 50 వేల ఎకరాలలోపే సాగవుతోంది. గతంలో గిట్టుబాటు ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈసారి మిర్చి రేటు అనూహ్యంగా పెరిగింది. సరిపడా కోల్డ్ స్టోరేజీలు లేకపోవడంతో మిర్చి ఒక్కసారిగా మార్కెట్‌లోకి వచ్చినప్పుడు దళారులు రేట్లు తగ్గిస్తున్నారు. ఈ సమస్యకు సర్కారు పరిష్కారం చూపాల్సి ఉంది. అలాగే చీడపీడల వల్ల గతేడాది రైతులకు ఎకరాకు రూ.లక్షన్నర వరకు నష్టం వచ్చింది.

- మద్దతు ధరలేక బావురుమంటున్న వాణిజ్య పంటల రైతులు
- గత ఐదేళ్లు పత్తికి గులాబీ చీడపీడ, మిర్చి పంటకు వైరస్ తెగులు
- మరోవైపు గిట్టుబాటు ధరలేక నష్టాలకే అమ్మకం
- తెలంగాణలో ముంచుకొస్తున్న వ్యవసాయ సంక్షోభం

## వ్యవసాయంపై నిర్లక్ష్యం

ప్రత్యేకప్రతినిధి(హైదరాబాద్,జనంసాక్షి):



2014 లోక్‌సభ ఎన్నికల్లో కనీస మద్దతు ధర 50 శాతం పెంచుతామని, వ్యవ సాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార సులు అమలు చేస్తామని బీజేపీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించింది. కానీ మద్దతు ధర పెంచింది మాత్రం వందల్లో మాత్రమే.. రైతుల పంటకు కనీస మద్దతు ధర లభించాలంటే మార్కెట్‌లో వ్యాపారులతో మార్కెటింగ్ శాఖ అధికారులు కుమ్మక్కు కాకుండా చర్యలు తీసుకోవాలి. పంటల సాగుకయ్యే ఖర్చుపై క్షేత్రస్థాయిలో సర్వే జరిపి గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోవచ్చు. పెట్టుబడి, రైతు శ్రమతోపాటు వడ్డీనీ పరిగణనలోకి తీసుకోవాలన్న స్వామినాథన్ రైతు సాగుచేసే పంటల వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి కనీస మద్దతు ధర ఇవ్వాలని కొన్నేళ్లుగా రాజకీయపార్టీలు, రైతు సంఘాలు, స్వచ్ఛంద మిగతా 2లో..

**రాష్ట్రంలో వాణిజ్య పంటల సాగు తగ్గుతోంది. రాష్ట్రంలో పత్తి, మిర్చి ప్రధానమైన వాణిజ్య పంటలుగా ఉన్నప్పటికీ.. కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధర గిట్టుబాటు కాకపోవడంతో రైతులు సాగుకు ఆసక్తి చూపడం లేదు. ప్రభుత్వాలు మారుతున్నా మద్దతు ధర రైతుకు కావాల్సినంత, అనుకున్నంత పెరగకపోవడంతో నష్టాల పంటలు సాగు చేయలేకపోతున్నారు. చీడపీడల కారణంగా గతేడాది మిర్చి రైతులకు ఎకరాకు రూ.1.5 లక్షల వరకు నష్టపోయారు. పత్తికి ధరలు కొంత అనుకూలంగా ఉన్నా చీడపీడలు రైతులకు మరింత నష్టాన్ని చేకూర్చుతున్నాయి.**

### జూన్ మొదటి వారంలో పంట వేస్తే మంచి దిగుబడి ..

– డాక్టర్ వై ప్రశాంత్
వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం వరంగల్

తెలంగాణ ప్రాంతంలోని మధ్య తెలంగాణ దక్షిణ తెలంగాణలో పత్తి పంట 70% వర్షాధారంతోనే పండి స్తున్నారు. అయితే పండించే పంట భూమిలో సారవం తంగా లేకపోవ డం సమస్యగా మారింది. దీంతో రైతులు గత రెండు సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నారు. ఆలస్యంగా పంట వేయడం వల్ల కూడా అనుకున్న సమయానికి పంట సరైన దిగుబడి కూడా లేకపోవడం జరుగుతుంది. జూన్ మొదటి వారంలో పంటవేస్తే మంచి దిగుబడి వస్తుంది.

### కేరళ తరహాలో మద్దతు ధరలుండాలి..

**- తీగల సాగర్(ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రైతు సంఘం**
పత్తికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇం డియా మద్దతు ధర నిర్ణయిస్తుంది. కొనుగోళ్లు చేస్తుంది. మిర్చి మద్దతు ధర నిర్ణయించడం లేదు. పత్తి సాగు పడిపోతున్నది. మిర్చికి వైరస్ సోకడంతో పంట నష్టం జరుగుతున్నది. రైతులు ఆత్మహత్యలు చేసుకుం టున్నారు. పత్తికి గులాబీ తెగులు వస్తున్నది. అందువల్ల నష్టం జరుగుతున్నది. రెండేం డ్లుగా పంటలకు ఇన్సూరె న్స్ లేదు. పంట నష్టం జరిగినప్పుడు పరిహారం దక్కడం లేదు. పత్తికి మద్దతు ధర నిర్ణయించినప్పటికీ కొను గోలుకు గ్యారెంటీ లేదు. నిర్ణయించిన ధర రావడం లేదు. ప్రయివేటు వ్యాపారులకు నష్టానికి అమ్ముకుం టున్నారు. మిర్చికి ఎగుడు దిగుడు ధరలు ఉంటున్నాయి. మిర్చికి ఎకరానికి లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారు. అనుకోని తెగుళ్లు వచ్చినప్పుడు నష్టం జరుగుతోంది. మిర్చికి కూడా మద్దతు ధర నిర్ణయించాలి. నాణ్యమైన మిర్చి రాష్ట్రంలో సాగవుతోంది. కేంద్రం పట్టించుకుని ధర నిర్ణయించాలి. కేరళ తరహాలో మద్దతు ధరలు ప్రకటించి మిర్చి రైతులను, పత్తి రైతులను ఆదుకోవాలి.

### 2023-24 సంవత్సరానికి వానాకాలం మార్కెట్ సీజన్‌కు పత్తికి కేంద్రం ప్రకటించిన మద్దతు ధరలు

| పంటలు | కనీస మద్దతు ధర 2014-15 | కనీస మద్దతు ధర 2022-23 | కనీస మద్దతు ధర 2023-24 | ఖర్చు (ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2023-24) | 2022-23 కంటే కనీస మద్దతు ధర పెరుగుదల |
|---|---|---|---|---|---|
| ప్రత్తి (మధ్యరకంపింజ ) | 3750 | 6080 | 6620 | 4411 | 540 |
| ప్రత్తి (పొడవు పింజ ) | 4050 | 6380 | 7020 | - | 640 |

### ధరల విశ్లేషణ

ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవయా మార్కెట్ ఇంటిలిజెన్స్ కేంద్రం రాష్ట్రంలోని ప్రధాన మార్కెట్లలో 15 నుంచి 21 ఏండ్ల నెలవారీ ధరలను విశ్లేషించింది. వరంగల్ ప్రధాన మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే వచ్చే నవంబర్ ఫిబ్రవరి మధ్యకాలంలో పత్తి ధర క్వింటాల్‌కు రూ. 7,550 నుంచి రూ.8,000 వరకు ఉంటుందని తెలిపిం ది. పంట రకం, నాణ్యత, అంతర్జాతీయ ధరలు, ఎగుమతి దిగుమతి పరిస్థితులపై ఆధారపడి అంచనా ధరల్లో మార్పు ఉండొచ్చని పేర్కొంది. అయితే ఈ అంచనాలకు అనుగుణంగానైనా కేంద్రం మద్దతు ధరల్లో మార్పులు తేవాలని రైతు సంఘాల నాయకులు సూచిస్తున్నారు.



# జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు

హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం

ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపణ

కేజ్రీవాల్ పిటిషన్‌పై ఏప్రిల్ 15న సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ(జనంసాక్షి):తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజీవ్రాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక మిగతా 2లో..


12లో

## తాగునీటి ఇబ్బందులు ఉండవు

ప్రణాళికా బద్ధంగా మంచి నీటి సరఫరా

ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా

# భాజపా మతపిచ్చిలేపుతోంది

## లేనిపోని మాటలతో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పనైనా చేశారా?

అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా భాజపా రాజకీయం..?

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో మోదీపై నిప్పులు చెరిగిన గులాబీ బాస్ కేసీఆర్

దళితబంధు ఇతర హామీలపై కాంగ్రెస్‌ను నిలదీయాలని పిలుపు

**రంగారెడ్డి(జనంసాక్షి):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరి ధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? మిగతా 2లో..





# ఇజ్రాయిల్‌లో హై అలర్ట్

- ఇరాన్ బెదిరింపు నేపథ్యంలో నెతన్యాహు అప్రమత్తం
- ఏక్షణాన్నైనా దాడులు జరగొచ్చు: జో బైడెన్

**గాజా(జనంసాక్షి):** ఇజ్రాయిల్‌పై ఏ క్షణమైనా ఇరాన్ అటాక్ చేస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీన డమస్కస్‌లో జరిగిన ఓ దాడి కేసులో ఆగ్రహంతో ఉన్న ఇరాన్.. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్‌పై అటాక్ చేయాలన్న దీక్షతో ఉన్నది. శుక్రవారం ఎటువంటి దాడి జరగపోయినా. ఇజ్రాయిల్ రక్షణ దళాలు మాత్రం హై అలర్ట్‌లో ఉన్నాయి. కొన్ని చోట్ల యాంటీ మిస్సైల్ మొబైల్ లాంచర్లను అప్రమత్తం చేశారు. ఇరాన్ దాడుల్ని తిప్పికొట్టేందుకు ఇజ్రాయిల్ దళాలు కంటి మీద కునుకు లేకుండా జాగ్రత్తగా ఉన్నాయి. లెబనాన్‌లో ఉన్న హిజ్‌బుల్లా కేంద్రాన్ని శుక్రవారం టార్గెట్ చేసిన ఇజ్రాయిల్ ప్రకటించింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ మిగతా 2లో..



# నేడు బీజేపీ 'సంకల్ప పత్ర్'

## మేనిఫెస్టో విడుదల చేయనున్న మోడీ

కాంగ్రెస్ హామీలకు దీటుగా రూపకల్పన

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** సంకల్ప పత్ర్ పేరుతో భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల కోసం మేనిఫెస్టోను ఆదివారం విడుదల చేయనుంది. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న మేనిఫెస్టో విడుదల చేయనున్నారు. రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆధ్వర్యంలో మేనిఫెస్టోను సిద్దం చేశారు. ప్రజల అభిప్రాయాలు సేకరించిన తర్వాత మేనిఫెస్టో తయారు చేసింది ఆ కమిటీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ తదితరులు ఈ సంకల్ప పత్రాన్ని ఆవిష్కరించనున్నారు. మోడీ గ్యారెంటీ, మిగతా 9లో..





### ప్రచారానికి 'తియ్యటి' విరామం..

స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి స్వీట్లు కొన్న రాహుల్


**తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి.. ఓ 'స్వీట్' గిఫ్ట్ తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం.. రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు.రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. కొయంబత్తూరులో స్టాలిన్‌తో కలిసి రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే.**

# బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్(జనంసాక్షి):** బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు. శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్ షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని మిగతా 9లో..







## కాంగ్రెస్‌లోకి మెదక్ బీజేపీ నేతలు

### కండువా కప్పి ఆహ్వానించన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**అధికార పార్టీ కాంగ్రెస్‌లోకి నాయకుల వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఇటీవల కొందరు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు చేరగా.. శనివారం బీజేపీ నుంచి మరో ఇద్దరు లీడర్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అలాగే మక్తల్ బీజేపీ నేత జలంధర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి నుంచి పులిమామిడి రాజు, మక్తల్ నుంచి జలంధర్ రెడ్డిలు బీజేపీ అభ్యర్థులుగా పోటీ చేసి ఓడిపోయారు.

## కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుంది

### ఇండియా కూటమికి మంచి ఫలితాలు వస్తాయి

### కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో 'ఇండియా' కూటమి అద్భుతమైన విజయాన్ని సాధిస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం ఉదయం పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం మాట్లాడుతూ.. 'నేను అన్ని రాష్ట్రాల గురించి మాట్లాడలేను. కానీ తమిళనాడులో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. కేరళలో యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ ఫ్రంట్ 20 సీట్లను గెలుస్తాయి. అక్కడ బీజేపీ ఒక్కసీటు కూడా గెలవకపోవచ్చు. ఇక కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. 2019 కంటే కాంగ్రెస్‌కు ఈసారి ఎక్కువ సీట్లే వస్తాయి' అని చిదంబరం చెప్పుకొచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో విజయావకాశాల గురించి సీనియర్ కాంగ్రెస్ నేత పి. చిదంబరం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ పార్టీ గత లోక్‌సభ ఎన్నికలకంటే ఎక్కువ సీట్లే ఈ ఎన్నికల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీ మెరుగైన పనితీరును కనబరుస్తుందని అన్నారు. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలో 'ఇండియా' కూటమికి మంచి ఫలితాలు వస్తాయని ఆయన పేర్కొన్నారు. కాగా, 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే.

## ప్రజలను ఆదుకోవడంలో కాంగ్రెస్,బీజేపీలు విఫలం

### హరీశ్‌రావు

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, లోకసభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు డిమాండ్ చేశారు. దౌల్తాబాద్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పీ వెంకట్రామరెడ్డితో కలిసి పాల్గొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమి లేదని.. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని.. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు.మాయమాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసునన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రూ.2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ.500 బోనస్ ఏమైందని ప్రశ్నించారు. దౌల్తాబాద్‌కు వచ్చేటప్పుడు మిరుదొడ్డిలో మహిళా రైతులతో మాట్లాడానని, వడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయారని తెలిపారు. మహాలక్ష్మి ద్వారా రూ.2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్‌గా పనిచేసిన పీ వెంకట్రామరెడ్డి అందరికీ సుపరిచితుడేనని, ఇక్కడి అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారన్నారు. గతంలో దుబ్బాకలో అనాథలు రాధారాధికలకు అండగా ఉండి.. విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు.ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థికి ఘన విజయం అందిద్దామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దుబ్బాక అంటే మొదటి నుంచి ఉద్యమ నాయకులు కేసీఆర్, హరీశ్‌రావు అడుగులో అడుగై ముందుకు సాగడం జరిగిందన్నారు. జిల్లా నుంచే కేసీఆర్, హరీశ్‌రావు ప్రాతినిథ్యం వహిస్తున్నారన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ అభ్యర్థికి ఆదరణ కరువైందని, బీజేపీ అభ్యర్థికి ఆ పార్టీ వాళ్లే ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. మాయ మాటలు చెప్పే రఘునందన్‌ను రెండుసార్లు చిత్తు చిత్తుగా ఓడించడం జరిగిందన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందన్నారు.

## ఇండియా కూటమితో బీజేపీలో వణుకు

### నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా

**శ్రీనగర్(జనంసాక్షి):**'ఇండియా' కూటమిని, కూటమి అభ్యర్థులను చూసి బీజేపీ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని జమ్మూకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూక్ అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని ప్రధానమంత్రి ఇప్పుడెందుకు ఇవ్వలేదని నిలదీశారు.ఇండియా కూటమి ఇక్కడి 6 సీట్లూ గెలుచుకుంటుంది. కుటుంబపాలన ఏముంది? మేము ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాం. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీలో వారసత్వపాలన లేదా? నేషనల్ కాన్ఫెరెన్స్, కాంగ్రెస్ పార్టీల్లోనే ఉన్నాయా? ఒక పారిశ్రామికవేత్త తన పిల్లలను పారిశ్రామికవేత్తలను చేయాలనుకుంటాడు. వాళ్లేమైనా ఓట్లు తీసుకుంటారా? కానీ మేము ఓట్లు అడుగుతాం అని అన్నారు.

## పతనమవుతున్న పత్తి... ఘాటు తగ్గిన మిర్చి



సంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఉత్పత్తి తగ్గినా పెరగని రేటు**

2023-24 సంవత్సరంలో భారతదేశంలో పత్తి ఉత్పత్తి 295.1 లక్షల బేళ్లకు తగ్గుతుందని ప్రభుత్వ, వ్యాపార వర్గాలు అంచనా వేశాయి. 15 సంవత్సరాల్లో ఇదే కనిష్ట స్థాయి ఉత్పత్తిగా నమోదవుతుందని అంచనా లున్నాయి. 2013-14లో దేశంలో 398 లక్షల బేళ్ల ఉత్పత్తయింది. అత్యధికంగా ఆ సంవత్సరంలో 117 లక్షల బేళ్ళ పత్తి విదేశాలకు ఎగుమతైంది. 2021-22లో 338 లక్షల బేళ్ళ పత్తి గరిష్టంగా ఉత్పత్తయింది. 2022-23లో ఉత్పత్తి 336 లక్షల బేళ్ళకు తగ్గగా, 2023-24లో 300 లక్షల బేళ్ళ కన్నా తక్కువ స్థాయికి దిగజారటం ఆందోళన కలిగిస్తున్నది. 2022లో పత్తిధర క్వింటాలుకి రూ. 8,000 నుండి రూ.10,000 మధ్య కదలాడింది. ఉత్పత్తి తగ్గుతున్న నేపథ్యంలో ధరలు మరింత పెరుగుతాయని రైతులు ఆశించారు. 2023 నవంబరు నుండి ప్రారంభమైన సీజనులో ధరలు కనీస మద్దతు ధర కన్నా తక్కువ స్థాయిలో ఉన్నాయి. మధ్య పింజ పత్తికి క్వింటాలుకి రూ. 6620, పొడుగు పింజ పత్తికి రూ. 7020 గా కనీస మద్దతు ధరలుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. వర్షాల వల్ల తడిసి, తేమ శాతం ఎక్కువగా ఉన్న పత్తికి క్వింటాలుకి రూ. 5000 నుండి రూ. 6000 కన్నా ఎక్కువ ధరలు లభించటం లేదు. తేమ శాతం తక్కువగా ఉండి, నాణ్యమైన పత్తికి కూడా కనీస మద్దతు ధరల కన్నా ఎక్కువ ధరలు లభించటం లేదు.తెలంగాణలో నికర విస్తీర్ణం 135.63 లక్షల ఎకరాలు. స్థూల పంటల విస్తీర్ణం 203 లక్షల ఎకరాలు. రాష్ట్రంలో నికర సాగునీటి ప్రాంతం దాదాపు 55 లక్షల ఎకరాలు, 78.1 లక్షల ఎకరాల స్థూల సాగునీటి ప్రాంతం. రాష్ట్రం లోని 59.48 లక్షల మంది రైతుల్లో 65% మందికి హెక్టారు కంటే తక్కువ భూమి ఉంది. వర్షాకాలంలో ప్రధాన పంటలు పత్తి, వరి, ఎర్రజొన్న, మొక్కజొన్న, సోయాబీన్ సాగులో తక్కువ వాటాతో ఉన్నాయి.

## ఇజ్రాయిల్‌లో హై అలర్ట్

దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. లుఫ్తాన్సా విమాన సంస్థ తమ విమానాలను నిలిపివేసింది. ఇరాన్ వైమానిక మార్గాన్ని వాడడం లేదని చెప్పింది. టెహ్రాన్ నుంచి వచ్చి వెళ్లే విమానాలను రద్దు సస్పెండ్ చేసినట్లు లుఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ పేర్కొన్నది. ఏప్రిల్ 18వ తేదీ వరకు విమానాల రాకపోకలు ఉండదని, ఇరానియన్ ఎయిర్ స్పేస్‌ను కూడా వాడడం లేదని లుఫ్తాన్సా చెప్పింది. కాగా ఏ క్షణంలోనైనా ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి చేయొచ్చన్న సంకేతాలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. టెల్‌అవీవ్‌పై క్షిపణులతో విరుచుకుపడేందుకు టెహ్రాన్ సమాయత్తమైందన్న నిఘా వర్గాల సమాచారం ధ్రువీకరించేలా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందించారు.ఏ మాత్రం ఆలస్యం చేయకుండా దాడి చేస్తారని ఆయన అంచనా వేశారు. "నేను రహస్య సమాచారం జోలికి వెళ్లాలనుకోవడం లేదు. దాడికి మాత్రం ఎంతో సమయం లేదని నా అంచనా. ఇజ్రాయెల్‌ను రక్షించేందుకు మేం కట్టుబడి ఉన్నాం. ఇరాన్ విజయం సాధించదు" అని స్పష్టం చేశారు. "చేయకండి" అంటూ ఒక్క పదంలో ఇరాన్‌కు సందేశం పంపారు.తాము ఇజ్రాయెల్ ఫిరంగి దళంపై డజన్ల కొద్ది క్షిపణులను ప్రయోగించామని ఇరాన్ మద్దతున్న హెజ్‌బొల్లా ప్రకటించింది. దక్షిణ లెబనాన్‌లోని ఆ గ్రూప్ స్థావరాలపై ఇటీవల ఇజ్రాయెల్ సేనలు జరిపిన దాడులకు ప్రతీకారంగా వీటిని చేపట్టినట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో అగ్రరాజ్యం అప్రమత్తమైంది. తన మిత్రదేశంతో పాటు తన బలగాలను రక్షించుకునేందుకు విధ్వంసక నౌకలను, అదనపు సైనిక సామగ్రిని పశ్చిమాసియాకు తరలిస్తోంది. ఒకవైపు సైనిక సన్నద్ధతను పెంచుతూనే.. మరోపక్క ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు దౌత్య ప్రయత్నాలను తీవ్రతరం చేసింది.కొద్దిరోజుల క్రితం సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడిలో రివల్యూషనరీ గార్డ్స్ దళానికి చెందిన కీలక సైనికాధికారులు మృతి చెందినప్పటి నుంచి ఇరాన్ ఆగ్రహంతో రగులుతోంది. ఇజ్రాయల్‌పై దాడి తప్పదని హెచ్చరిస్తోంది. అలాగే తమ మధ్యలో అమెరికా తలదూర్చకూడదని కోరింది. ఇదే జరిగితే.. ఇజ్రాయెల్-హమాస్‌ల వరకు పరిమితమైన ప్రస్తుత యుద్ధం.. మొత్తం పశ్చిమాసియాకు విస్తరించే అవకాశం ఉందని అగ్రరాజ్యం ఆందోళన చెందుతోంది.

**ఇరాన్ అదుపులో వాణిజ్య నౌక**

ఇజ్రాయెల్ - ఇరాన్‌ల మధ్య తార స్థాయికి చేరిన ఉద్రిక్తతలతో పశ్చిమాసియా నివురుగప్పిన నిప్పులా మారింది. ఈ పరిణామాల నడుమ హోర్ముజ్ జలసంధి సమీపంలో ఓ వాణిజ్య నౌకపై దాడికి దిగిన ఇరాన్ కమాండోలు దాన్ని స్వాధీనం చేసుకోవడం గమనార్హం.ఆ నౌకలో 17 మంది భారతీయులు ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే వారి విడుదల కోసం ఇరాన్ అధికారులతో భారత్ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

## తీహార్ జైలులో కేజ్రీవాల్‌కు వేధింపులు

హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు. జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చి న వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసు కునేందుకు తీహార్ జైలు పరిపాలనా యం త్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించలేదని, కిటికీ గుండా మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు. కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజ్రీవాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ నుంచి హక్కులను లాగేసుకోవద్దని తాను ప్రధాని మోదీని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థిస్తున్నానని సంజయ్ సింగ్ అన్నారు.

**కేజ్రీవాల్ పిటిషన్‌ను ఏప్రిల్ 15న సుప్రీంలో విచారణ**

మనీలాండరింగ్ కేసులో ఈడీ తనను అరెస్టు చేయడాన్ని సమర్థిస్తూ దిల్లీ హైకోర్టు వెలువరించిన



తీర్పును సవాల్ చేస్తూ దిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంలో వేసిన పిటిషన్‌ను భారత సుప్రీంకోర్టు ఏప్రిల్ 15న విచారించనుంది. న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం దీనిపై విచారణ జరపనుంది.ఎక్సైజ్ పాలసీ కేసులో మనీలాండరింగ్ విచారణకు సంబంధించి అరవింద్ కేజ్రీవాల్‌ను ఈడీ నెల రోజుల క్రితం అరెస్టు చేసింది. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా అక్కడ ఆయనకు నిరాశే ఎదురైంది. సీఎం అరెస్టును సమర్థించేందుకు ఈడీ వద్ద తగినన్ని ఆధారాలు ఉన్నాయని దిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. అరెస్టు విషయంలో దర్యాప్తు సంస్థను నిందించలేమని పేర్కొంది. మనీలాండరింగ్‌పై ఈడీ ఆధారాలు చూపించిందని, 2022 గోవా ఎన్నికలకు రూ.45 కోట్లు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని పేర్కొంది. తాజాగా కోర్టు ఆయనకు ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీనిపై కేజ్రీవాల్ సుప్రీంను ఆశ్రయించారు.మద్యం దుకాణాల వ్యాపారులకు లైసెన్సులు మంజూరుచేయడానికి వారి నుంచి ఆప్ నాయకులు రూ.100 కోట్లు తీసుకున్నారని సీబీఐ, ఈడీ ఆరోపించాయి. ఈ విధానం ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా, కొందరు మద్యం వ్యాపారులకు అనుకూలంగా ఉందని దర్యాప్తు సంస్థలు వెల్లడించాయి. కేజ్రీవాల్‌తోపాటు ఆప్ నేత మనీష్ సిసోడియా ఇదే కేసులో గతేడాది ఫిబ్రవరి నుంచి జైల్లో ఉన్నారు. ఈ కేసులో జైలు శిక్ష అనుభవించిన మరో ఆప్ నేత సంజయ్ సింగ్ ఇటీవల బెయిల్ పై బయటకు వచ్చారు.


## విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు

### విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్

**పుణె(జనంసాక్షి):**గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పే సరైన విధానమని తెలిపారు.ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు.. దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు.మహారాష్ట్రలోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా.. పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు."పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే, 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరులోనే..! ముంబయి దాడుల తర్వాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే.. చేయకపోవడమే వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ, 26/11 ముంబయి పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే.. తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం..?" అని జైశంకర్ అన్నారు."సరిహద్దులకు ఆవల ఉన్నాం కదా.. మనల్ని ఎవరూ టచ్ చేస్తారని ముష్కరులు అనుకుంటున్నారు. అది నిజం కాదని మనం రుజువు చేయాలి. ఉగ్రవాదులు ఎలాంటి రూల్స్ పెట్టుకుని దాడులు చేయరు.. అలాంటప్పుడు వారి చర్యలకు ప్రతిచర్యలు కూడా ఎలాంటి నియమాలకు లోబడి ఉండాల్సిన అవసరం లేదు" అని కేంద్రమంత్రి అభిప్రాయపడ్డారు.







## భాజపా మతపిచ్చిలేపుతోంది

పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిదే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయి. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు. నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు. కళ్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతో పాటు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామని హామీ ఇచ్చింది.. ఇప్పుడు తులం బంగారం యాడపోయిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గురుకులాల పెడితే ఆర్ఎస్ ప్రవీణ్ వాటిని అద్భుతంగా నడిపిస్తే ఐఐటీలు, ఐఐఎంలలో, మెడిసిన్, ఇంజినీరింగ్‌లో వేలాది దళిత, గిరిజన, బలహీనవర్గాల బిడ్డలు ఓవర్సీస్ స్కాలర్‌షిప్ తీసుకొని విదేశాల్లో విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. కుల, మతాల ప్రసక్తి లేకుండా కల్యాణలక్ష్మి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ ఏం హామీ ఇచ్చింది. కేసీఆర్ రూ.లక్షనే ఇస్తున్నడు. మా ప్రభుత్వం వస్తే తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పారు. యాడికి పోయింది తులం బంగారం. మొన్న సిరిసిల్లలోనే అడిగినా. తులం బంగారం కొందామంటే మార్కెట్‌లో దొరుకతలేదా? ఈ ప్రభుత్వానికి.ఇది ప్రజలను మోసం చేయడం కాదా? కులవృత్తులపై ఆధారపడ్డ బిడ్డలకు గొల్లకుర్మలకు గొర్రెలు, గంగపుత్రులకు వందకోట్లు రూపాయలు వెచ్చించి చేపపిల్లలు పెంచాం. చేనేత కార్మికులకు పని కల్పించాం. సబ్సిడీలు ఇచ్చాం. గౌడ కులస్తులకు చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనటువంటి పని చేసి చెట్ల మీద ఉండే రకాన్ని వందకు వందశాతం రద్దు చేశాం. ఈ విధంగా బలహీన వర్గాలకు బ్రహ్మాండంగా సహాయం చేశాం. బీసీబంధు పెట్టి బలహీన వర్గాలను ఆదుకున్నాం. వీటన్నింటిని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తదా ? శఠగోపం పెట్టిందా? వాళ్ల పాలసీ ఏందీ? దయచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి. నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నా. మీరందరూ గమనించాలి' అన్నారు.'ఒక మాట నాకు అర్థమవుతలేదు. 11 సంవత్సరాల కిందట చాలా దారుణమైన పరిస్థితి ఉండేది. ఒకటిన్నర సంవత్సరంలో కరెంటును బ్రహ్మాండంగా తయారు చేసి, రైతాంగానికి, ఇండ్లళ్లకు, పరిశ్రమలకు, ఐటీరంగానికి అందరికీ 24గంటల కరెంటు సరఫరా తొమ్మిది సంవత్సరాల పాటు ఇచ్చాం. కేసీఆర్ పక్కకు పోంగనే కరెంటు ఎందుకు మాయమైందని ప్రశ్నించారు



## ఉద్దెర మాటలు.. అడ్డగోలు హామీలు


- కాంగ్రెస్‌వన్నీ బూటకపు మాటలు
- పదేండ్లలో బీజేపీ చేసిందేమీ లేదు
- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్





**హుస్నాబాద్, ఏప్రిల్ 13(జనంసాక్షి) :** కాంగ్రెస్ ఉద్దెర మాటలు..అడ్డగోలు హామీలిచ్చి ఆరు గ్యారెంటీల అబద్దాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిందని... ప్రజలను మాయచేసి మభ్యపెట్టిందని... కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ విద్యార్థి యువజన చైతన్య సదస్సు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ లో ట్రిబుల్ ఐటీ మంజూరు చేయించి, 50 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ప్రస్తుత ఎంపీ బండి సంజయ్ పట్టించుకోక పోవడంతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిదీలో బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు.. ఒక్క నవోదయ పాఠశాల తేలేదని పేర్కొన్నారు. బండి సంజయ్‌కి యువకులు, విద్యార్థుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా కూడా కేంద్రం నుంచి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఎందుకు తేలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ కు ఇతర రాష్ట్రాల వారు వివిధ స్కిల్ డెవలప్ మెంట్ కోర్సులు నేర్చుకుని వచ్చి 30లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు. నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ ఇంకా 23 నవోదయ విద్యాలయాలు ఎందుకు తీసుకురాలేకపోయారని అన్నారు. కేంద్రంలో 400ల సీట్లు వస్తున్నాయని ప్రధాని మోడీ అంటున్నారు..అందులో బండి సంజయ్ లేకున్నా అయ్యేదే లేదన్నారు. ఐదేళ్లలో ఐదు రూపాయలు కూడా తీసుకురాని బండి సంజయ్ ఏ అర్హతతో ప్రజలను ఓట్లు అడుగు తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతు వినిపించాలంటే ప్రజలు కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాజకీయ విశ్లేషకులు వి.ప్రకాశ్, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కర్ర శ్రీవారి,దరువు ఎల్లన్న, ఏనుగుల రాకేష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## నాడు గులాబీ గూటి పక్షులు..
# నేడు ప్రత్యర్థులు..



- ఆసక్తికరంగా వరంగల్ రాజకీయాలు..
- పోటాపోటీగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు..
- ఎంపీ పరిధిలోని అన్ని సెగ్మెంట్లలో ఉన్నది కాంగ్రెస్ ఎమ్మెల్యేలే..

అసెంబ్లీ ఎన్నికల వరకు గులాబీ గూటిలో ఉన్న నేతలు ఇప్పుడు వివిధ పార్టీలలో చేరి ప్రధాన పార్టీల ప్రత్యర్థులుగా మారారు. దీంతో వరంగల్ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులను ఆయా పార్టీల అధినాయకత్వం ప్రకటించగా వారు తమ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలను చుట్టిముడుతూ పోటాపోటీగా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. తాజాగా బీఆర్ఎస్ అభ్యర్థిగా మారపెల్లి సుధీర్ కుమార్‌ను ఆ పార్టీ అధినేత ప్రకటించడంతో ప్రధానపార్టీల అభ్యర్థులెవరో తేలిపోయింది. ఇక అభ్యర్థులు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని తమ పార్టీ ముఖ్యనేతలను కలుస్తూ పరిస్థితులను అంచనా వేస్తూ ముందుకు సాగుతుండడంతో వరంగల్ ఎంపీ పరిధిలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కినట్లయింది.

*– జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి):*

బీఆర్ఎస్ పార్టీకి చెందిన వర్ధన్నపేట తాజా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీజేపీలో చేరి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలువగా, బీఆర్ఎస్ పార్టీకి చెందిన స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కావ్యను ఆ పార్టీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన తరువాత నాటకీయ పరిణామాల మధ్య తండ్రి, కూతురు బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కడియం కావ్యను ఎంపి అభ్యర్థిగా బరిలోకి దింపింది. కడియం కావ్య తీరుతో బీఆర్ఎస్ కు ఎంపి అభ్యర్థి కరువవ్వడంతో వరంగల్ లోని పార్టీ ముఖ్య నేతలతో మంతనాలు జరిపిన బీఆర్ఎస్ అధినేత చివరికి జడ్పీ చైర్మన్ మారపెల్లి సుధీర్ కుమార్ ను ఎంపి అభ్యర్థిగా ప్రకటిండంతో ఆ పార్టీలో కొంత ఉపశమనం లభించినట్లయింది. గులాబీ గూటి నుండి విడిపోయి ప్రత్యర్థులుగా మారిన ఈ ముగ్గురు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎంపి ఎన్నికల్లో ఓటర్లను ఏ మేరకు ప్రభావితం చేయగలుగుతారోననే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది.

### పోటాపోటీగా బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాలు..

వరంగల్ ఎంపీ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులు ముఖ్యకార్యకర్తల సమావేశాలు పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. ఆయా పార్టీల ఎంపీ అభ్యర్థులైన ఆరూరి రమేష్, కడియం కావ్యలు గులాబీ గూటినుండి వచ్చినందున ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో పార్టీ ముఖ్యనేతలతో పరిచయాలు చేసుకుంటూ, సమావేశాలు నిర్వహిస్తూ తమదైనశైలిలో ధైర్యాన్ని నూరిపోస్తూ, కార్యకర్తలను ఉత్తేజ పరుస్తున్నారు. ప్రతి బూత్ కు ఒక్కరు ముఖ్యమైన కార్యకర్త ఉండేలా రూపకల్పన చేస్తూ ఎన్నికలకు సన్నద్ధమవుతున్నారు. అయితే కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు కడియం కావ్య, ఆరూరి రమేష్ లను ముందస్తు ప్రకటించడంతో ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లను చుట్టుముడుతుండగా బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ మాత్రం ఇంకా ఎలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకపోవడం గమనార్హం.

### వరంగల్ ఎంపీ పరిధిలో అన్ని ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వే..

వరంగల్ ఎంపీ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ఉండడం ఆ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు కొంత కలిసొచ్చే అంశం అయినప్పటికీ, బీజేపీ ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గట్టి పోటీ ఇచ్చే అవకాశాలున్నాయి. ముఖ్యంగా స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా కడియం శ్రీహరి, పాలకుర్తిలో మామిడాల యశస్విని రెడ్డి, పరకాలలో రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ వెస్ట్ లో నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ తూర్పులో మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేటలో కెఆర్ నాగరాజు, భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణరావులు ఎమ్మెల్యే లుగా ఉన్నారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒక మంత్రి, ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండడం ఆ పార్టీకి కొంత బలాన్ని చేకూర్చనుంది.

## పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ గెలిస్తే
# యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు!



- చిన్న వయసులోనే పారిశ్రామికవేత్తగా వంశీ సక్సెస్
- వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలి
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపిస్తే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం పెద్దపల్లి జిల్లా మంథనిలో మంథని నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పెద్దపల్లి లోక్సభ ఇన్చార్జి, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కాకా వెంకట స్వామి మనమడు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణను అత్యధిక మెజారి టితో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. యువకుడు, చదువుకున్న వ్యక్తి గడ్డం వంశీని గెలిపిస్తే పేద వారికీ సేవ చేస్తారని అన్నారు. కొన్నేండ్లుగా కాకా కుటుంబం ప్రజా సేవలో ఉంటూ వస్తుందన్నారు. వీధిలో కుక్కల మాదిరిగా కొందరు మొరుగుతున్నారని.. వారిని పట్టించుకోవద్దని అధికారంలో ఉన్నాం అని అభివృద్ధి, సంక్షేమం పై మాత్రమే మనం దృష్టి సారించాలని అన్నారు. రూపాయి అవినీతి లేకుండా అర్హులైన నిరుపేదలకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు. వివేక్ వెంకటస్వామి గొప్ప పారిశ్రామిక వేత్త అని ఆయన కొనియాడారు. వివేక్, వినోద్ సహకారంతో మంథని నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ నెల రోజుల పాటు ప్రతి కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసి గడ్డం వంశీకి రికార్డు మెజార్టీ తీసుకురావాలని మంత్రి శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పార్లమెంట్ పరిధిలోని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమసాగర్‌రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, విజయరమణా రావు, ధర్మపురి ఎమ్మెల్యే, విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పాల్గొన్నారు.



### తండ్రి ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి.. !

- శ్రీపాద రావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** తన తండ్రి శ్రీపాదరావు ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి వచ్చానని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మాజీ స్పీకర్, అజాత శత్రువు, స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంత్రి శ్రీధర్ బాబు తన తండ్రి స్వర్గీయ మాజీ అసెంబ్లీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్, ధర్మపురి శాసనసభ్యులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ , పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ స్థాయి కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండియా పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) కప్ బీజేపీదే..

- రాష్ట్రంలోనూ టీపీఎల్(తెలంగాణ పొలిటికల్ లీగ్) స్టార్టయ్యింది
- కాంగ్రెస్ టీంకు ప్లేయర్స్ కూడా దొరకడం లేదు.
- బీఆర్ఎస్ టీం సభ్యులున్నా... నిరాశ, నిస్పృహల్లో ఉన్నరు.
- కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** ఐపీఎల్ క్రికెట్ మాదిరిగానే దేశ రాజకీయాల్లోనూ ఇండియన్ పొలిటికల్ లీగ్ (ఐపీఎల్) మ్యాచ్ నడుస్తోందని, మోదీ సారధ్యంలోని టీం హ్యాట్రిక్ కొట్టబోతోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రాజకీయాల్లోనూ తెలంగాణ పొలిటికల్ లీగ్ (టీపీఎల్) ఆట మొదలైందన్నారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో తనతోసహా 17 మంది సభ్యుల టీం బరిలోకి దిగారని, అటువైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ టీంలను చిత్తుచిత్తుగా ఓడించి టీపీఎల్ కప్ ను గెలవబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో అతి తక్కువ వ్యవధిలో అత్యంత ప్రజావ్యతిరేకత ఎదుర్కొన్న ఏకైక పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. రైతులంతా కొనుగోలు కేంద్రాల వద్ద వడ్ల రాశులు పోసినా ఎవరూ కొనేనాథుడే లేరన్నారని తాలు, తరుగు పేరుతో దోచుకునేందుకు దళారులు సిద్ధమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. రైతులను మోసం చేస్తే మిల్లర్ల, వ్యాపారుల లైసెన్స్ రద్దు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం, వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లైసెన్స్ ను ప్రజలు రద్దు చేయబోతున్నారని అన్నారు. కరీంనగర్ లోని రాజశ్రీ గార్డెన్ లో శనివారం రోజు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ స్థాయి నాయకులతో బూత్ విజయ సంకల్ప్ అభియాన్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బండి సంజయ్ తోపాటు ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ సంస్థాగత సహ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాశ్ జీ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. పార్లమెంట్ ఎన్నికలను క్రికెట్ తో పోలుస్తూ హాట్ కామెంట్స్ చేశారు. ఇంత పెద్ద ఎత్తున హాజరైన కార్యకర్తలను చూస్తే జోష్ వస్తోందని నన్ను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్ర చేస్తున్నాయని అందులో భాగంగానే నన్ను అప్రదిష్టపాల్జేసేందుకు దుష్ప్రచారం చేస్తున్నారని వాళ్లెన్ని కుట్రలు చేసినా జనం పట్టించుకోరన్నారు.

## కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని జూకల్ బిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పాల్గొన్నారు. అనంతరం వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని, పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కేంద్రంలో బిజెపి పార్టీ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రానికి చేసిన అభివృద్ధి ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 32వేల ఉద్యోగాలను కల్పించిందన్నారు. ఆరు గ్యారెంటీలో ఇప్పటికే ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందిస్తుంది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజల ఆదరణ పొందుతుందని వరంగల్ జిల్లాలో పేదలకు వైద్యం అందించడంతోపాటు కడియం ఫౌండేషన్ ద్వారా అనేక సేవలు అందించానని ఎంపీ అభ్యర్థి కడియం కావ్య పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ పదేళ్ల పాలనలో వరంగల్ జిల్లాకు అభివృద్ధి చేసింది ఏమీ లేదు. కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వలేదని, ఆ పార్టీకి ఓటేయ్యొద్దని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కత్తి వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్క విజయ్, రామ్ నర్సింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, మూల శంకర్ గౌడ్, అల్లకొండ కుమార్, జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు ఓరం సమ్మయ్య, సాయిలు, అప్పం కిషన్, మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య రాయకొమురు, ఎంపీటీసీ దబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్, కామిడి రత్నాకర్ రెడ్డి, ఎండి రాజ్ మహమ్మద్, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపు ఖాయం

- తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి
- 30 రోజులు నాకోసం కష్టపడితే.. ఐదేండ్లపాటు నేను మీకోసం కష్టపడతా: రంజిత్ రెడ్డి



**తాండూరు, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు, చేవెళ్ల పార్లమెంట్ ఇన్చార్జి వేం నరేందర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రతి కాంగ్రెస్? కార్యకర్త ఆయన గెలుపుకోసం పని చేయాలని సూచించారు. శనివారం తాండూరు పట్టణ సమీపంలో ఉన్న జీపీఆర్ గార్డెన్లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వేం నరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు రాం మోహన్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, తాండూరు ఇన్చార్జి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ గత హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఖతమైపోయిందని మునుముందు బిజెపి పార్టీ కూడా కనపడదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తోందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ తమ ప్రయోజనాల కోసం అలజడి సృష్టించడమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

### 30 రోజులు నాకోసం కష్టపడితే.. ఐదేండ్లపాటు నేను మీకోసం కష్టపడతా: రంజిత్ రెడ్డి

తన కోసం ఈ 30 రోజులు కష్టపడితే.. రానున్న ఐదేండ్లు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త.. సామాన్య ప్రజల కోసం పని చేస్తానని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక అయోధ్య రాముడు అందరివాడని... కానీ బిజెపి నేతలు అయోధ్య రామ మందిరం మేమే నిర్మించామని దేవుడు పేరు చెప్పి ఓట్లు అడగడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చందాల సహకారంతో అయోధ్యలో రామ మందిరం నిర్మించుకున్నామని, కానీ బిజెపి నేతలు తామే నిర్మించమని చెప్పుకొని... రాముని అడ్డం పెట్టుకొని.. ఓట్లు అడగడం సిగ్గుచేటు అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రతి కార్యకర్త 30 రోజులు కష్టపడితే... ఐదేండ్ల పాటు వారి కోసం తాను కష్టపడతానని రంజిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ మతాల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. తాను సర్వ మతాలను గౌరవిస్తానని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో లేరని ఆరోపించారు. సమస్యల గురించి ప్రజలు కొండా విశ్వేశ్వర్ ఇంటికి వెళితే అపార్ట్మెంట్ తీసుకొని రావాలని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఏ ఒక్కరికి చిన్న సహాయం చేయలేరని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే నేను కావాలా.. అందుబాటులో లేని కొండ విశ్వేశ్వర్ రెడ్డి కావాలా..వేరే ఆలోచన చేసుకోవాలని ఓటు వేయాలని సూచించారు. పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఇంటికి సిమెంట్ లేకుండా ఎలా కట్టలేమో పార్టీకి కూడా కార్యకర్తలు లేనిది పార్టీ పటిష్టంగా ఉండదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు ఏ విధంగా పనిచేశామో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ను గెలిపించేందుకు అదే విధంగా పనిచేయాలన్నారు. బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాత నాయకులతో కలిసి ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, మ్యానిఫెస్టోను వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.

## రాజ్యాంగాన్ని మార్చి సాధించేదేంటి!!

అంబేద్కర్ అన్నపేరు తల్చుకుంటే అనేక దృశ్యాలు కళ్ళముందు కదలాడతాయి. అణగారిన ప్రజాసమూహాలను సంఘటితపరచే ఒక చైతన్యంగా, కులనిర్మూలన పోరాటంగా, అసమానతలు లేని ప్రజాస్వామిక విలువలను ఆవిష్కరించే ఒక సామాజిక ఆకాంక్షగా, సమకాలీన రాజకీయాలు సంస్కృతి, సామాజిక నిర్మాణాలు అన్నిటికీ ప్రతిబింబించే అంబేద్కర్ కేంద్రంగా, రాజ్యాంగ నిర్మాణానికి, పర్యాయ పదంగా, ఇంకా అనేక దృశ్యాలు కళ్ళ ముందు కదలాడతాయి. ఎవరు ఆమోదించినా, తిరస్కరించినా అంబేద్కర్ ప్రస్తావన లేకుండా ఆయన ప్రతిపాదించిన ఆచరణాత్మకమైన సూత్రాల ప్రతిపాదన లేకుండా భారత సమాజంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ సాంస్కృతిక, నైతిక అంశాలు గానీ, వాటి మార్పుకోసం జరుగుతున్న అనేక ప్రయత్నాలుగానీ, ఉద్యమాలుగానీ లేవనడం అతిశయోక్తి కాదు.

అంబేద్కర్ పోరాట జీవితంలో ముఖ్యమైనట్టు భారత రాజ్యాంగ రచన ఆయన రాజ్యాంగ పరిషత్తుకి రావడానికి కూడా ఒక పోరాటం చెయ్యాల్సొచ్చింది. రాజ్యాంగంలో బడుగు, బలహీన వర్గాలకు, దళితులకు, స్త్రీలకు ప్రత్యేకమైన హక్కులు పొందుపరచడం కేవలం అంబేద్కర్ వల్ల మాత్రమే సాధ్యపడింది. ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగ రూపకర్తల్లో అని అంబేద్కర్ని మేధావి వర్గం కొనియాడారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వం కింద పోరాటాలు, మానవవాద భావాలతో ఊపిరిపోసుకున్న వర్తమాన రాజ్యాంగం కొంత మంది మతోన్మాదులకు కంటి మీద నిద్రలేకుండా చేస్తున్నది. రాజ్యాంగాన్ని దాని విలువలను నాశనం చేయడానికి దుర్మార్గపు దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. హిందూ మతాన్ని రక్షించడానికి రాజ్యాంగాన్ని మార్చాలని, దానికి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపికి 400కు పైగా సీట్లు ఇవ్వాలని, కర్నాటక ఎంపి అనంత కుమార్ హెగ్డే పిలుపునిచ్చాడు. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయంగా బీజేపి పేర్కొంది తప్ప, ఖండించలేదు. రాజ్యాంగాన్ని మార్చాలని కొంత మంది నాయకులు పనిగట్టుకుని మాట్లాడుతున్నారు. నిజానికి రాజ్యాంగాన్ని మార్చే హక్కు పార్లమెంట్‌కు కూడా లేదు. కేవలం సవరణలు మాత్రమే చేయవచ్చు. రాజ్యాంగాన్ని తీర్చిదిద్దంలో అంబేద్కర్ ఒక్కరే కాదు, 225 మంది సభ్యుల కృషి కూడా ఉంది. రాజ్యాంగాన్ని కాపాడుకోలేకపోతే దళిత, బహుజనులు మళ్ళీ బానిసత్వంలోకి నెట్టివేయబడతారు. అందుకు రాజ్యాంగాన్ని మార్చాలన్న ఉన్మాదపు పాలక వర్గాన్ని, ప్రభుత్వాన్ని మార్చాలి. రాజ్యాంగంలోని కనీసం పీఠిక, ప్రాథమిక హక్కులు కూడా తెలియని ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎక్కువ మంది ఉన్నారు. రాజ్యాంగ పరిషత్తులో చర్చలు, ఆలోచనల సమాహారమే భారత రాజ్యాంగం. ఇండియా అనేది కేవలం ఒక జాతి కాదు, విభిన్న జాతులు, భాషలు, సంస్కృతుల సమ్మేళనం. ఇలాంటి దేశంలో అందరూ కలిసి సహజీవనం చేసేలా ఒకరి విలువలు మరొకరు గౌరవించుకునేలా రాజ్యాంగాన్ని రూపొందించడమంటే చిన్న విషయం కాదు. కానీ అవని మన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చేసి చూపించాడు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పది. అలాంటి రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన రావడమే రాజద్రోహానికి కిందికి వస్తుంది. రాజ్యాంగం ఎప్పుడూ సవరణకు సిద్ధంగా ఉంటుంది. కాబట్టి దీనిని డైనమిక్ జీవన సత్యం అంటారు. అవును, మనందరిని నియంత్రించే సత్యం. ఎప్పుడూ మూసివేయబడదు. ఇది ఎప్పుడూ మార్పులకు తెరచి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితిలో రాజ్యాంగం రద్దు చేయడం అంటే, దేశాన్ని విభజనకు సిద్ధం చేయడమే. రాజ్యాంగం రద్దయితే కొత్త రాజ్యాంగం రాయడం అంటే, ప్రతి రాజకీయ నాయకుడు తన వ్యక్తిగత, తన కుటుంబ, ప్రాంత, కుల, మత ప్రయోజనాలకు అనుగుణంగా రాయాలని రాద్ధాంతం చేస్తూ కొట్టుకు చస్తారు. అది ఎప్పటికీ తెమలదు. అంతిమంగా ఇది దేశ వినాశనానికి దారితీస్తుంది. దేశంలో రాజకీయ అధికారం చాలా కాలంగా అల్పజనుల గుత్తాధిపత్యంలో ఉండడం వల్ల అధికజనులకు విఘాతం కలిగించేలా వీళ్ళందరూ తయారయ్యారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయానికి, ప్రజాస్వామ్యానికి వీళ్ళంతా బద్ధశత్రువులు, వ్యతిరేకులు. దేశానికి అసలు శత్రువులు వీళ్ళే. అప్రజాస్వామికవాదులైన వీరికి అధిక సంఖ్యాకులైన ప్రజలే బుద్ధిచెబుతారు. అప్పటి వరకు బహుజనులు రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి. రాజకీయ భక్తి, ఒక నాయకుడి ఆరాధనా భావం, దిగజారుడు తనానికి, నియంతృత్వానికి దారి తీస్తుంది. అది ఏ జాతి భవిష్యత్తుకి మంచిదికాదు అంటారు అంబేద్కర్. సామాజిక ప్రజాస్వామ్య పునాదులు లేకుండా రాజకీయ ప్రజాస్వామ్యం మనజాలదు అంటాడు. దేశంలో ఆర్థిక, సాంఘిక న్యాయం ఉండాలంటే పరిశ్రమలు, భూమిని జాతీయం చేయాలని అంబేద్కర్ రాజ్యాంగ సభ ప్రసంగంలో ఆనాడే సూచించాడు. ప్రజాస్వామ్యం విజయం సాధించాలంటే మైనారిటీల మీద మెజారిటీ పెత్తనం ఉండకూడదు. సమాజంలో నైతిక విలువలను పెంపొందిస్తూ అన్యాయానికి స్పందించే తత్వం కలిగి ఉండాలి. ఎందుకంటే జాన్ లాస్కీ మహోన్నతుడు ప్రజాస్వామ్యానికి నైతిక విలువలు లేకపోతే ఖూనీ అవుతుంది అంటాడు. రాజ్యాంగం మార్చాల్సిన అవసరం లేదు దాని నిర్మాణ అమలుచేసే చాలని నాని పాలివాలా గతంలో అన్నారు.



(నేడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా)

డా. కత్తి కళ్యాణ్
సామాజిక విశ్లేషకులు
6303847077


# రాజ్యాంగం పట్ల గౌరవమేదీ?

**భారత దేశంలో ప్రతీ ఒక్కరు అంబేద్కర్ బాట మాది అంటుంటారు! బీజేపీ నేతలు, పాలకులు రాజ్యాంగం ను మార్చే పనిలో, ప్రజాస్వామ్యం, లౌకిక వాదం ను బొంద పెట్టే పనిలో ఉన్నారు. ఒక మనిషి ఏమి తినాలి, ఏమి తినవద్దు అని వారే నిర్ణయించే కాడికి పరిస్థితి వచ్చింది. అంబేద్కర్ విషయంలో పలువురు మాట్లాడినట్లుగా, ఆ పేరును ఉపయోగించుకునే పరిస్థితి ని ఆచరణకు వచ్చే సరికి,ఆమాటలు అన్నీ ఫార్స్, కంటి తుడుపు అయిపోతున్నది!**

దేశానికీ స్వతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటుతున్నప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై పాలకుల రెగ్యులర్ దాడి కొనసాగుతూనే ఉంది! రాజ్యాంగంకు విలువ లేదు! ప్రజా ప్రతినిధుల ప్రమాణాలకు అస్సలు నైతికత లేదు!ప్రమాణాల కు జవాబుదారి తనం లేదు! దేశంలో ప్రస్తుతం పేదరికం,అసమానతలు,నిరుద్యోగం,అధిక ధరలు,కుటుంబాలను తీవ్ర ఆర్థిక సంక్షోభం లోకి నెట్టివేసిన పరిస్థితి ఉంది! దివాళా కోరు జాతీయ,అంతర్జాతీయ పాలసీల కారణంగా దేశం అప్పుల పాలయిపోయి పరేషాన్లో ఉన్నది! రూపాయి విలువ దారుణం గా పడిపోయింది! ఆర్థిక విధానం స్థిమితంగా లేదు! పాలన అంతా అస్తవ్యస్తంగా తయారయ్యింది! పాలకులకు దేశాన్ని సుభిక్షంగా తీర్చి దిద్దే విజన్,మిషన్ లేదు!మన లౌకిక రాజ్యాంగంపై మార్పుల పేరిట దాడి నేటికీ కొనసాగుతూనే ఉన్నది.ప్రాచీన కట్టడాల పరిరక్షణకై కట్టుబడి ఉంటామని సుప్రీంకోర్టుకు,కేంద్ర ప్రభుత్వం పదే పదే హామీలిచ్చినా,పార్లమెంటు ప్రత్యేక చట్టం చేసినా...సంఘ్ పరివార్ శక్తులు వాటిని లెక్క చేయకుండా ప్రతి చారిత్రక కట్టడానికి మతం రంగును పులుముతూ...ఇది తమ ఆత్మగౌరవ సమస్యగా చిత్రీకరించి ఒక మతం ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాయి.

నరేంద్ర మోడీ ప్రధాని అయిన తర్వాత భారత రాజ్యాంగానికి ప్రమాదం రోజు రోజుకు పెరుగుతూ ఉంది.బిజెపి మాతృకైన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏ రోజూ భారత రాజ్యాంగాన్ని తమదిగా భావించింది లేదు.రాజ్యాంగంలోని ప్రజాస్వామ్యం,లౌకికతత్వం అనే పదాలు పాశ్చాత్య దేశాల ప్రభావంతో చేర్చబడినవిగా ఆర్ఎస్ఎస్ భావన అంటే అతిషయోక్తి కాదు! భారత దేశానికి ప్రజాస్వామ్య వ్యవస్థ పనికిరాదనీ,కొందరు నిబద్ధులైన,దేశం పట్ల అంకితభావం కలిగిన ధర్మకర్తలు ఈ దేశాన్ని పరిపాలించాలనీ వారి భావన.అందుకే గౌతమ్ అదానీ,ముఖేష్ అంబానీ,అనిల్ అంబానీ లాంటి శత సహస్ర కోటీశ్వరులకు దేశ ఆర్థిక వ్యవస్థను అప్పజెప్పే పని కి ఎప్పుడో బీజం పడింది! మీడియా రంగాన్ని కూడా వీరు కబ్జా చేసేసారు! ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణ లాంటి వాటిని జోడించి ప్రజా సంపదనంతా కట్టబెట్టడానికి,ప్రకృతి వనరులు యథేచ్ఛగా కొల్లగొట్టడానికి అనుమతులిస్తున్నారు.ప్రభుత్వ రంగాన్ని సర్వనాశనం చేసేస్తున్నారు. అదాని భారతదేశం బ్రిటిష్ పాలన కంటే ముందు ఒక దేశంగా లేదు. అనేక దేశాల సమూహంగా ఉన్నది.అనేక భాషల ప్రజలు,అనేక మత విశ్వాసాలతో ఉన్నవారంతా కలసి మెలసి ఒకే రాజ్యంలో సహజీవనం చేసే మంచి సాంప్రదాయం వందల సంవత్సరాలుగా భారత ప్రజల మధ్య ఉన్నది.హిందూ రాజుల వద్ద ఇతర మతాలకు చెందిన ,మంత్రులు,ముస్లిం రాజుల వద్ద హిందూ మతానికి చెందిన మంత్రులు,సైనిక అధికారులు ఉండేవారు.ఆధిపత్యం కోసం రాజ్య కాంక్షతో యుద్ధాలు తప్ప...ఆనాడు జరిగిన యుద్ధాలేవీ మత యుద్ధాలు కావు.

బ్రిటిష్ ప్రభుత్వం జాతీయోద్యమంలో చీలిక తెచ్చి తమ పాలనను కొనసాగించడం కోసం 'విభజించి పాలించు'సూత్రంలో భాగంగా హిందూ,ముస్లిం మతాల పేరుతో ప్రజల్ని విభజించే కార్యక్రమం చేసింది.దేశ విభజన జరిగిన సందర్భంలో జరిగిన మారణహోమానికి కూడా బ్రిటిష్ నాటిన మత విభజన విష బీజమే కారణం. అందుకే స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగాన్ని లిఖించడానికై ఏర్పడిన రాజ్యాంగ పరిషత్ సమావేశంలో నాటి జాతీయోద్యమ నాయకులందరూ ప్రజల మధ్య ఐక్యత,దేశ సమగ్రత కాపాడు కోవడానికై అన్ని మతాలను సమ భావనతో చూసేలా,అన్ని విశ్వాసాలను సమానంగా గౌరవించేలా రాజ్యాంగం ఉండాలని భావించారు.అందుకే రాజ్యాంగంలో ఈ విషయాన్ని పేర్కొనడం జరిగింది!."భారత పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం,భావము,భావ ప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన స్వాతంత్ర్యం, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వమును చేకూర్చుటకు, వారందరిలో వ్యక్తి గౌరవం,జాతి ఐక్యతను, అఖండతను, సౌభాతృత్వమును, పెంపొందించుటకు, సత్యనిష్ఠా పూర్వకంగా తీర్మానించడమైనది. రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన పీఎం నరేంద్ర మోడీ ఆయన అనుయాయులు ప్రారంభం నుండి మత విద్వేషాన్ని పెంచడానికి తమ పాలనను వినియోగిస్తున్నారు. గో రక్షణ పేరుతో ముస్లింలు,దళితుల,ఆదివాసీల పైన దేశవ్యాప్తంగా దాడులు జరిగాయి.అనేక మంది అమాయకులు గో మాంసాన్ని తిన్నారనో,అమ్మారనో ఆరోపణలకు గురై సామూహిక హత్యలకు బలయ్యారు. శాంతి భద్రతలు కాపాడాలని సుప్రీంకోర్టు కేంద్రానికి ఆదేశాలిచ్చినా,ఆ ఆదేశాలను పట్టించుకోనవసరం లేదని,గోరక్షకులు చేస్తున్న పవిత్ర కార్యక్రమాన్ని కొనసాగించమని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ బహిరంగంగానే అప్పట్లో పిలుపునిచ్చారు.ఇలాంటి చర్యలు బట్టే భారత రాజ్యాంగంపై వీరికున్న ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు.ఆ తర్వాత కూడా లవ్ జిహాద్,ఘర్ వాపసీ లాంటి పిలుపులతో ముస్లీం మైనార్టీలపై విద్వేషాన్ని పెంచడం,దాడులు నిర్వహించడం చేస్తూనే ఉన్నారు! మత విద్వేషాన్ని పెంచే కార్యక్రమంలో భాగంగా పౌరసత్వ చట్టాన్ని సవరించి భారతదేశంలో ఉంటున్న ముస్లింలు మినహా ఇతర మతాల వారికి మాత్రమే పౌరసత్వాన్ని ఇస్తామని చట్టంచేయడం,దానికి పునాదిగా ఎన్ఆర్సీ,తదితరములను లను ముందుకు తెచ్చి ముస్లింలను దేశం నుంచి పంపేస్తామని, బెదిరించడం,హిజాబ్,హలాల్ పేర్లతో అల్లర్లు సృష్టించడం జరుగుతుంది.దేశంలో కోట్లాది మంది ప్రజలు గుర్తించిన భాషలు 26కు పైగానే మాట్లాడేవి ఉన్నాయి.ఇవి కాక చిన్న చిన్న సమూహాల ప్రజానీకం మాట్లాడే భాషలు,గిరిజనులు మాట్లాడే భాషలు కలిపితే వందల భాషలు భారత ప్రజలు,వివిధ ప్రాంతాలలో మాట్లాడుతున్నారు. హిందీ భాష తప్ప మిగతా భాషలన్నింటినీ లేకుండా చేయాలని,చరిత్ర ను,చరిత్ర సాహిత్యాన్ని ధ్వంసం చేయడం కోసం బీజేపీ,ఆర్ఎస్ఎస్ ప్రయత్నం చేస్తున్నది!పాఠ్య పుస్తకాల నుంచి మాయం చేసే పనిలో పడ్డారు!భారతదేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు, జైన,జొరాస్ట్రియన్ లాంటి మతాలకు చెందిన ప్రజలతో పాటు పై మతాలకు చెందకుండా ప్రకృతి శక్తులను ఆరాధిస్తూ,పూజిస్తూ ఉండే గిరిజన తెగలు వందలలో ఉన్నాయి!మతాలన్నింటినీ అణచివేసి హిందూ మతాధిక్యతను స్థాపించాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం గా పెట్టుకున్నది! బీజేపీ ఆలోచన విధానం అదే!పీఎం నరేంద్ర మోడీ,హోమ్ మంత్రి అమిత్ షా,ఇతరులది అందరిదీ ఇదే ఎజండా! గా రాజకీయం కొనసాగుతున్నది! ఎన్నికలు,రాజ్యాధికారం లోనూ ఇది మనకు స్పష్టంగా కనిపిస్తున్నది!



ఎప్పుడో మధ్యయుగాల్లో తప్ప ఆధునిక యుగంలో మత రాజ్యాలు మనుగడ సాగించ లేవు.ఐరోపా దేశాల్లో,అమెరికా,బ్రిటన్ లాంటి దేశాల్లో అత్యధికులు క్రైస్తవ మత విశ్వాసులే అయినా ఆ రాజ్యాలు మత రాజ్యాలుగా లేవు.వాటి రాజ్యాంగంలో సెక్యులర్ వ్యవస్థను నెలకొల్పుతామని రాసుకున్నారు. అమలు చేస్తున్నారు.అరబిక్ దేశాల్లో కొన్ని మత రాజ్యాలుగా చెప్పుకుంటున్నా వాటిలో కూడా దశల వారీగా మార్పులొస్తున్నాయి. మనం చూస్తున్నాము!

పరమత సహనం ఒక విధానంగానే అమలు చేస్తున్నారు. ఆఫ్ఘనిస్తాన్ లాంటి మతోన్మాద ప్రభుత్వాలు గల దేశాలు ఏ అభివృద్ధికి నోచుకోక పతనం వైపు ప్రయాణం చేస్తున్నాయి.భారతదేశంలో మెజార్టీ మతానికి చెందిన ప్రజలతో పాటు ఇతర మతాల ప్రజలు కూడా చాలా పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఒక మతం ఆధిపత్యంలో రాజ్య స్థాపన చేసి ఆ మత ధర్మాలను బలవంతంగా అమలు చేయాలని చూస్తే దేశ సమగ్రత,పూర్తి గా ప్రమాదంలో పడుతుంది.దేశంలో ఉండే వందల భాషలను రూపుమాపి ఒక భాష ఆధిపత్యం తేవాలని ప్రయత్నిస్తే కోట్లాది మంది ప్రజలు ఈ రాజ్యం యొక్క అస్థిత్వాన్నే ప్రశ్నిస్తారు.ఇప్పుడదే జరుగుతుండగా కేంద్రానికి నచ్చడం లేదు!రాజ్యాంగం లో జాతీయోద్యమ వారసత్వాన్ని కొనసాగించ డానికి భారత్ ఒక లౌకిక రాజ్యంగా ఉండాలని,సర్వమత సమానత్వాన్ని పాటించాలని,అన్ని భాషలను గుర్తించి గౌరవించాలని అంశాలను చేర్చారు.బీజేపీ అధికారం చేపట్టిన అనంతరం సంఘ్ పరివార్,ఆర్ ఎస్ ఎస్ చేతిలో నేడు రాజ్యాంగం అపహాస్యానికి గురికాబడు తున్నది.కుల,మతాల అతీతంగా బ్రతికే ప్రజలందరూ భయం భయంగా బతికే వాతావరణం కల్పించి ప్రజల మధ్య విద్వేషాలు,రగల్చి,తమ హేట్ స్పీచ్ ల ద్వారా విభజనలు తెస్తున్నారు!రానున్న ఎన్నికల్లో బీజేపీ కి అనుకూలంగా ఇదంతా ఒక కార్యక్రమం మాదిరి కొనసాగించాలని,ఆర్ఎస్ఎస్,సంఘ్ పరివార్ భావిస్తున్నది.సంఘ్ పరివార్, ఆర్ఎస్ఎస్,బీజేపీ విధానాల కారణంగా భారత రాజ్యాంగం ఎన్నో గాయాలకు గురిఅవుతున్న పరిస్థితులు నేడు ఉన్నాయి.ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బీజేపీ నేతలు బాహటంగా తమకు ఈసారి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగం ను మారుస్తామని బహిరంగా చెబుతున్నారు.లౌకిక వాదులు, ప్రజాస్వామ్య వాదులు భారత దేశ సమగ్రతను,సమానతలను,ఐక్యతను కుల,మతాలకు అతీతంగా గౌరవించే వాళ్ళందరూ రాజ్యాంగ విలువల పరిరక్షణకు,లౌకిక వాదాన్ని కాపాడు కోవడానికి,ప్రజాస్వామ్యం ను బతికించుకోడానికి సిద్ధం కావాలి! బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ను కాపాడుకోవాలి! అయితే అంబేద్కర్ ఆశయ సాధన, అయన చూపిన బాటలో, రాజ్యాంగానికి కట్టుబడి ప్రభుత్వాలు కొనసాగడం, అంటే నడపడం కూడా ప్రధానం అనేది విస్మరించకూడదు!అంబేద్కర్ చూయించిన బాటే అందరూ తమకు తెలియకుండానే అనుసరించక తప్పదు!మన రాజ్యాంగం చెప్పినట్టు వినాల్సిందే! నియంతృత్వ పోకడల రాజ్యం పతనం కాక తప్పదు! ఇది చరిత్ర చెబుతున్న నిజం!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కరుడు

*డాక్టర్ అంబేద్కర్ ప్రపంచమేధావిగా, నవభారత రాజ్యాంగ నిర్మాతగా, రాజకీయ దురంధరుడుగా, న్యాయశాస్త్ర పారంగతునిగా, గొప్ప పార్లమెంటేరియన్ గా, పరిపాలనాదక్షునిగా ప్రజల అభిమానాన్ని, మన్ననలను చూరగొన్న మహా మనీషి. ఒక ఆశాజ్యోతి. ఒక చైతన్య కిరణం.*



రాంజీ సత్పాల్, భీమాభాయి దంపతులకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న జన్మించినారు. అతనికి 'భీమ్ రావు' అని పేరు పెట్టారు. ఆరేండ్ల వయసులోనే అతని తల్లి భీమాబాయి మరణించారు. భీమ్ రావు ప్రాథమిక విద్యాభ్యాసం సతార్ పట్టణంలో తన తండ్రి వద్దనే పూర్తి చేశాడు. తన తండ్రి సక్పాల్ పిల్లలకు కబీర్ భజన గీతాలు పాడుతూ, తన పిల్లల చేత పాడిస్తూ, మంచి క్రమశిక్షణ, సత్ప్రవర్తన వినయ, విధేయతలను నేర్పించాడు. అనంతరం హైస్కూల్‌లో చేరాడు. వయసు పెరిగే కొద్దీ బుద్ధి కుశలత కూడా పెరిగి అంటరానితనం, అస్పృశ్యత గురించి తెలుసుకొని సమాజంలో తనకున్న హక్కులు తెలుసుకోవడానికి గుండెల్లో గుబులు పుట్టించే కొన్ని సంఘటనలు జరిగాయి.

ఒకరోజు తన సోదరునితో కలిసి దూర ప్రయాణానికి సిద్ధమై వెళుతున్నప్పుడు ఒక ఇంటి వద్ద ఆగి, మంచినీళ్లు ఇవ్వమని అడిగారు. ఆ ఇంటి వారు మంచినీళ్లు తెచ్చి ఇచ్చే సమయంలో 'మీ కులం ఏమిటి?' అని ప్రశ్నించారు. 'మహర్' కులస్తులమని చెప్పగానే, వారు తెచ్చిన నీటిని ఇవ్వక, పక్కనున్న మురుగు గుంటలోని నీటిని తాగమని చెప్పి అవమానించారు. కొంత దూరం వెళ్ళగా ఒక ఎడ్ల బండి కనిపించింది. ఆ బండి వాడితో కిరాయి మాట్లాడుకొని ప్రయాణం సాగిస్తున్న సమయంలో 'మీదే కులం' అని మళ్లీ ప్రశ్న వచ్చింది. దీంతో బండిని ఆపి, మీ వల్ల నా బండి మైలపడిపోయినది అని అవమానపరిచాడు. ఈ అంటరానితనం వల్లే బడిలో విద్యార్థులందరూ బెంచీలపై కూర్చుని పాఠాలు వింటుంటే భీంరావు మాత్రం బడి బయట కటిక నేలపై కూర్చొని పాఠాలు విన్నాడు. భీమ్రావు చాలా చురుకైన విద్యార్థి కావడం వల్ల ఉపాధ్యాయులకు భీంరావు అంటే వాత్సల్యం కనబరిచేవారు. వారు తెచ్చుకున్న భోజనంలో సగాన్ని భీంరావుకు ఇచ్చేవారు. ఆ వాత్సల్యంతోనే ఉపాధ్యాయులు భీంరావు ఇంటి పేరు అయిన "అంబావాడ్కర్"ను 'అంబేద్కర్'గా సవరించినారు. అప్పటినుండి అంబేద్కర్‌ను 'భీమ్రావు అంబేద్కర్' అని పిలవడం జరుగుతున్నది.

రాంజీ సెక్పాల్, భీమ్రావుకు పెళ్లిచేయ నిశ్చయించాడు. అప్పుడు అంబేద్కర్ వయసు 16 సంవత్సరములు. వధువు రమాభాయి వయసు 9 సంవత్సరాలు. వీరిద్దరికీ చేపల మార్కెట్ లో నిరాడంబరముగా పెళ్లి జరిపించాడు. భీమ్రావు వివాహం తర్వాత ఎలిఫిన్స్టన్ కళాశాలలో ఎఫ్.ఏ. పరీక్షకు సిద్ధపడి మంచి మార్కులతో పాసై, బి.ఏ. తరగతిలో చేరినాడు. ఆర్థిక ఇబ్బందులు మొదలైనవి. ఆ సమయంలో కేలస్కర్ పండితుడు బరోడా మహారాజు శాయాజీ రావు గైక్వాడ్ దగ్గరికి తీసుకెళ్లి, భీమ్రావు ప్రతిభను రాజుగారికి తెలిపినాడు. రాజుగారు భీమ్రావుకు నెలకు 25 రూపాయల ఉపకార వేతనం ఇచ్చుటకు అంగీకరించాడు. శాయాజీరావు గైక్వాడ్ మహారాజు ఆర్థిక సహాయంతో భీమ్రావుకు ఉజ్వల్ భవిష్యత్తు ఇచ్చి, ప్రపంచ మేధావి అవడానికి బాటలు పడినాయి. అంబేద్కర్ 1912లో బి.ఏ. పాస్ అయినాడు. ఎలిఫిన్స్టన్ కళాశాలలో మొదటి ర్యాంకులో నిలిచాడు. రాజు గారి ఆర్థిక సహాయం సద్వినియోగం అయినందుకు సంతోషించి, రాజు తన సంస్థానంలో రక్షణ శాఖలో ఉద్యోగం ఇచ్చినాడు. భీమ్రావు అంబేద్కర్ బరోడా మహారాజు ఉపకార వేతనంతో విదేశీ చదువుల కొరకు అమెరికా కొలంబియా విశ్వవిద్యాలయంలో 1913లో ప్రవేశం పొందినాడు. మన దేశం నుండి ఉన్నత చదువులకు అమెరికాకు వెళ్లిన మహర్ కులస్తులలో భీమ్రావు మొదటివాడు. కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరినప్పటి నుండి భీమ్రావుకు క్లాసులో గాని, హాస్టల్స్ లో గాని నలుగురితో పాటు స్వేచ్ఛ, అందరిలో సమాన గౌరవము లభించినది. భీమ్రావు కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎం,ఏ, క్లాసులో తనకు ఇష్టమైన రాజకీయశాస్త్రము, నైతిక శాస్త్రము, ఆర్థిక శాస్త్రములను పాఠ్యభాగాలుగా ఎంచుకొని నిష్ఠతో అధ్యయనం చేసినాడు. దీని ప్రభావంతో అనతి కాలములోనే "భారతదేశంలోని ప్రాచీన వాణిజ్యము" అనే పరిశీలనా గ్రంథమును రాసినాడు. తర్వాత భారతదేశంలోని "కులాలు, వాటి పుట్టుపూర్వోత్తరాలు" అనే మరొక గ్రంథాన్ని రాసి, 1916 లో జరిగిన కొలంబియా విశ్వవిద్యాలయ మానవ శాస్త్ర పరిశోధకుల సదస్సులో చదివి వినిపించాడు. ఆ సదస్సులో పలువురి ప్రముఖుల మన్ననలను పొందినాడు. ఆ తర్వాత కొద్ది రోజుల్లోనే "భారతదేశ జాతీయాదాయము-దీని చారిత్రక పరిశీలన" అనే మరో పరిశోధనా గ్రంథమును రచించి, విశ్వవిద్యాలయం వారికి సమర్పించాడు. ఈ పరిశోధనా గ్రంథానికిగాను కొలంబియా విశ్వవిద్యాలయం వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్‌డీ డిగ్రీనిచ్చి గౌరవించారు. అప్పటినుండి అంబేద్కర్‌ను " డాక్టర్ భీమ్రావు అంబేద్కర్" అని పిలువ సాగారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1916 జూన్ లో ఉన్నత విద్యకై లండన్ వెళ్ళినారు. అక్కడ హెరాల్డ్ లాస్కే పాఠశాలలో ఆర్థిక, రాజకీయ శాస్త్రాలను అభ్యసించసాగాడు. అనివార్య కారణముల వలన చదువు మధ్యలోనే ఆపేసి, ఇండియా తిరిగి వచ్చాడు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బరోడా మహారాజు వద్దకు చేరగానే రక్షణ శాఖకు కార్యదర్శిగా నియమించాడు. ఒక అస్పృశ్యుడు రక్షణశాఖ కార్యదర్శియా? అని సిబ్బంది ఎంత మాత్రం సహకరించక అవమానపరిచారు. బరోడాలో కిరాయికి ఇల్లు సైతం దొరకలేదు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సీడన్ హాం కళాశాలలో ప్రొఫెసర్ గా చేరి ఆర్థికంగా నిలదొక్కుకున్న తర్వాత, వారి దృష్టి నిమ్నజాతుల దాస్యవిముక్తి వైపుకు మళ్ళించాడు. కోట్లాదిమంది నిమ్నజాతి ప్రజలు ఉన్నారు., వారి దీనస్థితిని చెప్పుకోలేని పరిస్థితి. మూగవాళ్ళ పరిస్థితి. నిమ్నజాతుల కష్టసుఖాలను ప్రపంచానికి తెలుపుటకు 1920లో 'మూక్ నాయక్ వార్తాపత్రిక' ను స్థాపించాడు. 'మూక్ నాయక్' అంటే 'మూగ వాళ్లకు నాయకుడు' అని అర్థం.

డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ బొంబాయి రాష్ట్రంలో 1935 అక్టోబర్ 13న యోలా మహాసభ ఏర్పాటు చేసినాడు. అంతకుముందు బాల్యం నుండి విద్యాభ్యాసం వరకు జరిగిన అవమానములను దృష్టి యందుంచుకొని 'నేను హిందువుగా పుట్టాను. కానీ, హిందువుగా మాత్రం చావను.' అని ప్రకటన చేసినాడు. అంబేద్కర్ కు హిందూమతంలో హెచ్చుతగ్గులు, తారతమ్యాలు నచ్చలేదు. నిమ్నకులాల పట్ల వివక్ష ఉన్నదని భావించాడు. ఈ క్రమంలో 1956 అక్టోబర్ 14 నాడు నాగపూర్‌లో 5 లక్షల మందితో బౌద్ధ మతమును స్వీకరించాడు. 1956 డిసెంబర్ 6 వ తేదీ నాడు బౌద్ధ మతం లోనే తన తనువును చాలించాడు. 1938 ఫిబ్రవరి 12,13 తేదీలలో మన్నాడ పట్టణ కూడలిలో నిమ్నజాతులు అందరూ కలిసి ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రారంభించి, అనంతరం కార్మిక లోకానికి కనువిప్పు కలిగేలా ఉపన్యాసం ఇచ్చినాడు. నిమ్న జాతులంతా సర్వతో ముఖాభివృద్ధి చెందాలంటే, అందుకు విద్య, సంఘటితశక్తి, ఆందోళన ముఖ్యమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భావించాడు. నిమ్నజాతుల హక్కుల పరిరక్షణకు ప్రత్యక్ష పోరాటం చేసినాడు.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన 'రాజ్యాంగ చట్టసభ' తొలి సమావేశంలో, మనమంతా సమన్వయంతో "ఒక దేశం-ఒకే ప్రజ" అనే జాతీయ భావంతో మెలగవలసిఉన్నదని ఉపన్యసించాడు. భారత రాజ్యాంగ చట్ట సభ 1947 ఏప్రిల్ 29న సమావేశమై 'అస్పృశ్యత'ను చట్టరీత్యా నిర్మూలించుటకు తీర్మానించినది. భారతదేశానికి 1947 ఆగస్టు 15 నాడు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మన దేశాన్ని మనమే పరిపాలించుకొనుటకు స్వంతరాజ్యాంగము అవసరమైనది. రాజ్యాంగ రచన నిర్మాణం కొరకు డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారి అధ్యక్షతన 'రాజ్యాంగ పరిషత్' ను ఏర్పాటు చేసినారు. రాజ్యాంగాన్ని రచించడానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షులుగా, ఏడుగురు సభ్యులతో కమిటీ వేయనైనది. భారత రాజ్యాంగమును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అధ్యక్షతన 2 సంవత్సరంల, 11 నెలల , 18 రోజులలో పూర్తి చేసినారు. రాజ్యాంగము సమానత్వము, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వము అనే మూడు ప్రధాన సూత్రాలపై రాయడం జరిగినది . దేశ ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమాన న్యాయము, భావ ప్రకటన, మత విశ్వాసాల్లో స్వాతంత్రము, హోదా, అవకాశాల్లో సమానత్వము, వ్యక్తి గౌరవమును అవతారిక లో సూచించడం జరినది.

రాజ్యాంగంలో 395 ఆర్టికల్స్, 9 షెడ్యూల్సు, పొందుపరచడమైనది. ముఖ్యంగా ప్రాథమిక హక్కులు మరియు ఆదేశిక సూత్రాలను పొందుపరచడమైనది. ప్రాథమిక హక్కులలో ఆర్టికల్ 14 పౌరులందరూ చట్టం ముందు సమానులేనని, ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగాలలో అందరికీ సమాన అవకాశాలు కల్పించవలెనని, ఆర్టికల్ 16(4) ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించుటకు, ఆర్టికల్ 17 అస్పృశ్యతను రూపుమాపుటకు, ఆర్టికల్ 19 ద్వారా వాక్స్వాతంత్ర్యము, భారత పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించుటకు వీలు కల్పించారు. రాజ్యాంగ హక్కులతో పాటే దేశ పౌరులలో ఆర్థిక, సామాజిక హెచ్చుతగ్గులను, తారతమ్యములను సవరించుటకు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరచడమైనది. మన దగ్గర అవసరమును బట్టి ఆదేశిక సూత్రములను ఉపయోగించుకుంటున్నాము. రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ రచన గురించి, చట్ట నిర్మాణ సంఘాన్ని ముఖ్యంగా డాక్టర్ అంబేద్కర్ను బహుదా ప్రశంసించారు. నూతన రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీ నాడు రాజ్యాంగ చట్టసభ ఆమోదం తెలిపినది.

చట్టం ప్రకారం 1950 జనవరి 26 నుండి అమలులోనికి వచ్చి, భారతదేశం సర్వసతాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యముగా అవతరించినది. ఆర్టికల్ 3 ప్రకారము, చిన్న రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల పేరు, రాష్ట్రాల సరిహద్దులను మార్చవచ్చును. 330 ఆర్టికల్ ద్వారా పార్లమెంటులో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక సీట్ల రిజర్వేషన్ కల్పించనైనది. 332 ఆర్టికల్ ప్రకారము రాష్ట్రాల శాసనసభలలో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక సీట్ల రిజర్వేషన్ కల్పించనైనది. 340 ఆర్టికల్ ప్రకారము, వెనుకబడిన తరగతుల వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసి రిపోర్ట్ సమర్పించుటకొరకు "కమిషన్"ను నియమించుటకై నిర్ణయించనైనది.


డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తన విశిష్ట సేవల ద్వారా భారత దేశ అశేష జనావళి ఆదరాభిమానములను చూరగొని, మన భారతదేశానికి అపురూపమైన రాజ్యాంగాన్ని అందించినందువల్ల భారత ప్రభుత్వం వారు 1990 మార్చ్ 31 నాడు, భారతదేశ అత్యున్నతమైన పౌర పురస్కారం 'భారతరత్న' ఇచ్చారు. ఆయన దూరదృష్టివలన చాలావరకు అణగారిన వర్గాలు, వెనుకబడిన వర్గాల ప్రజలు భిన్నత్వంలో ఏకత్వం రీతిన జీవిస్తున్నప్పటికీ, ఇంకనూ ఆర్థిక, రాజకీయ, సామాజిక సమానత్వమును సాధించవలసిన అవసరం ఎంతగానో ఉన్నది.



- గూళ్ల వెంకటయ్య , ప్రధానాచార్యులు
ఏఎస్ఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల,
మంగపేట, ములుగు జిల్లా

### రంజాన్ ముగిసిన రెండో రోజు ముస్లింలేంచేయాలి

రమాజాన్ మాసం ముగిసిన రెండవ రోజు నుండి పొద్దుటే సహరీ, నమాజులకు నిద్ర లేపిన గడియారపు అలారాలు మూగబోతుంటాయి, జనాలతో కళకళలాడిన మసీదులు మళ్లా వెల వెల బోతుంటాయి. చెడు తలంపులను, చెడు మాటలను నియంత్రించుకుంటూ.. అబద్ధమాడకుండా నోటిని, చెడు చూడకుండా కంటిని కాపాడుకుంటూ నైతికంగా, శాంతియుతంగా నెలంతా గడిపి రమజానైపోయిన రెండవ రోజు నుండి ఆ పవిత్ర వాతావరణం నుండి చాలా మంది బయటకు వచ్చి జైలు నుండి బయటకు వచ్చిన వ్యక్తిలా మరలా రోటిన్ లైఫ్ మొదలెడుతుంటారు. రమజాన్ నెలంటే కేవలం పుణ్యాలు సంపాదించుకునే నెల మాత్రమే కాదు. ఖురాన్ కోరుకునే ఉత్తమోత్తమ వ్యక్తిత్వ నిర్మాణం పెంపొందించటమే రమజాన్ నెల ఉపవాసాల లక్ష్యం. సృష్టికర్త అయిన దేవుడు మనిషి చేసే ప్రతీ మంచీ-చెడు పనులపై గట్టి నిఘా పెట్టి ఉన్నాడన్న విషయాన్ని మేల్కొల్పటమే ఉపవాసాల ఉద్దేశం. నెలంతా ఉపవాసాలున్నప్పటికీ ఒకవేళ ఈ స్పృహ గనుక జాగృతం అవ్వకపోతే అలాంటి ఉపవాసాలు దేవుని దృష్టిలో కేవలం లంఖణాలతో సమానం. అలా ఆకలిదప్పులతో ఉండటం అల్లాహ్ కు కూడా అనవసరం. కాబట్టి రమజాన్ రెండవరోజు నుండి వచ్చే సంవత్సరం రమజాన్ వరకు ఈ స్పృహతో నడుచుకున్నప్పుడే నెలంతా ఉపవాసాలు పాటించినదానికి సార్థకత లభిస్తుంది. తగిన పుణ్యం కూడా వస్తుంది. ఉపవాసాల నెల రమజాన్ పండుగతో ముగిసినప్పటికీ.. ఉపవాసాల నెలలో అందరూ పాటించిన ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ విలువల్ని కొనసాగించటం అన్న ప్రక్రియ మటుకు ప్రారంభమయ్యేది రమజానైపోయిన రెండవరోజు నుండే! కాబట్టి రమజానైపోయిన రెండవరోజు నుండి మళ్లా రమజాన్ వరకు ఉపవాసాలు ఉండకపోయినప్పటికీ.. ఆ ముప్పై రోజులు పొందిన తర్ఫీదును కంటిన్యూ చెయ్యాల్సిందే. ఖురాన్ కోరుకునే ఉత్తమ వ్యక్తిత్వ నిర్మాణం కొరకు పాటుపడుతూ, ఉపవాసాల లక్ష్యాన్ని నెరవేర్చాల్సిందే.



ముఫ్తి మహమ్మద్ ఘియాస్
మొహియుద్దీన్
మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్
రిలీజియస్ ట్రస్ట్ అధ్యక్షుడు, కరీంనగర్.

### ప్రపంచ మేధావి అంబేద్కర్

బహుముఖ ప్రజ్ఞావంతుడు అంబేద్కర్
నవ భారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
మహారాష్ట్రలో జన్మించిన మహానీయుడు
రత్నగిరి జిల్లాలో రత్నమై వెలిగిన అంబేద్కర్!!
భారత జాతికి వెలుగు అంబేద్కర్
అంటరానితనం నిర్మూలనే తన ధ్యేయం
అంటరానితనం పై అలుపెరుగని సమరం
అంబేద్కర్ ఒక అక్షర గళం అక్షర యుద్ధం!!
చీకట్లు చీల్చిన వేగుచుక్క అంబేద్కర్
అపర మేధావి అనగారి వర్గాలకు ఆశాజ్యోత
మానవత విలువలను కొనియాడిన మహానీయుడు
అందరివాడు మన అంబేద్కర్!!

- దేవులపల్లి రమేశ్, నంగునూర్

# జంట జలాశయాల నుంచి అదనపు జలాల కేటాయింపు

- అందుబాటులో అదనపు ట్యాంకర్లు, మినీ ట్యాంకర్లు
- డెలివరీ టైమింగ్స్ తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ
- లైన్ మెన్లు ఉద్దేశపూర్వకంగా నీటి సరఫరాలో ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- ఈ నెల 15న సాగర్ లో ఎమర్జెన్సీ పంపింగ్ కు ఏర్పాట్లు
- సమీక్షలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ వెల్లడి



హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)

నగరంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అవాంతరాలు ఉండకూడదని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ జలమండలి అధికారుల్ని ఆదేశించారు. వేసవిలో తాగునీరు, ట్యాంకర్ సరఫరా తదితర అంశాలపై జలమండలి ఎండీ సుదర్శన్ రెడ్డితో పాటు ఇతర ఉన్నతాధికారులతో ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. సెక్షన్ల వారీగా నీటి సరఫరా, ట్యాంకర్ బుకింగ్స్, డెలివరీ, లైన్ మెన్ల పనితీరు తదితర అంశాలపై ఆయన ఆరా తీశారు. ప్రతి మేనేజర్, జనరల్ మేనేజర్, సీజీఎంలు క్షేత్ర స్థాయిలో లైన్ మెన్ల పనితీరుపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లైన్ మెన్లు ఉద్దేశ పూర్వకంగా ప్రజలకు నీటి సరఫరాలో ఆటంకాలు కల్పిస్తే విధుల నుంచి తప్పిస్తామని హెచ్చరించారు. జలమండలి రూపొందించిన నాణ్యత యాప్ లో నీటి సరఫరా, క్వాలిటీ వివరాలు తప్పని సరిగా నమోదు చేయాలని చెప్పారు. సరఫరా వేళలు, నాణ్యత విషయంలో తేడా వస్తే.. అలాంటి వారిని తొలగించాలని ఆదేశించారు.

అదనపు జలాలు

నగర తాగునీటి అవసరాలకు జంట జలాశయాల నుంచి అదనంగా 20 ఎంఎల్డీల నీరు వాడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అవసరాల కోసం నీటిని శుద్ధి చేసేందుకు మిరాలం, ఆసిఫ్ నగర్ దగ్గరున్న ఫిల్టర్ బెడ్స్ వంద శాతం పనిచేసేలా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అదనపు నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం కోసం స్థలం పరిశీలించాలని సూచించారు. వినియోగదారుల నుంచి డిమాండ్ ఎదుర్కొనేందుకు అదనంగా 5 కేఎల్ సామర్థ్యం కలిగిన వంద ట్యాంకర్లను సమకూర్చుకుంటున్నట్లు తెలిపారు. ఇరుకుగా ఉన్న కాలనీలు, బస్తీలు, కలుషిత నీటి ప్రభావిత ప్రాంతాలకు నీటి సరఫరా చేసేందుకు 2.5 కేఎల్ సామర్థ్యం కలిగిన 70 మినీ ట్యాంకర్లను కూడా తీసుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నాగార్జునసాగర్‌లో ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. 15వ తేదీ తర్వాత ఏ క్షణమైనా పంపింగ్ చేసే అవకాశముందని వివరించారు. గ్రేటర్ పరిధిలోని ప్రైవేటు ట్యాంకర్ల వివరాలు సేకరించాలని అధికారులకు సూచించారు. నీటి సేకరణ, సరఫరా ప్రాంతాలు తదితర వివరాలు సేకరించడానికి ప్రత్యేక సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నగరంలో జలమండలి ఏర్పాటు చేసిన చలివేంద్రాలకు మంచి ఆదరణ వస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 101 కేంద్రాల్ని ఏర్పాటు చేశామని, వీలైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో ఈడీ. డా. ఎం. సత్యనారాయణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్. ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2 స్వామి, సీజీఎంలు, జీఎంలు, మేనేజర్ల తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

కాప్రా, ఏప్రిల్ 13 (జనంసాక్షి)

నేరాల నియంత్రణ, కేసులు ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం కాప్రా డివిజన్ పరిధిలోని చంద్రపురి కాలనీ ఎక్స్టెన్షన్‌లో ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలని కాలనీలలో విధిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసిడెంట్ సంతోష్, జనరల్ సెక్రటరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబ్

శామీర్ పేట్ ఏప్రిల్ 13 (జనం సాక్షి):

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో నాయకులు మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన కమటం కృష్ణారెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించారు. అలాగే శామీర్ పేటకు చెందిన, రాష్ట్ర హజ్ యాత్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబుద్దిన్ రేవంత్ రెడ్డిని తన క్రాంతి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. వీరితోపాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, ఉద్దమర్రికి చెందిన విష్ణు గౌడ్లు ముఖ్యమంత్రిని కలిశారు.

# మోకాలి శస్త్రచికిత్సలో అధునాతన పద్ధతులు

- ప్రారంభమైన లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024
- దేశంలోని వివిధ ప్రాంతాల సర్జన్లు హాజరు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)

ఎస్ఐఎస్ఏ (సాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంజురీ ఆర్థ్రోస్కోపీ) 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసిన సందర్భంగా ఈ లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్ 2024 ను హైదరాబాద్‌లోని హైటెక్స్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏప్రిల్ 13, 14వ తేదీలలో నిర్వహించారు. ఇది వారికి ఈ విధమైన 14వ కాన్ఫరెన్స్ కూడా. ఆర్థోపెడిక్ సర్జన్లు ఈ రంగంలో మెళకువలను తెలుసుకునేందుకు మరియు తమ అనుభవాలను పరస్పరం పంచుకునేందుకు దీనిని ఏర్పాటు చేసారు. మోకాలి కీళ్ల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చిన ఈ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 400 మందికి పైగా సర్జన్లు పాల్గొన్నారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కే రఘువీర్ రెడ్డి, డాక్టర్




అడ్రియన్ విల్సన్ (యూకే), డాక్టర్ క్రిస్టియన్ క్లే (జర్మని), భారతదేశానికి చెందిన 20 మంది ప్రముఖ సర్జన్లతో కూడిన ఎందరో నిపుణులు ఈ పద్ధతులను ఉపయోగించి సానుకూల ఫలితాలు సాధించడంలో తమ ప్రావీణ్యతలను పంచుకున్నారు.

### లైవ్ సర్జరీ కాన్ఫరెన్స్

మోకాలి కీళ్ల సంరక్షణలో నాన్ సర్జికల్, సర్జికల్ చికిత్సలు రెండూ ఉన్నాయి. దీనికి విరుద్ధంగా మోకాలి మార్పిడి అనే పద్ధతిలో మోకాలి కీలులో దెబ్బతిన్న భాగాలను తొలగించి, వాటి స్థానంలో కృత్రిమ భాగాలను భర్తీ చేయడం జరుగుతుంది. తీవ్రమైన ఆర్థరైటిస్ ఉన్న రోగులకు మోకాలి కీళ్ల మార్పిడి ఒక ఎన్నుకోబడిన ప్రక్రియ. అయితే చురుకైన జీవనశైలి గల యువ రోగులు, ఇంకా 55 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు మోకాలి మార్పిడి లో వాడే కృత్రిమ భాగాల అధిక అరుగుదల వల్ల శస్త్రచికిత్స విఫలం అయ్యి ఇబ్బంది పడతారు. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి మోకాలి మరమ్మత్తుపై దృష్టి పెట్టాలి. రీఅలైన్‌మెంట్ ఆస్టియోటమి, మెనిస్కస్ (జాయింట్ స్పాంజ్), లిగమెంట్, కార్టిలేజ్ శస్త్రచికిత్సల వంటి అధునాతన పద్ధతుల ద్వారా దీనిని సాధించవచ్చు.



## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన సైబరాబాద్ పోలీసులు

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :

ఇంటి వద్దనే ఆడుకుంటూ పొరపాటున తప్పిపోయిన ఓ బాలుడిని గంట వ్యవధిలో తిరిగి తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. మాదాపూర్ ఇన్స్పెక్టర్ వెల్లడించిన వివరాల ప్రకారం..శనివారం మధ్యాహ్నం సమయంలో మూడున్నర సంవత్సరాల వయసున్న మహేష్ కుమారుడు మధ్యాహ్నం సమయంలో ఇంటివద్ద ఆడుకుంటూ పొరపాటున తప్పిపోయాడు. అయితే సదరు బాబు కొండా పూర్ లో ఉన్న వైట్ ఫీల్డ్ రోడ్డులో అయోమయంగా తిరుగుతుండగా...అదే సమయము లో అటుగా వెళుతున్న ఓ బాటసారి రాజశేఖర్ బాలుడిని గమనించి వివరాలు అడగగా తాను తప్పిపోయానని వివరాలు సరిగ్గా చెప్పలేకపోయాడు. దీంతో చేసేదేమీ లేక రోదిస్తున్న ఆ బాలుడిని మాదాపూర్ డిసిపి ఆఫీసుకు తీసుకు వెళ్లి అప్పగించారు. మాదాపూర్ డిసిపి డాక్టర్ జి. వినీత్ సూచనల మేరకు మాదాపూర్ ఇన్ స్పెక్టర్ జి. మల్లేష్ మరియు సిబ్బంది తప్పిపోయిన బాలుడి తల్లితండ్రుల వివరాలు సేకరించి గంట వ్యవధిలో బాలుడిని వారికి అప్పగించటం విశేషం. ఈ క్రమంలో వెంటనే స్పందించి బాలుడిని, పోలీసుల దగ్గరకు చేర్చిన రాజశేఖర్ ని మాదాపూర్ డిసిపి ప్రత్యేకంగా అభినదించారు. చిన్న పిల్లల విషయంలో తల్లిదండ్రులు, వారి పెద్దలు జాగ్రత్తగా వ్యవహరించాలని, అన్ని సందర్భాలలో పిల్లలు అంత సులువుగా దొరకరని డిసిపి తెలిపారు.

# మల్కాజిగిరిలో ఎగిరేది బీఆర్ఎస్ జెండానే

### మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

జవహర్ నగర్, ఏప్రిల్ 13, (జనం సాక్షి):

ఆరు గ్యారంటీల పథకాల పేరుతో... తెలంగాణ ప్రజలను అడ్డంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టగతులుండవని, కాంగ్రెస్ వచ్చింది. తెలంగాణకు కరవును తీసుకొచ్చిందని, బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నాయని, మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండానే ఎగురుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్లో శనివారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జీ చామకూర మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఒరగబెట్టిందిలేమీ లేదని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ సీఎం కేసీఆర్ ప్రగతి చెందించి దేశంలోనే ప్రథమస్థానంలో నిలిపారని అన్నారు. స్వర్థ ప్రయోజనాల కోసమే నాయకులు పార్టీలు మారుతున్నారని, కార్యకర్తలు బీఆర్ఎస్‌కు వెన్నంటే ఉన్నారని, ఎవరు అధైర్య పడొద్దని, అండగా ఉంటానని పేర్కొన్నారు. మల్కాజిగిరిలో బీఆర్ఎస్ జెండా రెపరెపలాడాలని, బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ లో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, తాలుమాత్రమే కొట్టుకుపోతుందని, బలమైన కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, జవహర్ నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, జిల్లా నాయకుడు మేకల అయ్యప్ప, సీనియర్ నాయకులు రాజశేఖర్, చందర్, నర్సింహాయాదవ్, బండకింది ప్రసాద్ గౌడ్, జక్కుల భాస్కర్,



సిద్ధులుయాదవ్, సాధిక్, సతీష్ యాదవ్, మహేందర్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మదాపాషా, మహిళ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫాసిజాన్ని ఓడించాలి



- నర్సింహా రెడ్డి టీపిటిఎఫ్ మాజీ అధ్యక్షులు
- బహుముఖ ప్రజ్ఞాశాలి జార్జి
- బి.ప్రదీప్ జార్జి మిత్రులు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి)

జార్జిరెడ్డి స్ఫూర్తితో విద్యార్థులు ఫాసిజాన్ని ఓడించాలని నర్సింహా రెడ్డి టీపిటిఎఫ్ మాజీ అధ్యక్షులు అన్నారు. శనివారం పిడిఎస్ యు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు గడ్డం శ్యామ్ అధ్యక్షతన మార్ఖ్స భవన్ లో జార్జిరెడ్డి 52వ వర్ధంతి సందర్భంగా "ఫాసిజం - విద్యార్థి ఉద్యమం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నర్సింహారెడ్డి మాట్లాడుతూ దేశంలోని మోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటికీ నుంచి ప్రజల మధ్య కులమత విభజన,విద్వేష రాజకీయాలతో రెచ్చగొట్టుతున్నారని అన్నారు. మనుషులను మాతంపేర ఉనికిని నిర్ధారించే దారుణ పరిస్థితులు దాపురించాయని అవేదన వ్యక్తం చేశారు. ప్రజలు ఆకలి, పేదరికం, దరిద్రంలాంటి అసమానతలతో ఇబ్బందులు పడుతుంటే రామమందిరం పేర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీల వాయిస్ లేకుండా అక్రమంగా నిర్బందిస్తున్నారని అన్నారు. మరొక విశిష్ట అతిథి జార్జిమిత్రులు బి.ప్రదీప్ మాట్లాడుతూ నేడు జార్జిని స్మరించడమంటే ఫాసిజన్ని ఓడించడమే అని అన్నారు. జార్జి బహుముఖ ప్రజ్ఞాశీలని కొనియాడారు. 70 దశాబ్దపు హైదరాబాద్ చే గువేరా తాము పిలుచుకునేదని తెలిపారు. జార్జి నిత్యం యూనివర్సిటీలో అరాచక, లంపెన్ గ్యాంగ్ కి వ్యతిరేకంగా ఉద్యమించేవాడని, అదే సమయంలో దేశ,రాష్ట్ర రాజకీయాలను నిశితంగా గమనిస్తూ వియత్నాం యుద్దంపై సెమినార్ నిర్వహించామని పేర్కొన్నారు. జార్జి స్ఫూర్తితో మతోన్మాదానికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు మహేష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి శ్రీను మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గౌతం, సాయి, నాయకులు ప్రవళిక ,శ్రీజ, భార్గవి, మమత, జీవన్, గణేష్, మహేష్, పవన్, కళ్యాణ్ తదితరుల పాల్గొన్నారు.

## రుచి కరమైన వంటలను అందించడంలో క్లాసిక్ ధాబా ముందంజ

### నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు

నర్సారెడ్డి తూప్రాన్ ఏప్రిల్ 13(జనం సాక్షి):

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న కాలకల్ జాతీయ రహదారిపై క్లాసిక్ దాబాను ఏర్పాటు చేయడం వాహనదారులకు మంచి తినుబండారాలను అందించడం ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు మయినపల్లి హనుమంతరావు మాజీ ఎమ్మెల్యే నర్సరెడ్డిలు తెలిపారు. శివారులో రాసి దాబాను ప్రారంభించిన సందర్భంగా వారు మాట్లాడారు. జాతీయ రహదారిపై దూర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులకు నాణ్యమైన రుచికరమైన అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ వంటకాలను అందిస్తుందని తెలిపారు. ఇప్పటికే క్లాసిక్ దాబాను మేడ్చల్లో సమర్థవంతంగా నిర్వహిస్తుందని వారి యాజమాన్యాల ఆధ్వర్యంలోని ఇక్కడ దాబా ప్రారంభించడం ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు దూర ప్రాంతాలకు వెళ్లి వాహనదారులకు చక్కని భోజనం బిర్యాని స్నాక్స్ అనేక రకాల వంటకాలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు నత్తి మల్లేష్ చంద్రశేఖర్ మల్లారెడ్డి మేడ్చల్ కలకల్ తూప్రాన్ ప్రాంత నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ జాతీయ పోటీ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

శేరిలింగంపల్లి, మార్చి 13 (జనం సాక్షి) :

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఒలంపియాడ్ 2వ స్థాయి పోటీ పరీక్షలలో నగర శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థులు మెరుగైన ప్రతిభను కనబరిచారు. ఈ మేరకు వెలువడిన ఫలితాలను ఆధారంగా చేసుకుని శనివారం నిర్వహించిన సమావేశంలో పాఠశాలల ఎజిఎం శివరామకృష్ణ విషయాలను వెల్లడించారు. కూకట్పల్లి, శేరిలింగంపల్లి పరిధిలోని వివిధ బ్రాంచ్లకు చెందిన విద్యార్థులు ఒలంపియాడ్ రెండవ లెవెల్ లో అత్యుత్తమ ప్రతిభను కనబరచడం జరిగిందని తెలిపారు. గ్రాండ్ ప్రైజ్ గా లాప్టాప్ లను పొందిన వారిలో బీరంగూడ శాఖకు చెందిన నీరజాక్ష్ ఐదవ తరగతి, కూకట్పల్లి బ్రాంచ్ కి చెందిన శ్రీ రిషిత 8వ తరగతి, సర్దార్ పటేల్ నగర్ బ్రాంచ్



కి చెందిన ప్రణీత్ 8వ తరగతి, శేరిలింగంపల్లి శాఖకు చెందిన ప్రజ్వల్ సాయి 8వ తరగతి ఉన్నారన్నారు. ఈ మేరకు విజేతలకు ఏజీఎం శివరామకృష్ణ, ప్రాంతీయ అధికారిణి పద్మజ లాప్టాప్ లను అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాలలంటేనే సృజనాత్మకతకు, నైపుణ్యానికి, ప్రతిభ పాటవాలకు పెట్టింది పేరు అన్నారు. ప్రాంతీయ, రాష్ట్రస్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ పాఠశాలలో విద్యార్థులు పోటీ పరీక్షలలో ప్రతిభను కనబరిచేలా మెరుగైన శిక్షణను అధ్యాపకులచే అందిస్తామని, ప్రతి పరీక్షను వారు స్వేచ్ఛగా పాల్గొని రాసేలా ప్రోత్సహిస్తామని, తార్కిక ధోరణిలో వారికి బోధనలు చేపడుతున్నందునే ఇలాంటి అద్భుతమైన ఫలితాలను రావటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ప్రిన్సిపాళ్లు కె. వాణి ప్రసాద్, సుధ, సునీల, సుభాషిణి, అకాడమిక్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, డీన్ వెంకట శివ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హలో డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ చలో హైదరాబాద్‌కు తరలిన జిల్లా గెస్ట్ లెక్చరర్స్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 13(జనం సాక్షి):



హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన హలో డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ చలో హైదరాబాద్ అతిథి అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా నుండి వివిధ డిగ్రీ పీజీ కళాశాలల్లో పని చేస్తున్న అతిథి అధ్యాపకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సతీష్ కుమార్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల హక్కులు, డిమాండ్ల సమస్యల పరిష్కార సాధన కోసం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పని చేస్తున్న డిగ్రీ గెస్ట్ లెక్చరర్‌లను ఆటో రెన్యువల్‌తో కంటిన్యూ చేయాలి. పిరియడ్ విధానాన్ని రద్దు చేయాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రతి నెలకు 50 వేల కన్సాలిడేటెడ్ పే జీతంను తక్షణం అమలు చేయాలని, ప్రమోషన్లు మరియు ట్రాన్స్ఫర్ ద్వారా డిస్టర్బ్ అయ్యే గెస్ట్ లెక్చరర్ లను రీలోకేట్ చేయాలని, పిహెచ్ఎస్ సౌకర్యంతో పాటు ప్రమాదాలు, ఏదైనా రిస్కు జరిగితే 20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ లను కాంట్రాక్టు ఎంప్లాయిస్ లేదా ఎంటిఎస్ ఉద్యోగులుగా కన్వర్ట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు కట్టా రవికుమార్, ప్రవళిత, రమేష్, కృష్ణ తేజ, యాదగిరి, మనోజ్, రవీందర్ గౌడ్, శివప్రసాద్, సుధాకర్, రాఘవేందర్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ దొందు దొందే



- త్యాగాల పునాది మీద తెలంగాణ సాధించుకున్నాం
- మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ లీకు లతో నడుస్తుంది
- 10 ఏళ్ల అభివృద్ధి ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

దౌల్తాబాద్ ఏప్రిల్ 13(జనం సాక్షి)

ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని, ఎంపీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి బుద్ది చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. దౌల్తాబాద్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ యువత సమావేశంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి వెంకట్రామరెడ్డి లతో కలిసి మాట్లాడారు. 10 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ చేసిందేమీ లేదని, ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయన్నారు. నల్ల ధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తామని మోసం చేశారన్నారు. పేదలకు చేసిందేమీ లేదని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచిందనన్నారు. మాయ మాటల రఘునందన్ గురించి దుబ్బాక ప్రజలకు తెలుసన్నారు. 6 గ్యారంటీల పేరు న అధికారంలోకి వొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల రుణమాఫీ ఏమైందని, రైతు భరోసా, వడ్లకు రూ. 500 బోనస్ ఏమైందన్నారు. నేను వొచ్చేటప్పుడు మిరుదొడ్డి లో మహిళా రైతులతో మాట్లాడానని, వొడ్లు ఎవరూ కొనడం లేదని వాపోయిందన్నారు. మహాలక్ష్మి ద్వారా రూ. 2500, నిరుద్యోగ భృతి కూడా మోసం చేశారన్నారు. జాయింట్ కలెక్టర్, కలెక్టర్ గా పనిచేసిన పి వెంకట్రామరెడ్డి మీకు సుపరిచితుడే నని, ఇక్కడి అభివృద్ధి లో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. గతంలో దుబ్బాకలో అనాధలు రాధా రాధికలకు అండగా ఉండి, విద్యాబుద్ధులు చెప్పించి, పెళ్లి కూడా చేసిన మనసున్న వ్యక్తి అన్నారు. ట్రస్టు ద్వారా సేవ చేయడానికి వొచ్చిన ఆయనకు అండగా నిలవాలన్నారు.

# మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించి పాలమూరుకు పూర్వవైభవం తీసుకొద్దాం

వి శ్రీనివాస్ గౌడ్



కృష్ణ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

మండలం హిందూపూర్ గ్రామ శివారులో ఉన్న బసవేశ్వర ఫంక్షన్ హాల్‌లో మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సన్నాహక సభకు ముఖ్య అతిథులుగా పాలమూరు పార్లమెంటు బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలంగాణ ప్రదాత తెలంగాణకి వన్నె తెచ్చిన అపర భగీరథుడు మన కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ ముఖ్యమంత్రి మరొకసారి పాలమూరు నుండి పార్లమెంటు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని నిర్ణయించారని అందుచేత గత అసెంబ్లీ ఎన్నికలలో ఓటమిని మరిచి మనమందరం లక్ష్యం కేవలం కేసీఆర్ బాపు మాటను తూచా తప్పకుండా మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి అత్యధిక మెజారిటీతో గెలిపించి మన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి కానుకగా ఇవ్వాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, మాగనూరు మండలం బిఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు, నాయకులు, జడ్పిటిసి అంజనమ్మ పాటిల్, గురుజాల్ శివరాజ్ పాటిల్, శివప్ప వైస్ ఎంపీపీ ఈశ్వర్ పాటిల్, వెంకటేష్, మోనేష్, శంకర్, పాల్గొన్నారు.



# పెన్షనర్స్ సంఘ భవన నిర్మాణానికి 500 గజాలు స్థలం కేటాయించాలి

మక్తల్ ఏప్రిల్ 13 (జనం సాక్షి)

మక్తల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పెన్షన్ల సంఘం అధ్యక్షుడు గోపాలం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము పెన్షనర్స్ సంఘ భవన నిర్మాణానికి 500 గజాలు స్థలం కేటాయించాలని కోరారు. పెన్షనర్స్‌కు చెల్లించాల్సిన నాలుగు డీఆర్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి పిట్ మెంట్ 30 శాతం చెల్లించాలన్నారు. పెన్సనర్స్ కు ఉచిత వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బి.గోపాలం, కార్యదర్శి బి. భాస్కర్, గౌరవ అధ్యక్షుడు జి. నాగప్ప, రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు కిష్టయ్య గౌడ్, సిద్ధి లింగయ్య, సభ్యులు విద్యావతి, సుజాత, నర్సమ్మ, మల్లికార్జున్, తులసప్ప, గోవింద్, సయ్యద్ మౌలానా, ఆశన్న, శ్రీనివాసులు, వసంత గౌడ్, రామచందర్, ఖాదర్ బాషా, బసన్న, ఎస్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన పేరుతో కొనసాగుతున్న కాంగ్రెస్ దోపిడి పాలన

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

నారాయణ పేట జిల్లాలో ప్రజా పాలన పేరుతో దోపిడి పాలన కొనసాగుతున్నదని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం దన్వాడ మండల కేంద్రంలోని పెద్ద చెరువును సందర్శించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి, ఒండ్రు మట్టి మాఫియాకు అధికార పార్టీకి చెందిన షాడో ఎమ్మెల్యే అండగా ఉండీ ప్రభుత్వ సంపదను లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ప్రభుత్వ సంపదకు అడ్డంగా దోచుకోవడం కాంగ్రెస్ పార్టీ ఏడో గ్యారంటీ అని తీవ్ర విమర్శలు చేశారు. రైతులు, నీళ్ళ పేరుతో ఒండ్రు మట్టిని అక్రమంగా తరలిస్తూ కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనాన్ని అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారన్నారు. ఇంతటి అక్రమ లూటీ జరుగుతుంటే రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మాత్రం కమీషన్ల మత్తులో మునిగి, కనీస పర్యవేక్షణ లేకుండా అధికార పార్టీ నాయకులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ప్రజల పేరు చెప్పి దోపిడి చేస్తే పేట ప్రజల తిరగబడి కాంగ్రెస్ పార్టీని తరిమి కొడతారని హెచ్చరించారు. తక్షణమే ఈ మాఫియాను అరికట్టకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు రవి యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జల సంరక్షణ ప్రతి వ్యక్తి ప్రాథమిక కర్తవ్యం

ఏఎమ్ఓ విద్యాసాగర్



నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

జల సంరక్షణ ప్రతి వ్యక్తి ప్రాథమిక కర్తవ్యమనిఏఎంఓ. విద్యాసాగర్ అన్నారు. జల సంరక్షణ పై శనివారం స్థానిక శివాజీ చౌక్ లో విద్యార్థులతో నీటిభద్రత ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుత వేసవిలో నీటి వనరులను మితంగా వాడుకోవాలని, నీటి వినియోగం పట్ల ఇరుగుపొరుగు వారికి అవగాహన కల్పించాలని, భూగర్భ జలవనరుల పెంపకానికి ప్రతీ ఇంటికో ఇంకుడుగుంత నిర్మించుకోవాలని, వీలైనంత నీటిని భవిష్యత్ అవసరాలకు భద్రపరచాలన్నారు. స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులచే జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో వాక్ ఫర్ వాటర్ సంస్థ(స్వచ్ఛంద) సౌజన్యంతో జల సంరక్షణ ర్యాలీని నిర్వహించారు. స్థానిక పాఠశాలల నుండి విద్యార్థులు జల సంరక్షణ సంబంధించిన నినాదాలు చేస్తూ శివాజీ కూడలి వద్దకు చేరుకుని, విద్యార్థులందరూ సామూహికంగా జల సంరక్షణ ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా వాక్ ఫర్ వాటర్ స్వచ్ఛంద సంస్థ వాలంటీర్ వీర మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ తరాలకు జ్ఞానం అందించే వారధి వంటి వారు మీరు ఈ నీటిని లభ్యత ,ప్రాముఖ్యతను, సంరక్షణ విధానం తెలుసుకొని నీటి యొక్క విలువను అవగాహన చేసుకుని మీ కుటుంబ సభ్యులకు ,మీ చుట్టుపక్కల వాళ్లకు స్నేహితులకు, తెలియజేయాలని నీరు చాలా విలువైనది దాని సంరక్షణ ప్రతి ఒక్కర బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం బెంగళూరు పరిస్థితిని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు మల్లికార్జున్ మాట్లాడుతూ మనం ప్రతిరోజు వాడే నీటిని ఏ విధంగా ఒడిసి పట్టుకుని సంరక్షించాలో విద్యార్థులకు అవగాహనపరిచారు. ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు సామూహికంగా వాక్ఫర్ వాటర్ సంస్థ అందించిన జల సంరక్షణ ప్రతిజ్ఞను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి విద్యాసాగర్ సామూహికంగా అందరిచే చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీనివాసులు, మండల నోడల్ అధికారి శంకర్ నాయక్, స్థానిక ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృష్ణ గౌడ్ రామకృష్ణారెడ్డి, సిఆర్పికులు దస్తయ్య, పద్మ, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష

- జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జిల్లా ఎస్పీ హెచ్చరిక
- 2022 నుండి ఇప్పటివరకు మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందికి జైలు శిక్ష

నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 13(జనం సాక్షి):

కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ కల్వకుర్తి న్యాయమూర్తి అయినటువంటి కావ్య శుక్రవారం జైలు శిక్ష విధించినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందుకుగాను కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డిని జిల్లా ఎస్పీ ప్రశంసించారు. జైలు శిక్ష పడిన వారిలో గడ్డం శ్రీనివాసులు అనే వ్యక్తికి మూడు రోజులు, శివ ప్రసాద్ అనే వ్యక్తికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ కల్వకుర్తి మెజిస్ట్రేట్ కావ్య తీర్పు చెప్పారు. ఇదే విధంగా జిల్లాలో ఉన్న ఆఫీసర్ అందరికీ జిల్లా ఎస్పీ మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన దారుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి జైలు శిక్ష పడే విధంగా చేస్తే ఇంకొకసారి మద్యం సేవించి వాహనాలు నడపరని తెలిపారు. అలాగే 2022 నుండి ఇప్పటివరకు మొత్తం 14 మందికి జైలు శిక్ష పడినట్లు తెలిపారు.

# జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలు

- నోటీసులు ఇచ్చి దులుపుకుంటున్న పంచాయతీ కార్యదర్శులు
- పట్టించుకోని తహసిల్దార్

కొల్చారం ఏప్రిల్ 13 (జనం సాక్షి)



మండలం దుంపలకుంట చౌరస్తా సమీపంలో సర్వేనెంబర్ 330 లోని ప్రభుత్వ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామస్థులు అధికారులకు ఫిర్యాధు చేస్తే మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి అందినకాడికి అక్రమ నిర్మాణ దారుల నుండి డబ్బులు దండుకొని చేతులు దులుపుకుంటున్నారు. దీనితో ప్రభుత్వ అసైన్డ్ భూములలో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి. కొల్చారం మండలం ఏనగండ్ల శివారులోని దుంపలకుట సమీపంలోని సర్వేనెంబర్ 330 మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారికి అనుకొని ఉన్నది. దుంపలకుంట చౌరస్తా నుండి ఒకవైపు ఎనగండ్ల ఒకవైపు కొడిపల్లి వెళ్లే రోడ్డు వెళ్తుంది మరోవైపు జోగిపేట మెదక్ రోడ్డు ఉంది. దీంతో దుంపలకుంట చౌరస్తాలోని ప్రభుత్వ భూమికి విపరీతమైన డిమాండ్ వచ్చింది. ఇక్కడ అసైన్డ్ భూమి ధర 15 వేల నుండి 25 వేల వరకు ధర పలుకుతున్నాయి. దీంతో దుంపలకుంట చౌరస్తా లోని భూములలో వ్యాపార సముదాయాలు వెలిశాయి. తన సొంత పట్టా భూమిలో ఇల్లు నిర్మించుకోవాలంటే గ్రామపంచాయతీలో అబ్జెక్షన్ సర్టిఫికెట్, నాలా కన్వర్షన్, గ్రామపంచాయతీ అనుమతి లాంటి ఎన్నో ధ్రువీకరణ పత్రాలు అడిగే గ్రామపంచాయతీ కార్యదర్శి అలాంటివేవీ లేకుండా ప్రభుత్వ అసైన్డ్ భూమిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు వత్తాసు పలుకుతున్నట్లు గ్రామస్తుల ఆరోపించుతున్నారు. గ్రామస్తులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తే మొక్కుబడిగా నోటీసులు ఇచ్చి అక్రమ నిర్మాణదారుల నుండి అందిన కాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ పంచాయతీ ప్రభుత్వ అసైన్డ్ భూమి లోని ఖాళీ స్థలానికి అనుమతులు ఇవ్వడంతో పాటు ఖాళీ స్థలానికి మూడు సంవత్సరాల పాటు ఇంటి పనులు సైతం వసూలు చేసిన ఘనత ఈ పంచాయతీ కార్యదర్శి కీ దక్కుతుంది. మండల స్థాయి పంచాయతీ అధికారి కార్యదర్శి కి అండగా ఉండడంతో తనకి ఎదురులేదంటూ పంచాయతీ కార్యదర్శి గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారి నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశిస్తే మొక్కుబడిగా నోటీసులు ఇవ్వడం తో సరిపెడుతున్నాడని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. డబ్బులు ఇచ్చిన వ్యక్తులకు తెల్ల కాగితంపై ఇంటి నెంబర్ వేసి అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని దుంపలకుంట శివారులోని ప్రభుత్వ అసైన్డ్ భూములలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అక్రమార్కులకు రెండుసార్లు నోటీసు ఇచ్చామని, ఈ విషయం తైసిల్దార్ దృష్టికి తీసుకొచ్చామని తదుపరి చర్యలు తహసిల్దార్ తీసుకోవాలని తెలిపారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అజాగ్రత్త పనికిరాదు




డిఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):

అగ్ని ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం వద్దని నారాయణపేట డిఎస్పీ ఎన్.లింగయ్య అన్నారు. శనివారం .అగ్నిమాపక వారోత్సవాల వాల్పోస్టర్ ఆవిష్కరించరారు. డీఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్‌ను డిఎస్పీ ఎన్ లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబాయి డాక్ యార్డ్ లో ఒక నౌకకు అగ్నిప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబంది స్మారకర్థం ఏప్రిల్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అగ్నిమాపక దళ సిబ్బందికి జోహార్లు అర్పించడం వారి ఆత్మ శాంతికి ప్రార్థించడం అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలు గురించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ఈ వారం రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు. అగ్ని మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుందనే మాట నిజమే దానిని ఉపయోగించడంలో మనము ఏమాత్రం పొరపాటు చేసిన అమరపాటు ప్రదర్శించిన అది మనకు ఎంతో ప్రమాదం కలుగజేస్తున్నది అనేది అక్షర సత్యం అని ఒక చిన్న నిప్పురవ్వను మనం ఆలక్ష్యం చేసిన అది మనకు అతి ఘోరమైన నష్టం కలిగించవచ్చు ప్రాణా నష్టం, ఆస్తి నష్టం కలిగించవచ్చును అని దేశ సంపద ధ్వంసం కావచ్చు కావున అగ్ని వల్ల అజాగ్రత్త పనికిరాదని డీఎస్పీ కోరారు. 'అగ్ని నివారణ చర్యలు చేపడదాం దేశ సంపదను కాపాడుదామని" డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఓ మల్లికార్జున్, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయండి



- తూప్రాన్ మండల పార్టీ వ్యవహారాలు నేనే చూసుకుంటా
- మాజీ మంత్రి హరీష్ రావు
- ప్రతాపరెడ్డి అసమతి వర్గానికి హరీష్ రావు హామీ

తూప్రాన్ ఏప్రిల్ 13( జనం సాక్షి):

తూప్రాన్ మండలంలో బీర్ ఎస్ పార్టీ వర్గాలను విడనాడి పార్టీ అభివృద్ధికి అభ్యర్థికి కష్టపడి పని చేయాలని తూప్రాన్ మండలంలో పార్టీ వ్యవహారాన్ని తానే చూసుకుంటానని ప్రతాపరెడ్డి ప్రత్యర్థి వర్గానికి మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు. పార్టీకి కష్టపడి అభ్యర్థి గెలుపు పని చేసిన కార్యకర్తలను దూరం చేస్తూ తనకంటూ వర్గాన్ని (మాజీ టిడిపి వర్గం) ఏర్పాటు చేసుకొని పార్టీ కార్యక్రమాలను వారికి చెబుతూ పార్టీ వ్యవహారాలను వారికి అప్పగిస్తూ పార్టీ అధ్యక్షులు సైతం విస్మరించి తన వర్గానికి అప్పగించడంతో వర్గాన్ని దూరం చేస్తున్న ప్రతాపరెడ్డి వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తితో ఉన్నామని ఆయన అలాగే వ్యవహరిస్తే తాము పార్టీకి దూరం కావడానికి సిద్ధంగా ఉన్నామని అతని వల్ల తాము పడుతున్న కష్టాలను మాజీ మంత్రి హరీష్ రావుకు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో 30 కార్లలో అతని వద్దకు వెళ్లి సమస్యలను వివరించారు. ప్రతాపరెడ్డి గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పై పోటీ చేసిన సమయంలో కెసిఆర్‌కు అనుకూలంగా పనిచేసిన వర్గాన్ని దూరం పెడుతూ తనకు పని చేసిన వర్గంతో క్యాడర్ ఏర్పాటు చేసుకొని టిఆర్ఎస్ పార్టీలో ఆ క్యాడర్‌కే పార్టీ కార్యక్రమాలను ఇతర వ్యవహారాలను వారికి అప్పజెప్పడం మిగతా వారిని దూరం పెట్టడం కార్యక్రమాల సైతం చెప్పకపోవడంతో తాము గత శాసనసభ ఎన్నికలలో తీవ్రంగా నష్టపోయామన్నారు. అయినా ముఖ్యమంత్రి కేసీఆర్ గెలిపించాలని ఉద్దేశంతోనే తాము ముఖ్యమంత్రి భారీ మెజార్టీతో గెలిపించటానికి అహర్నిశలు కృషి చేశామని కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించడానికి కృషి చేశామని హరీష్ రావుకు వివరించారు. పార్టీలో శాసనసభ ఎన్నికలలో తీవ్రంగా కృషి చేసిన వ్యతిరేక వర్గాన్ని పట్టించుకోకపోవడంతో ఆ క్యాడర్ వెళ్లిపోతున్న వారిని అడ్డుకునే ప్రయత్నాలు ఏమాత్రం చేయలేదని ప్రతాప్ రెడ్డితో విసుగు చెందినవారు ఇప్పటికే సగం మంది నాయకులు కార్యకర్తలు పార్టీ నుండి వెళ్లిపోయారని ఆయనకు వివరించారు. కనీసం మాటకైనా పలకరించకపోవడం అడ్డుకుని ప్రయత్నాలు చేయకపోవడం ప్రతాపరెడ్డికి చెందుతుందని కేవలం తన కేడర్కు మాత్రమే పనిచేసే వ్యక్తి ఇలానే ఉంటే పార్టీకి తీవ్ర నష్టమని వారు ప్రతాపరెడ్డి వ్యవహార శైలుపై మాజీ మంత్రి హరీష్ రావుకు విన్నవించినట్లు నాయకులు తెలిపారు. ఈ విషయంపై మంత్రి హరీష్ రావు స్పందిస్తూ ప్రతాపరెడ్డి వ్యవహారం వల్ల వివిధ ఇబ్బందులు గురైన వారిని తానే చూసుకుంటానని ఇకముందు అలా జరగకుండా చూసే బాధ్యత తనదేనని వారికి మాట ఇచ్చినట్లు తెలిపారు.

# సొంత గూటికి చేరిన పులిమామిడి రాజు



- సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
- పాల్గొన్న ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు

సదాశివపేట ఏప్రిల్ 13 (జనం సాక్షి):

ఎన్నికల వేళ భారతీయ జనతా పార్టీకి మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ పులి మామిడి రాజు హస్తం గూటికి చేరారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి చేరుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చేవారికి వెల్కమ్ చెబుతుందన్నారు. బిజెపి నుంచి కాంగ్రెస్ లో చేరిన పులి మామిడి రాజును సీఎం అభినందించారు.

## దీపాదాస్ మున్షీతో భేటీ..

అంతకుముందు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జి దీపాదాస్ మున్షిని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలిశారు. కొద్దిసేపు ఆమె పార్టీ వ్యవహారాలపై నీలం మధు, పులి మామిడి రాజుతో చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి నీలం మధు సమక్షంలో పులి మామిడి రాజుకు దీపాదాస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్ రెడ్డి ఉన్నారు, గత అసెంబ్లీ ఎన్నికలలో సంగారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా బరిలో నిలిచిన పులి మామిడి రాజు ఈ ఎంపీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలోకి రావడంతో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇట్టి కార్యక్రమంలో నల్ల సాయి కిరణ్, సోమశంకర్ పిట్టల రమేష్, వై ప్రభాకర్, సజ్జి బై తదితరులు పాల్గొన్నారు.



## భూస్వామ్య, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా

# ఆదివాసీ మహిళల పోరాటం

దృఢంగా నిలబడటం వల్ల ఈ ఉద్యమం సమరశీలతతో పోరాడి గెలిచింది. సాంప్రదాయ విల్లంబులు, ఇతర ఆయుధాలతో అడవిలో పోరాడుతున్న ఆదివాసీ మహిళల చిత్రాలు అ రోజుల్లో ప్రతి పత్రిక ముఖచిత్రాన్ని అలంకరించాయి. మయిలమ్మపై అనేక కేసులు పెట్టడంతో చాలా కాలం పాటు అజ్ఞాతంలో ఉండాల్సి వచ్చింది. ఒడిశాలోని కళింగనగర్‌లో టాటా స్టీల్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో అణచివేతకు ముందు, తర్వాత కూడా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఉద్యమంలో అగ్రగామిగా నిలిచిన ఆదివాసీ మహిళ సినీ సోయ్ చాలా కాలం పాటు అజ్ఞాతంలో వుండాల్సి వచ్చింది. ఈ ఉద్యమ తీవ్రతకి భయపడిపోయిన ప్లాంట్ గార్డులు 2006 జనవరి 2న ధర్నా చేస్తున్న నిరసనకారులపై జరిపిన కాల్పుల్లో 14 మంది ఆదివాసీలు అమరులయ్యారు. తరువాత, చాలా మంది వ్యక్తుల తెగిపోయిన చేతులు కూడా దొరికాయి. వాటిని గుర్తించడం కోసం ఇక్కడి ప్రజలు ఇప్పటికీ పోరాడుతున్నారు.

అదే సమయంలో ఒరిస్సాలోని జగత్‌సింగ్‌పూర్‌లో కొరియా కంపెనీ పోస్కోకు వ్యతిరేకంగా జరిగిన మిలిటెంట్ ఉద్యమంలో అదివాసీ మహిళలు పెద్దఎత్తున పాల్గొనడంతో ఉద్యమం తీవ్రరూపం దాల్చడంతో పోస్కో కంపెనీ అక్కడి నుంచి పారిపోవాల్సి వచ్చింది. దీంతో అవమానానికి గురైన ఒరిస్సా ప్రభుత్వం స్థానిక ప్రజలపై ప్రతీకారం తీర్చుకుంటోంది. వారి భూమిని స్వాధీనం చేసుకోవడానికి గ్రామాలపై అమానుష అణచివేత కొనసాగుతోంది. పోలీసుల తూటాలకు గాయపడిన, అరెస్టు అయిన వారిలో మహిళలు పురుషులకంటే ఏమీ వెనుకబడి లేరు. అదేవిధంగా, బెంగాల్‌లో పొలాల స్వాధీనానికి వ్యతిరేకంగా లాల్‌ఘర్, సింగూర్, నందిగ్రామ్ ఉద్యమాలలో కూడా ఆదివాసీ మహిళలు ముందంజలో ఉన్నారు. వారి జ్ఞాపకాలు ఇప్పటికీ తాజాగా ఉన్నాయి. ఆదివాసీ మహిళలు, అన్యాయంపై ఎలాంటి కోలాహలం లేకుండా పోరాడుతున్నారు. వారి పోరాటం ప్రజలకు తెలియదు. అది ఎప్పుడూ నిలిచిపోలేదు. ప్రముఖ రచయిత్రి అరుంధతీ రాయ్ 2010లో బస్తర్‌లో మావోయిస్టు ప్రాంతాన్ని సందర్శించిన తర్వాత –ఔట్‌లుక్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో తొంభై వేల మంది సభ్యత్వం కలిగిన "క్రాంతికారి ఆదివాసీ మహిళా సంఘటన్" బహుశా భారతదేశంలోనే అతి పెద్దది అని చెప్పినప్పుడు ప్రపంచా నికి తెలిసింది. కార్పొరేట్ దోపిడీ, అడవిలోకి చొరబడే ప్రభుత్వంతో పాటు, ఆదివాసీ సమాజంలో ప్రబలంగా ఉన్న పితృస్వామ్యానికి వ్యతిరేకంగా కూడా అ మహిళా సంఘం పోరాడుతుందని ఆమె రాశారు. ప్రభుత్వం నిషేధించినప్పుడు జారండ్‌లోని నారీ ముక్తి సంఘ్ గురించి ప్రజలకు తెలిసింది. ఈ సంస్థలోని మెజారిటీ సభ్యులు అదివాసీ, దళిత మహిళలు – గ్రామాల్లో భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడేందుకు నిబద్ధతను కలిగినవారు. ఈ రోజుల్లో బస్తర్ ఆదివాసీ మహిళా ఉద్యమ కేంద్రంగా మారింది. ఈ రోజు సోనీ సోరీ, మార్కం హిడ్మే కవాసీ హిడ్మేలు తెలియని వారు ఎవరు? అడవిని కాపాడాలని ఉద్యమించినందుకు ఈ ముగ్గురూ పోలీసుల క్రూరమైన అణచివేతకు బలి అయ్యారు. పోలీసు కస్టడీలో సోనీ సోరీ జననాంగాలలో రాళ్లను దూర్చారు, ముఖంపై మండే రసాయనాన్ని చల్లారు. ఆమెపై అనేక కేసులు నమోదు చేశారు, వెంబడించారు. తన పిల్లలను కలవడానికి ఇంటికి వెళ్లకుండా అడ్డుకున్నారు. అయితే ఇంత జరిగినా ప్రభుత్వం చేస్తున్న అన్యాయంపై ఆమె గళాన్నెత్తుతూనే వుంది. ఆమె పోరాటం అడవిని రక్షించడాన్ని దాటి దేశాన్ని రక్షించే పోరాట గొంతుకగా మారింది. అయితే ఆదివాసీ ఉద్యమాల్లో మహిళల ఉనికికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఇటువంటి అనేక ఉద్యమాలు వారి బలమైన ఉనికికి, సమరశీలతకి ఉదాహరణలు. మహిళలు ప్రముఖ, సమరశీల పాత్రను పోషించని అదివాసీ ఉద్యమం లేనేలేదని చెప్పడం మరింత సరిగ్గా వుంటుంది.

# బీజేపీ ఎన్నికల స్టంట్

## మహిళా రిజర్వేషన్ చట్టం - 2023



మనువాద భావజాలం కలిగినబిజెపిస్త్రీలను ఒక్కసారిగా వంటింటి నుండి బయటికి వచ్చి మీరు రాజకీయాల్లో పాల్గొన వచ్చునని, మీరు చట్టాలు చేయవచ్చు అని అంటే గొర్రె కసాయిని నమ్మినట్టే అవుతుంది. మనువాదులు మహిళా రిజర్వేషన్ చట్టం చేయడం ఎంతో వింతైన విషయం. మహిళలను ఇంటికే పరిమితం చేయాలన్న భావజాలంతో ఉన్న బిజెపి చాలా అకస్మాత్తుగా మహిళల కు రాజకీయ అధికారాన్ని ఇచ్చే నిర్ణయం తీసుకోవడం వెనుక మతలబు అందరికీ అర్థం అవుతుంది. దళితుల ఓట్ల కొరకు మందకృష్ణ మాదిగను మోడీ పావుగా ఉపయోగించుకున్నట్లే మహిళా ఓట్ల కొరకు మహిళా రిజర్వేషన్ చట్టం తెచ్చాడు అన్నది వాస్తవం. బిజెపి తన భావజాలానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకొని గద్దె నెక్కడమే తన లక్ష్యంగా తన వ్యూహాన్ని మార్చింది. బిజెపి ఎత్తులన్నీ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లును చట్ట రూపంలోకి మార్చేందుకు ప్రయత్నాలు జరిగాయని అవసరమైన సంఖ్యాబలం లేకపోవడంతో సాధ్య వడలేదని మోడీ 19 సెప్టెంబర్‌న పార్లమెంటులో మాట్లాడినాడు. మరి తను తొమ్మిదేళ్లు అధికారంలో

ఉన్నప్పుడు తనకు మెజారిటీ ఉంది కదా. ఈ సమయంలో ఈ బిల్లును ఎందుకు తీసుకు రాలేదు? గతంలో ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ఆర్జెడి, సమాజ్వాది పార్టీలు మహిళలకు కేటాయించే 33% లోనే ఎస్సీ ఎస్టీలతోపాటు ఓబీసీలకు కూడా ఉండాలని లేకపోతే ఆ వర్గానికి అన్యాయం జరిగినట్టవుతుందని పార్ల మెంటులో పేర్కొన్నాయి.

దేశంలో సగం మంది ఓటర్లు మహిళలు ఉన్నారు. అందువల్లనే మోడీ ప్రభుత్వము 2014లో, 2019లో చేయని పని ఇప్పుడు చేసింది. అప్పటికి ఇప్పటికీ ఏమి తేడా లేదు. బిజెపి అనుకుంటే 2014లోనే ఈ బిల్లు చేసే అవకాశం ఉంది. అప్పుడే చేసి ఉంటే కులగణన కూడా జరిగిపోయి, అప్పుడే మహిళలు ఎలక్షన్స్‌లో నిలబడే అవకాశం కూడా ఉండేది.

**మహిళా రిజర్వేషన్లు ఊరడింపు మాత్రమే:**

పాలకులు తమ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసమే మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఈ అసమాన సమాజంలో అణచివేయబడ్డ వర్గంగా ఉన్న దళితులకు మహిళలకు తప్పక చేయి అందించి వారిని పైకి తీసుకొని రావాలి. దీనికి రిజర్వేషన్లు పరిష్కారం అని పాలకులు చెబుతున్నారు. కానీ రాజకీయ నాయకులు కల్పించే ఈ రిజర్వేషన్లు నిజంగా ప్రజలను అభివృద్ధి చేయడం కొరకు చేస్తున్నారా? నేడు ఈ వ్యవస్థలో స్త్రీలు, నిమ్న వర్గాలు ఎవరు గెలిచినా డబ్బు సంపాదించు కోవడానికి తమ పదవిని ఉపయోగిస్తారు తప్ప తమ వర్గ ప్రజలకు చేసే మేలు ఏమీ ఉండదు. ఇంటికి పరిమితమైన మహిళలు రిజర్వేషన్ల వల్ల కొంతైనా బయటికి వస్తారు. పరిస్థితులను గమనించి కొంత వరకైనా అవగాహన పెంచుకుంటారు. తాము ఎలా ఉండాలి, ఎలా ఉంటున్నాము అన్న విషయాలను గమనిస్తారు. ఇది కొంతమేరకైనా ఆమె అభివృద్ధి కొరకు ఉపయోగపడుతుంది. అందుకే ప్రభుత్వాలు సామాజిక చైతన్యాన్ని కలిగించాలి. అప్పుడే రిజర్వేషన్లు బాగా ఉపయోగపడతాయి.

స్థానిక సంస్థల్లో మహిళలకు మూడోవంతు కోటా కల్పిస్తూ 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 1993 నుంచి మహిళల రిజర్వేషన్లు గ్రామ పంచాయతీలలో, పట్టణ ప్రాంతాల స్థానిక సంస్థలలో అమలులోకి వచ్చాయి. వీటివల్ల మహిళలు సర్పంచులుగా ఎంపీటీసీలుగా గెలిచినా అధికారం మాత్రం వారి భర్తలు, తండ్రులు, కొడుకులు చెలాయిస్తున్న సంఘటనలు మనం యెన్నో చూస్తున్నాము. సమావేశా లకు కూడా గెలిచిన మహిళల తరఫున వాళ్లే వెళుతున్నారు. సమాజంలో వేళ్ళూనుకుపోయిన పురుషాధిక్యత తొలగించే ప్రయత్నం ఏమీ చేయకుండా రిజర్వేషన్లు కల్పిస్తే ఉపయోగం ఉండాల్సినంత ఉండదు. చట్టసభల్లో 338 శాతం రిజర్వేషన్ల వల్ల 38 శాతం స్త్రీలు రాజకీయాల్లోకి వస్తారు. స్త్రీలు ఎన్నికల రాజకీయాల్లో పాల్గొన్నంత మాత్రాన, స్త్రీల సమస్యలు పరిష్కారం అయిపోతాయా? దేశంలో అధిక సంఖ్య స్త్రీలు గ్రామీణ శ్రామిక మహిళలు. వారి సమస్యలు తీరకుండా వారి బ్రతుకులు మారకుండా అభివృద్ధి సాధించడం

రేపటి సంచికలో

# పేదలకు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలి
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి
- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి



**కడ్తాల్/తలకొండపల్లి ఏప్రిల్ 13(జనంసాక్షి):** పేదలకు సంక్షేమం అభివృద్ధి మరింత జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కడ్తాల్ తలకొండపల్లి మండల కేంద్రాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ,మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ఎన్నికల ప్రచార బైకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం కార్నర్ మీటింగ్,లో డాక్టర్ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఇందిరమ్మ రాజ్యంలో తినడానికి తిండి,ఉండడానికి ఇల్లు,కట్టుకోవడానికి బట్ట కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యమవు తుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే 6 గ్యారెంటీల అమలులో భాగంగా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,500 కే గ్యాస్ సిలిండర్,ప్రతి ఇంటికి ఉచిత కరెంటు,ఆరోగ్యశ్రీ ద్వారా10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యాన్ని కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని పాతరేసినట్లే,దేశాన్ని పాలిస్తున్న బిజెపి పార్టీని బొంద పెట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మే 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్,నాగర్‌కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, పిసిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ,రాష్ట్ర నాయకురాలు ఇందిరా శోభ,నాయకులు సతీష్ మాదిగ, కేశవరెడ్డి, భగవాన్ రెడ్డి, మోహన్ రెడ్డి, అంజయ్య గుప్త,రవీందర్,గుజ్జల మహేష్, వెంకటేశ్వర్ గౌడ్, వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,శతాబ్ది టౌన్షిప్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు పయ్యావుల రమేష్ యాదవ్, శ్రీశైలం,కాంగ్రెస్ నాయకులు వెంకటయ్య, కృష్ణ, రమేష్, డెవిడ్, రాములు, తడిసిన ప్రదీప్ రెడ్డి, రవికిరణ్ రెడ్డి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కొరిపల్లి శ్రీనివాస్



**ఖమ్మం, (జనం సాక్షి):** సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో టీఎంహెచ్డీ, తెలంగాణ ఎంఆర్పిఎస్ బాధ్యులు శని వారం మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా సీఎంకు బుద్ధుడు విగ్రహాన్ని కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ బహుకరించా రు. మాదిగ సంఘాల ఫ్రంట్ ఆధ్వర్యంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, తెలంగాణ ఎంఆర్‌పిఎస్ సంఘాల సంయుక్త నాయకత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి దండోరా డప్పును బహూకరించి మాదిగల పది డిమాండ్ల పైన వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ, టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటిక రాజు మాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ, మాదిగ సంఘాల ఫ్రంట్ రాష్ట్ర నాయకులు గౌరవ అధ్యక్షులు కందుల సాయినాథ్ మాదిగ , మేళ్లచెరువు కృష్ణ బాబు మాదిగ , రాష్ట్ర అధికార ప్రతినిధి కొట్టే పద్మయ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోయ వెంకటరమణ మాదిగ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్రేటర్ హైదరాబాద్ ఇన్చార్జి జై బాలకృష్ణ, రవిశంకర్, శ్రీనివాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు



### సీఎం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్

**జవహర్ నగర్, ఏప్రిల్ 13:** సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ వజ్రేషయాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి ల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు జవహర్ నగర్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసువచ్చిన ఆరు గ్యారంటీల పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరామని, జవహర్ నగర్ అభివృద్ధి కాంగ్రెస్తోనే సాధ్యమని అన్నారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

### జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం

**పంట దెబ్బతిందని అన్నదాతల ఆందోళన**

**నిజామాబాద్,ఏప్రిల్13(జనం సాక్షి) :** నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచాయి. ఉదయం నుంచి జిల్లా అంతటా వర్షం పడింది. అయితే అకాల వర్షాల వర్షంతో అన్నదాతలు కన్నీరుమున్నీర వుతున్నారు. వరి, మొక్కజొన్న, పొద్దుతిరుగుడు పంటకు నష్టం కలిగిందని వాపోయారు. బాన్సువాడ, బీర్కూరు మండల కేంద్రంలోని మార్కెట్‌లో రైతులు పంటను ఆరబెట్టగా వర్షాని కి పూర్తిగా తడిసిపోయింది. అకాల వర్షాలతో ధాన్యం కొనుగోళ్లు నిలిచిపోయాయి. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్దయింది. దీంతో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఆందో ళ చెందుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగో లు చేసి ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతలను ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

### ఆర్కేపురంలో ప్రచారం నిర్వహించిన గడ్డం సీతా రంజిత్ రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గడ్డం సీతరంజిత్ రెడ్డిఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి మద్దతుగా రామకృష్ణ పురం డివిజన్ లలో గడపగడపకు తిరుగుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని విస్తృత ప్రచారం చేసిన గడ్డం సీతరంజిత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్నా గణేష్ నేత రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్ రావు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డుపల్లి మహేందర్, రమేష్ నేత, యాదయ్య, నందిగామ నరసింహ, లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లయ్య, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజు నాయక్, సురేష్, భాస్కర్ నాయక్, పగడాల శ్రీశైలం,అక్బర్, విజయ్,రఫీ, ప్రేమ్ నాయక్, కిరణ్, హరీ, జాంగిర్,శివ, ఇస్మాయిల్,పింటు, శ్రీకాంత్ రెడ్డి సలీం, శ్రవణ్, శ్రీధర్, శ్రీనాథ్,శ్రీశైలం, లక్ష్మి, రేణుక, సరస్వతి, సుజాత రెడ్డి, శైలజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య కోరల్లో కరీంనగర్ డంపింగ్ యార్డ్

- తక్షణమే డంపింగ్ యార్డ్ దూరంగా తరలించాలి
- ఎస్‌జెడబ్ల్యూహెచ్ఆర్‌సి ప్రతినిధులు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** కరీంనగర్ పట్టణం, ఆటోనగర్ లో గత కొన్ని సంవత్సరాలుగా డంపింగ్ యార్డు అభివృద్ధికి నోచుకోలేదని సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్ అన్నారు. జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు డంపింగ్ యార్డ్ ను జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ డా. జి. హన్మ గౌడ్, తెలంగాణా రాష్ట్ర ఛైర్మెన్ డా.నోముల సంపత్ గౌడ్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... అధికంగా చెత్తను డంప్ చేయటంతో రాత్రి పూట నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగుతున్నాయని, నిత్యం చెత్త నుంచి మంటలు రావటంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించి ప్రజల ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. చెత్తను పునర్వినియోగం చేయాలని లేదంటే డంపింగ్ యార్డును తరలించాలని ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపించి స్థానికుల ఆరోగ్యం కాపాడాలని వారు కోరుతున్నారు. చెత్త కాల్చటంతో పరిసరాల్లో కాలుష్యం పెరుగుతోందని దాని వల్ల ఎంతోమంది ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. చెత్తకు నిప్పు పెట్టడంతో రహదారి మొత్తం పొగతో కమ్ముకుపోయి రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాషాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కరీంనగర్ డంపింగ్ యార్డ్ కాలుష్య కోరల్లో కమ్ముకుపోయి, ప్రజలకు ప్రాణ సంకటంగా మారిందని వారు ఆవేదన వ్యకం చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం చట్ట రీత్యా నేరం అన్నారు. తక్షణమే డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే అధికారులపై మానవ హక్కుల కమీషన్ లో పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర మహిళా విభాగం ఛైర్పర్సన్ రాజేశ్వరి , కరీంనగర్ వైస్ ఛైర్మెన్ వెంకట రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కనీస మద్దతు ధర కల్పించాలి

- తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం
- రైతులను ఇబ్బంది పెట్టవద్దు..టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి
- ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురండి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మల్కాపూర్, బద్దిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది, ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు, ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది, అన్ని సౌకర్యాలు కల్పించారా అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకు న్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సరైన తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఆయా సెంటర్ల ఇన్చార్జులు, మిల్లర్లు ధాన్యాన్ని తక్కువ ధరకు కొనవద్దని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరిగిన తగిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. మల్కాపూర్‌లో కొనుగోలు కేంద్రం వద్ద విశ్రాంతి తీసుకునేందు కు షెడ్డు నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు రైతులు వినతి పత్రం అందజేశారు. ప్యాడీ క్లీనర్, తాగునీటి వసతి, షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిఎం రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దార్ సురేందర్, ఆర్ఐ అరుణ్, పలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 14 ఏప్రిల్ 2024
తెలంగాణ

# పాలేరుకు ఇద్దరు పీఏలు... కొత్త చరవాణి

- రెండు మండలాలకు ఒకరి చొప్పున నియామకం
- పాలేరు నా సొంతిల్లు.. కంటికి రెప్పలా కాపాడుకుంటా..!
- వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో
- సమస్య ఏదైనా నేరుగా నాకే ఫోన్ చేయొచ్చు
- అందుకోసం ప్రత్యేక చరవాణి ఏర్పాటు
- పాలేరు ముఖ్య నాయకుల సమావేశంలో మంత్రి పొంగులేటి



**కూసుమంచి, ఏప్రిల్ 13 (జనంసాక్షి):** “పాలేరు నా సొంతిల్లు... కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నా పైన ఉంది.... ఎంత పని ఒత్తిడి ఉన్నా ఇక నుంచి వారానికోరోజు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాను. మిగిలిన సమయాల్లోనూ అందుబాటులో ఉండేందుకు రెండు మండలాలకు ఒకరి చొప్పున ఇద్దరు పీఏలను నియామకం చేయిస్తా. ఈ ప్రక్రియ వారం రోజుల్లోనే అమలవుతుంది. పాలేరు ప్రజలకోసం ప్రత్యేకంగా కొత్త చరవాణి ద్వారా అందుబాటులో ఉండి ప్రతీ సమస్య పరిష్కారానికి చొరవ చూపుతా” అని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో శనివారం వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత నాయకుల అభి ప్రాయాలను తెలుసుకున్న అనంతరం ఆయన ప్రసంగించారు. ఆ వివరాలు మంత్రి మాటల్లోనే..పాలేరు ప్రజల ఆశీస్సులు... దీవెనలతో ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిని అయిన నేను వారిని అంటిపెట్టుకునే ఉంటా...! మూడు నెలల పాలన హడావిడిగా గడిచిపోయింది. ఎన్నో సమస్యలు పరిష్కరించినప్పటికీ... పరిష్కారానికి నోచుకోనివి ఇంకా ఉన్నాయి. వాటన్నింటిని కూడా పరిష్కరించేందుకు కొత్త ప్రణాళికను రూపొందించాను. ఇక నుంచి పాలేరుకు ప్రత్యేకంగా ఇద్దరు పీఏలను నియమిస్తా. రెండు మండలాలకు ఒక్కరు చొప్పున 24గంటలూ అందుబాటులో ఉంచుతా. రెవెన్యూ, పోలీసు, విద్యుత్, మంచినీరు.. ఇలా సమస్య ఏదైనా అది వెంటనే పరిష్కారం అయ్యేలా వారు మీకు అందుబాటులో ఉంటారు. పాలేరు నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తల కోసమే ప్రత్యేకించి కొత్త చరవాణిని అందుబాటులోకి తీసుకువస్తాను. కేవలం ఆ చరవాణిని మీ కోసమే వినియోగిస్తాను. ఏ సమయంలోనైనా ఆ చరవాణికి మీరు ఫోన్ చేసి నాతో మాట్లాడొచ్చు. నెలలో నాలుగు రోజులు, వారంలో ఒకరోజు పాలేరులో పర్యటించి మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటాను. ఏ నమ్మకంతోనైతే ఇక్కడి ప్రజలు నన్ను గెలిపించుకున్నారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయబోను. అంటూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.

### డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో

# 3723 కేజీల నిషేధిత గంజాయి దహనం

## 9 కోట్ల 31 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిని దహనం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్..



**చర్ల , ఏప్రిల్ 13 (జనంసాక్షి):** జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్లలో నమోదైన 55 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 3,723 కేజిల నిషేధిత గంజాయిని ఈ రోజు హేమచంద్రాపురం గ్రామ శివార్లలోని నిర్మానుష అటవీ ప్రాంతంలో పర్యావరణ కాలుష్య నియంత్రణా నిబంధనలను పాటిస్తూ జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది.దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 9 కోట్ల 31 లక్షల రూపాయలు ఉంటుంది.జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపిఎస్ మరియు సభ్యులైన భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ గార్ల ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని ఈ నిషేధిత గంజాయిని ఈ రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ముందుగా జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పోలీస్ స్టేషన్ల వారీగా కొన్ని భాగాలుగా విభజించిన గంజాయిని హెడ్ క్వార్టర్స్ నందు తూకం వేసి పరిశీలించారు.అనంతరం దహనం కొరకు సిద్ధం చేసిన మొత్తం గంజాయిని దగ్గర్లోని అటవీ ప్రాంతానికి తరలించి తగలబెట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ NDPS యాక్ట్ లోని నియమ నిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని ఈ రోజు దహనం చేయడం జరిగిందని తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి మరియు ఇతర మత్తు పదార్ధాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఇకపై మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్ధాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారితో డిఎస్పీలు రెహమాన్, సతీష్ కుమార్ మరియు డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,సీఐ శ్రీనివాస్,ఆర్ఐలు,సీఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే

# ఉపాధి హామీ పథకం చట్టం రూపొందించబడింది..

## ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి స్పష్టం





కల్లూరు ఏప్రిల్ 13(జనం సాక్షి).

వ్యవసాయ , వ్యవసాయేతర రంగాలలో రోజువారి కూలి పనులపై ఆధారపడి కుటుంబాలు పోషించుకుంటున్న ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో 2005వ సంవత్సరంలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియా గాంధీ సౌజన్యంతో కేంద్రంలోకాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కూలీల జీవనోపాధి కోసం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ప్రవేశపెట్టి సమగ్ర చట్టం రూపొందించడం జరిగిందని సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. శనివారం కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల, పుల్లయ్య బంజర,తదితర గ్రామాలలో చెరువులు ,పంట కాలువ ల్లలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టిన ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకునేందుకు ఆయా గ్రామాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలసి పర్యటించారు. చంద్రుపట్ల గ్రామంలోని పెద్ద చెరువు లోతట్టు చివరి భాగంలో కూలీలు చేపట్టిన పని ప్రదేశాన్ని సందర్శించారు. కూలీలతో కలిసి పలుగు, పారా పట్టి, ఉపాధి పనులు చేపట్టి గంపలో మట్టి నింపి కూలీలతో కలిసి ట్రక్కులో లోడింగ్ చేశారు.కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయిమాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో ఆధునిక యంత్రాల సహాయంతో వ్యవసాయ రంగంలో ఇతర రంగాలలో పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి అన్నారు. దీంతో రోజువారి కూలీలకు పనులు లభించక కుటుంబాలు పోషించుకోలేక అనేక ఆర్థికపరమైన ఇబ్బందులతో ప్రజలు అల్లాడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ నేపథ్యంలో 2005 సంవత్సరంలో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూలీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉపాధి హామీ పథకం ద్వారా కూలి పనులు కల్పించి ఆదుకోవాలని సంకల్పంతో ఉపాధి హామీ పథకంను సమగ్ర చట్టం చేసి అమలు చేయడం జరిగిందన్నారు . కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకాన్ని నీరు కారుస్తూ కూలీల జీవన ప్రమాణాల పైన దెబ్బతీస్తుందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా25 కోట్ల మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో కూలి పనులు చేస్తున్నారని వీరికి 3 లక్షల కోట్ల రూపాయలు చెల్లించాల్సిన అవసరం ఉంది అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రకరకాల సాకులు చూపిస్తూ జాబ్ కార్డులు తొలగిస్తూ, అరకొర ఉపాధి పనులను కూలీలకు కల్పిస్తూ కేవలం 60 వేల కోట్ల రూపాయలతో పనులు కల్పిస్తున్నట్లు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల పెంపు, ఉచిత ఆర్టీసీ ప్రయాణం మహిళలకు, 500 కే గ్యాస్ పంపిణీ, ఉచిత విద్యుత్తు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్లైన్ నమోదు సమయంలో దొర్లిన చిన్న చిన్న పొరపాట్ల వలన విద్యుత్ సబ్సిడీ గ్యాస్ సబ్సిడీ రాని పేదలందరికీ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం అందరికీ సబ్సిడీ వర్తించేలా చర్యలు చేపడతామని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అయిపోయిన తర్వాత మరో రెండు పథకాలు మహిళలకు ప్రతి నెల 2500 , అర్హులైన పేదవారికి ఇందిరమ్మ గృహాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అమలు చేస్తామనితెలిపారు. 2007లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే పేదల ఆరోగ్య సంరక్షణ కోసం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంపు చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని కూలీలు చేపట్టిన పనులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని ఉపాధి హామీ అధికారులను ఆదేశించారు .కూలీల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి సంక్షేమ పథకాలు తదితర సమస్యల పరిష్కారం కోసం , సత్తుపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భ ట్టి విక్రమార్క వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రెవిన్యూ ,గృహ నిర్మాణ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. . త్వరలో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధి హామీ కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలు కూలి గిట్టుబాటు చెల్లించేందుకు చర్యలు చేపడతామని, మహిళలను లక్షాధికారులను చేయాలనే ధ్యేయంతో ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు అందిస్తామని తెలిపారు .పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీఅధిష్టానం ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి గా పోటీ చేసే వ్యక్తిని సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ తో గెలిపించాలి అని కోరారు. నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అమలు చేయనున్న పథకాలను, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి అని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమం కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఉపాధి కూలీలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వంగవీడు లో డెంగ్యూ డేంజర్ బెల్స్..

- గ్రామంలో డెంగ్యూతో ఇప్పటికే ఒకరు మృతి ..
- ప్రతి ఇంటిలో ఒక డెంగ్యూ పేషెంట్..
- గ్రామంలో లోపించిన పారిశుధ్యం, వైద్యుల నిర్లక్ష్యం..
- తూతూ మంత్రంగా వైద్య శిబిరాలు..



**మధిర ఆర్.సి ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మధిర మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో డెంగ్యూ డేంజర్ గా మారింది. గత కొద్ది కాలంగా గ్రామంలోని అనేక మంది డెంగ్యూ వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్నారు. గ్రామంలో డెంగ్యూ వ్యాధి వ్యాప్తి అధికంగా ఉన్నప్పటికీ వైద్య శాఖ అధికారులు మాత్రం తూతూ మంత్రంగా క్యాంపులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. కనీసం ఏఎన్ఎం కూడా వ్యాధికి కారణమైన విషయాలపై గ్రామంలో అవగాహన కల్పించడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఏఎన్ఎం, ఆశాలు కనీసం అందుబాటులో లేకపోవడం ఫోన్ చేసినా కూడా స్పందించకపోవడంతో ప్రజలు విసుకు చెందుతున్నారు. డెంగ్యూ వ్యాధిని కలిగించే దోమలు విపరీతంగా గ్రామంలో ఉన్నాయని దీనికి ముఖ్య కారణం పారిశుధ్యం లోపించడమే కారణమని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. త్రాగునీటి ట్యాంక్ ను శుభ్రపరిచే విధానంలో గ్రామపంచాయతీ సెక్రటరీ మరియు స్పెషల్ ఆఫీసర్ ఏమి చర్యలు తీసుకోవడం లేదని త్రాగునీరు వల్ల ఎక్కువ డెంగ్యూ వ్యాధి గ్రామంలో ప్రబలుతున్నాయని అని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడి సత్వరమే పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడంతో పాటుగా వైద్య సదుపాయాలను గ్రామ ప్రజలకు కల్పించాలని వంగవీటి గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆలస్యం చేసే కొద్ది మరిన్ని డెంగ్యూ వ్యాధి కేసులు వచ్చే ప్రమాదం ఉన్నందున దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### మధిర మున్సిపాలిటీలో

# పడకేసిన పారిశుధ్యం..

## చెత్తతో పేరుకుపోయిన వీధులు, భరించలేని దుర్గంధం

## మూలనబడ్డ చెత్త ఆటోలు, వీధుల్లో కనపడని వైనం



**మధిర ఆర్.సి ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** మధిరలో పలు వార్డుల్లో వీధుల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారం దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విపరీతమైన చెత్త ఉండి తీవ్ర దుర్గంధం వెదజల్లుతుండడంతో ఆ ప్రాంతాల గుండా వెళ్లే ప్రజలు దుర్వాసన ను భరించలేకపోతున్నారు. చెత్త టాక్టర్లు ఎప్పుడు ఏ వీధిలోకి వస్తున్నాయో అర్థం కాక ప్రజలు సతమతమవుతున్నారు. పాలకవర్గం, మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేక మున్సిపాలిటీలో పారిశుధ్యం పడకేసిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలం క్రితం పలు వార్డుల్లో పారిశుధ్యం పడకేసినప్పుడు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వెంటనే స్పందించేవారు. కానీ నేడు ఫిర్యాదులు చేసిన స్పందన లేదు. గత కొంతకాలం క్రితం పలు వీధుల్లో పారిశుధ్య కార్యక్రమం తర్వాత కొంతమంది వ్యక్తులచే క్లియరెన్స్ సంతకాలు తీసుకునేవారు కానీ నేడు అలాంటి చర్యలు లేకపోవడంతో ఏ వీధుల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో అర్థం కావడం లేదు. అంతేగాక అధికారుల ప్రత్యేక పర్యవేక్షణ కూడా లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందాన ఉంది. సరిగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించక పోవడం వల్ల ఆ ప్రాంతాల్లోని గృహవాసులు వారి ఇళ్లలోని చెత్తను ఆ దగ్గర ప్రాంతాల్లో వేయడం వల్ల రోడ్ల వెంట నడిచే వారికి దుర్గంధం వేయడంతో ముక్కులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వీధుల్లో తిరిగే చెత్త ఆటోలు కూడా మూలన పడటంతో ఎక్కడి చెత్త అక్కడ పేర్కొని పోతుంది. ఎక్కడబడితే అక్కడ చెత్తను తగలబెట్టడం వల్ల ఆ ప్రాంతాల్లో వాయు కాలుష్యం ఏర్పడుతుంది దీని వలన ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పాలకు వర్గం మున్సిపల్ అధికారులు కల్పించుకొని పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని ప్రతి వార్డు నుండి ప్రజలు కోరుతున్నారు.

# ఎన్డీఏ పాలనలో ప్రమాదకరస్థాయికి భారతదేశం

- అభద్రతా భావంతోనే బీజేపీ దుశ్చర్యలు
- ఓటమి భయంతోనే ఈడీ, సీబీఐ దాడులు
- సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు




**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్13 (జనంసాక్షి)** గత పదేళ్ల నుంచి అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీఏ కూటమిని గద్దె దించడమే ప్రధాన ఎజెండాగా పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ (ఎం), ఇండియా కూటమి ముందుకెళ్తుందని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు స్పష్టం చేశారు. దేశాన్ని ప్రమాదకరస్థాయికి మోడీ ప్రభుత్వం తీసుకెళ్లిందన్నారు. ఎన్డీఏ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తే భారతదేశ రాజ్య స్వభావమే పూర్తిగా మారిపోతుందన్నారు. ఈ ఎన్నికల్లో ఓ ప్రధాన భూమికను నిర్వహించాలని మార్క్సిస్టు పార్టీ నిర్ణయించిందన్నారు. మోడీ, కార్పొరేట్‌శక్తులు, వారి అనుకూల మీడియా దేశంలో కృత్రిమ వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నం చేస్తున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతో కలిసి రాఘవులు మాట్లాడారు. బీజేపీకి 370, ఎన్డీఏకు 400కు పైగానే సీట్లు వస్తాయని అనుకూల కార్పొరేట్ మీడియా సంస్థలు సర్వేలు చేసినట్లు ప్రచారం చేస్తున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తమ కీర్తి ప్రతిష్టలు పెరిగాయని అంతర్జాతీయ మీడియా సంస్థల ద్వారా బీజేపీ ప్రచారం చేయిస్తుందన్నారు. గోబెల్స్ ప్రచారం తప్ప ఇందులో వాస్తవం లేదన్నారు. ఊదరకొట్టి లేనిది ఉన్నట్టు ప్రచారం చేయిస్తే ఈ దుష్ప్రచారాన్ని నమ్మి ప్రజలు ఓట్లు వేస్తారనే ఆశతో బీజేపీ ఉన్నట్టు కనిపిస్తోందన్నారు. గెలుస్తామని ఇంత గట్టి విశ్వాసం ఉంటే ప్రతిపక్ష రాజకీయ పార్టీల ప్రముఖులు, ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, హేమంత్ సోరైన్ లాంటివారిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. ఎక్కడన్నా ఎవరన్నా బీజేపీకి ప్రమాదకరంగా ఉన్నారంటే ఈడీ వెళ్లి దాడులు చేస్తుందన్నారు. రాజకీయంగా వీరు తమకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ప్రజలు ఓట్లు వేయరనే భయంతోనే బీజేపీ ఎన్నికల ముందు ఈ అరెస్టులు చేయిస్తుందన్నారు. మాట వరసకు అవినీతిపరులనుకున్నా ఎన్నికలయ్యాక అరెస్టు చేయొచ్చు కదా? అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ(ఎం) తరఫున పోటీ చేస్తున్న కేరళ రాష్ట్ర ఆర్థికమంత్రి థామస్ ఐజాక్ మౌలిక సదుపాయాల కల్పన కోసం ఆర్బీఐ అనుమతితో విదేశాల నుంచి రూ.6వేల కోట్ల మసాల బాండ్లు సేకరించి, విక్రయించారని విచారణ నిమిత్తం రావాల్సిందిగా ఈడీ నోటీసులు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఐజాక్ కోర్టుకు వెళ్లడంతో ఎన్నికల తర్వాత విచారణ చేసుకోవచ్చుగా..? అని కోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. పార్టీ ఖాతాల లెక్కలు చెప్పలేదని ఫెనాల్టీల మీద ఫెనాల్టీలు 2014 సంవత్సరం నుంచి వేసి కాంగ్రెస్ రూ.1700 కోట్లు, కేరళలో సీపీఐ(ఎం) పార్టీ గ్రామశాఖ అకౌంట్లో రూ.కోటి ఉంటే వాటిని లెక్కల్లో చూపలేదని ఫెనాల్టీగా రూ.16 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. దీనిపైనా కోర్టు స్టే ఇచ్చిందన్నారు.

**అభద్రతా భావంలో ఎన్డీఏ**

బీజేపీ, ఎన్డీఏ పూర్తి అభద్రతా భావంలో పడిపోయి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతిపక్ష పార్టీల నేతలపై కేసులు పెడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తూ పార్టీ మారేలా బీజేపీ ఒత్తిడి చేస్తుందన్నారు. సీట్లు, ఓట్లు వచ్చేటట్టయితే ఇతర పార్టీల నేతలను మార్పించటం ఎందుకని? ప్రశ్నించారు. బీజేపీ, ఎన్డీఏ ఓ వాషింగ్ మిషన్ అయిపోయిందని, మురికి గుడ్డలు ఎక్కడెక్కడుంటే వాటిని తెచ్చుకుంటుందన్నారు. లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొన్న వైసీపీ ఎంపీ శ్రీనివాసులరెడ్డిని టీడీపీలో చేర్చుకుని ఎన్డీఏ కూటమి తరఫున టిక్కెట్ ఇవ్వడాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. అవినీతిపరులను పోగు చేసి బీజేపీ గెలవాలని చూస్తుందని కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఈ దేశంలో ఎన్నికల బాండ్లు తీసుకోని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అన్నారు. నీతినిజాయితీ గురించి మాట్లాడే బీజేపీ ఎన్నికల బాండ్లు అత్యధికంగా తీసుకుందన్నారు. క్విడ్‌క్రో పద్ధతిలో ఎన్నికల బాండ్లు వస్తున్నాయని, ప్రపంచంలోనే అత్యంత అవినీతికి నిదర్శనం ఈ బాండ్లని సీపీఐ(ఎం) కోర్టులో కేసు వేసిందన్నారు. దానితోనే ఎన్నికల బాండ్లు చెల్లవని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఇన్ని అవినీతికరచర్యలు చేసిన బీజేపీ అవినీతి గురించి మాట్లాడే హక్కు కోల్పోయిందన్నారు. అధికారం, ప్రతిపక్షంలో ఎవరుంటారనేది తమకు ముఖ్యం కాదన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం బతకాలని, దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బ్రిటిష్‌వారి కాలం కంటే ఇప్పుడు భారతదేశంలో అసమానతలు ఎక్కువయ్యాయని ఫ్రాన్స్‌కు చెందిన ఓ సంస్థ తేల్చిందన్నారు. దేశంలో రాజ్యాంగ మౌలిక విలువలను రక్షించుకోవాలని, ప్రజలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని రాఘవులు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ ప్రమాదం ముంచుకొస్తోందని, మతోన్మాద వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్రంలో ఒక్క ఎంపీ స్థానం కూడా గెలవకూడదనే లక్ష్యంతో ముందుకెళు_న్నామన్నారు. కాంగ్రెస్‌ను లౌకిక పార్టీగా అంగీకరిస్తున్నాం తప్ప ఆ పార్టీపై మోజు ఏమీ లేదన్నారు. తెలంగాణలో ఆ విజ్ఞత కాంగ్రెస్‌కు లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బొంతు రాంబాబు, వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వర్లు, చింతలచెర్వు కోటేశ్వరరావు, బుగ్గవీటి సరళ, మాచర్ల భారతి, భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.





## కొత్త ఏఐ ల్యాప్‌టాప్‌లు

### వాటి ప్రత్యేకత ఏంటో తెలుసా..

**జనంసాక్షి:**టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ మనం వాడుతున్న ఎలక్ట్రానిక్ వస్తువుల్లో చాలామార్పులు వస్తున్నాయి. ప్రధానంగా యూత్ ఎక్కువగా వినియోగించే ల్యాప్‌టాప్‌ల సామర్థ్యం పెంచేందుకు కంపెనీలు చాలా మార్గాలు అన్వేషిస్తు న్నాయి. ఇంట్లో, ఆఫీసులో ఎక్కడైనా పనిచేయడం అనివార్యమైంది. దాంతో ఉద్యోగస్థులు, స్టూడెంట్లు ఇలాంటి వాటిపై చాలా ఆసక్తి చూపిస్తున్నారు. వీరి అవసరాలు దృష్టిలో ఉంచుకొని ల్యాప్‌టాప్ తయారీ కంపెనీలు వాటి వేగాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నాయి. అందులో భాగంగా ల్యాప్‌టాప్‌లు మరింత వేగంగా, సమర్థంగా పనిచేయడానికి వాటిలో కృత్రిమ మేధ (ఏఐ) ఫీచర్లనూ జోడిస్తున్నారు. అయితే అలా ఇంప్లిమెంట్ చేస్తున్న ఏఐల వర్క్‌లోడ్ ఒక్కోసారి అధికమై ప్రాసెసర్లపై భారం పడుతుంది. దాన్ని తగ్గించేం దుకు కంపెనీలు కొత్త విధానాన్ని అమలు చేస్తున్నాయి. ల్యాప్‌టాప్‌ల్లో ఏఐ వర్క్‌లోడ్స్ సాఫీగా, అంతరాయం లేకుండా పనిచేయటానికి న్యూరల్ ప్రాసె సింగ్ యూనిట్ (ఎన్‌పీయూ) అమర్చుతున్నారు. సీపీయూ, జీపీయూ తోపాటు ఎన్‌పీయూ సైతం వీటిలో వాడుతున్నారు. దాంతో ఎన్‌పీయూ ఉన్న ల్యాప్‌టాప్‌లు హైబ్రిడ్ వర్క్‌కల్చర్‌కు తగ్గట్టుగా వేగంగా, సమర్థంగా పనిచేస్తాయని తయారీ సంస్థలు చెబుతున్నాయి. తాజాగా ప్రముఖ ల్యాప్‌టాప్ తయారీ సంస్థ హెచ్‌పీ ఎన్‌పీయూ ఫీచర్ ఉన్న ఏఐ ఆధారిత గేమింగ్ ల్యాప్‌టాప్ ఒమెన్ ట్రాన్సెండ్ 14, ఎన్‌వీఎక్స్ 360 14 మోడల్‌ను విడుదల చేసింది. ఇవి వేగంగా, సమర్థంగా పనిచేస్తూ వినియోగదారుల అవసరాలను తీరుస్తాయని హెచ్‌పీ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్, ఎండీ ఇప్సితా దాస్‌గుప్తా చెప్పారు. హెచ్‌పీతోపాటు మరిన్ని కంపెనీలు ఏఐ ఆధారిత ల్యాప్‌టాప్‌లను మార్కెట్‌లో విడుదల చేశాయి. వాటికి సంబంధించిన వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**హెచ్‌పీ ఒమెన్ ట్రాన్సెండ్ 14**
**హెచ్‌పీ ఎన్వీఎక్స్ 360 14**
**ఎంఎస్ఐ ప్రెస్టీజ్ 16 ఏఐ ఈవో బీ1ఎం**
**ఆసుస్ ఆర్ఓజీ జెఫిరస్ ఉ14**
**ఆసుస్ జెన్‌బుక్ 14 ఓలెడ్**



# బోర్నవిటా 'హెల్త్ డ్రింక్స్' కాదు

- దాన్ని ఆ కేటగిరీ నుంచి తొలగించండి
- ఇతర కూల్‌డ్రింక్స్/ బేవరేజెస్‌లను కూడా..
- ఈ కామర్స్ కంపెనీలకు కేంద్రం ఆదేశాలు

**దిల్లీ:** కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ ఇ-కామర్స్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బోర్నవిటా సహా ఇతర కూల్‌డ్రింక్స్/ బేవరేజెస్‌ను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలంది. "పిల్లల హక్కుల పరిరక్షణ చట్టం, 2005 సెక్షన్ 3 కింద ఏర్పాటైన జాతీయ పిల్లల హక్కుల రక్షణ కమిషన్ జరిపిన విచారణలో.. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ చట్టం, 2006లో 'హెల్త్ డ్రింక్' అని దేన్నీ నిర్వచించలేదు అని నిర్ధరణకు వచ్చింది" అని కేంద్రం ఏప్రిల్ 10న జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈక్రమంలో అన్ని ఇ-కామర్స్ కంపెనీలు/ పోర్టళ్లు బోర్నవిటా సహా అన్ని డ్రింక్స్/ బేవరేజెస్‌ను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. బోర్నవిటాలో




అధిక చక్కెర ఉందంటూ ఇన్‌ఫ్లూయెన్సర్ ఒకరు వీడియోను పోస్ట్ చేయడంతో ఈ వ్యవహారం తెరపైకి వచ్చింది. ఇందులోని కొన్ని పదార్థాలు పిల్లలకు హాని కలిగించేలా ఉన్నాయంటూ అతడు పేర్కొన్నాడు. వీడియోను పోస్ట్ చేసిన వ్యక్తికి బోర్నవిటా బ్రాండ్ నడుపుతున్న మాండెలెజ్ ఇండియా అప్పట్లో లీగల్ నోటీసు జారీ చేసింది. దీంతో ఆ వీడియోను ఇన్‌ఫ్లూయెన్సర్ అన్ని ప్లాట్‌ఫారాల నుంచి డిలీట్ చేశారు. ఈ విషయమై తమకు సైతం ఫిర్యాదు అందడంతో కమిషన్ విచారణ జరిపింది. బోర్నవిటాలో అనుమతించిన దాని కంటే అధికంగా చక్కెర స్థాయిలు ఉన్నట్లు గుర్తించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలు మానుకోవాలని మాండలెజ్ ఇండియాకు నోటీసులు కూడా పంపింది. ఈనేపథ్యంలో తాజా ఆదేశాలు వెలువడ్డాయి. డెయిరీ సంబంధిత, మాల్ట్ ఆధారిత డ్రింకులను హెల్త్ డ్రింకులుగా లేబుల్ చేయొద్దంటూ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈనెల మొదట్లోనే ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.




## త్వరలో ఐదు డోర్ల 'గూర్ఖా'..!

**జనంసాక్షి:**ఫోర్స్ మోటార్స్ ప్రతిష్టాత్మకంగా తయారుచేస్తున్న 'గూర్ఖా' 5 డోర్ల వెర్షన్ మోడల్‌ను తర్వలో లాంచ్ చేయబోతున్నట్లు ప్రకటించింది. ఈ మోడల్‌కారు తయారీకు కంపెనీ గత రెండేళ్లుగా పనిచేస్తోందని చెప్పింది. ఈ నెలాఖరు లోగా దీన్ని లాంచ్ చేయనున్నట్లు సమాచారం. ఈమేరకు ఫోర్స్ కంపెనీ సరికొత్త 5 డోర్ వెర్షన్‌తో పాటు, ఇప్పటికే ఉన్న 3 డోర్ వెర్షన్ 'గూర్ఖా'లో కూడా కొన్ని మార్పులు చేయబోతున్నట్లు ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్ట్ చేసింది. 5 డోర్ గూర్ఖా మారుతి జిమ్నీ, మహీంద్రా థార్ వంటి వాటితో పోటీపడుతుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. ఫోర్స్ గూర్ఖా కొత్త 5 డోర్‌మోడల్‌లో 17 అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్ అందులోబాటులో ఉంటున్నట్లు కంపెనీ తెలిపింది. ముందు, వెనుక వచ్చే బంపర్‌ల్లో కూడా మార్పులు చేసినట్లు చెప్పింది. నాలుగు సిలిండర్ల టర్బో డీజిల్ ఇంజిన్‌తో ఇది రాబోతుంది. 90 బీహెచ్‌పీ, 250 ఎన్‌ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో 5 స్పీడ్ గేర్‌బాక్స్ ఉండబోతుందని కంపెనీ చెప్పింది.

## వైమానిక పరిశ్రమకు ఊరట

### తగ్గనున్న నష్టాలు.. ఇక్రా నివేదిక

**జనంసాక్షి:**భారత్ నుంచి విదేశాలకు వెళ్లేవారి తోపాటు డొమెస్టిక్ విమానాల్లో ప్రయాణించేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. 2023-24లో అంతకుముందు ఏడాదితోపోలిస్తే 13 శాతం మేర ప్రయాణికుల రద్దీ పెరిగినట్లు ఇక్రా నివేదిక ద్వారా తెలిసింది. దాంతో 2023-24 ఏడాదిలో విమానాల్లో ప్రయాణించినవారి సంఖ్య 15.4 కోట్లకు చేరినట్లు నివేదికలో తెలిపింది. నివేదికలోని వివరాల ప్రకారం..కరోనాకు ముందు విమానాల్లో ఎంతమంది ప్రయాణించేవారో వారి సంఖ్యను తాజా గణాంకాలు అధిగమించాయి. 2019- 20లో 14.2 కోట్ల మంది డొమెస్టిక్ విమానాల్లో ప్రయాణించారు. కేవలం 2024 మార్చిలోనే దేశీయ విమానాల్లో 1.35 కోట్ల మంది ప్రయాణించారని అంచనా. ఫిబ్రవరిలో ప్రయాణించిన 1.26 కోట్ల మంది కంటే ఈ సంఖ్య 6.9శాతం అధికం. ఏడాదివారీగా చూసినా 4.9 శాతం పెరిగింది .దేశీయ విమానయాన పరిశ్రమకు 2022-23లో నికరంగా రూ.17,000కోట్లు-రూ.17,500 కోట్ల నష్టం వాటిల్లింది. అయితే అది 2023-24, 2024-25లలో రూ.3,000 కోట్లు-రూ.4,000 కోట్లకు పరిమితం కావొచ్చు. ఫిబ్రవరితో ముగిసిన 2023-24 తొలి 11 నెలల్లో దేశీయ విమాన సంస్థల్లో ఇతర దేశాలకు వెళ్లే ప్రయాణికుల రద్దీ 2.7 కోట్లుగా నమోదైంది. 2022-23 ఇదే సమయంతో పోలిస్తే ఇది 25% అధికంగా ఉంది.



### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹65,350 | ₹71,290 |
| చెన్నై | ₹66,150 | ₹72,160 |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹87,000

## టీసీఎస్ ఉద్యోగులకు తీపికబురు

### ఏప్రిల్ 1 నుంచి..

**జనంసాక్షి:**దేశంలో అతిపెద్ద ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఉద్యోగులకు జీతాలు పెంచింది. 4.5 నుంచి 7 శాతం శ్రేణిలో వార్షిక ఇంక్రిమెంట్‌లను ప్రకటించింది. టాప్ పెర్ఫార్మర్‌లకు రెండంకెల పెంపుదల ఉంటుందని చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ తెలిపారు. ఈ వేతనాల పెంపు ఏప్రిల్ 1 నుంచి అమలు కానుందని చెప్పారు."క్యాంపస్ నియామకాలు, పెరిగిన కస్టమర్ విజిట్‌ల ఫలితంగా అట్రిషన్ 12.5 శాతానికి తగ్గింది. ఉద్యోగులు కార్యాలయానికి తిరిగి రావడం మా డెలివరీ సెంటర్‌లలో గొప్ప చైతన్యాన్ని కలిగించింది. మా సహచరుల ఉత్సాహాన్ని పెంచింది" అని టీసీఎస్ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ కొంత మంది పర్ఫార్మర్లకు 12-15 శాతం వరకు జీతాలను పెంచి ప్రమోషన్స్ సైకిల్‌ను ప్రారంభించింది. ఈ పెంపుదల 2023 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఫలితాలను ప్రకటించిన తర్వాత లక్కాడ్ మీడియాతో మాట్లాడుతూ, 2023-24లో కంపెనీ చాలా మంది ఫ్రెషర్‌లను ఆన్‌బోర్డ్ చేసిందని, అయితే, ఇంకా కొంతమందిని చేర్చుకోవాల్సి ఉందని అన్నారు.

# మళ్లీ యుద్ధభయం

- ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి ప్రకటన కలకలం
- దాడి చేస్తుందేమోనన్న అనుమానం
- ఎగుమతులు, దిగుమతులపై తీవ్రప్రభావం



**జనంసాక్షి:**అంతర్జాతీయ అనిశ్చితులు, దేశాల మధ్య భౌగోళిక ఉద్రిక్తతలు ఇటీవలకాలంలో ఎక్కువ అవుతున్నాయి. సిరియాలోని ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో ఇరుదేశాల మధ్య పరిస్థితులు ప్రమాదకరంగా మారాయి. దాంతో రానున్న 48 గంటల్లో ఇజ్రాయెల్‌పై ఇరాన్ ఏ క్షణమైనా దాడికి దిగవచ్చనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో ఇరుదేశాలతో వాణిజ్య సంబంధాలున్న ఇండియన్ కంపెనీలు భారీగానే ప్రభావం చెందాయి. తాజాగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ భయాలు నెలకొన్నాయి. ఇదే జరిగితే ఆ దేశాలతో వాణిజ్యభాగస్వామ్యం ఉన్న మరిన్ని సంస్థలు ప్రభావితం చెందే పరిస్థితులు నెలకొంటాయని నిపుణులు చెబుతున్నారు. భారత్ ఇరాన్‌ను ఎగుమతి చేస్తున్న వాటిలో ప్రధానంగా బాస్మతి రైస్, టీ ఉత్పత్తులు, షుగర్, పండ్లు, మందులు, ఫార్మసీ ఉత్పత్తులు, సాఫ్ట్‌డ్రింక్స్, పప్పులు, బోన్‌లెస్ మాంసం.. వంటివి ఉన్నాయి. ఆ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వాటిలో స్పెషాలిటీ కెమికల్స్ తయారీకి అవసరమయ్యే మిథనాల్, పెట్రోలియం బిట్యూమెన్, ప్రొపేన్, డ్రై డేట్స్, ఆర్గానిక్ కెమికల్స్, ఆల్మండ్, యాపిల్.. వంటివి ఉన్నాయి. ఇరుదేశాల మధ్య యుద్ధం చెలరేగితే మాత్రం భారత్ నుంచి ఇరాన్‌కు ఎగుమతి చేసే వస్తువులపై ప్రభావం ఏర్పడవచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే ఆదేశం నుంచి ముడిసరుకులు దిగుమతులు చేసుకుంటున్న భారత కంపెనీ ఉత్పత్తులపై ప్రభావం పడనుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా ఫార్మా కంపెనీలు, కెమికల్ కంపెనీలపై ఈ యుద్ధ ప్రభావం మరింత పడనుంది. ఇప్పటికే ఫార్మారంగంలోని స్టాక్స్‌లో పెద్దగా ర్యాలీ కనిపించడంలేదు. చాలా కంపెనీలు కొవిడ్ సమయంలో పోస్ట్ చేసిన లాభాలతో పోలిస్తే ప్రస్తుతం విడుదల చేస్తున్న ఫలితాలు మదుపరులను నిరాశపరుస్తున్నాయి. దానికితోడు తాజాగా ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ భయాల నేపథ్యంలో ఈ స్టాక్స్ మరింత ప్రభావానికి గురయ్యే పరిస్థితులు ఏర్ప డవచ్చని అభిప్రాయపడుతున్నారు. ఇండియా 2019- 20 ఆర్థిక సంవత్సరంలో ఇరాన్‌కు 3.38 బిలియన్ డాలర్ల విలువ చేసే వస్తువులను ఎగుమతి చేసేది. దాన్ని క్రమంగా తగ్గించుకుంటూ 2022-23 ఏడాది కిగాను 1.66 బిలియన్ డాలర్లకు తీసుకొచ్చింది. అదే సమయంలో దిగుమతులు 2019-20లో 1.39 బిలియన్ డాలర్లుగా ఉండేవి. దాన్ని 2022-23 నాటికి 0.67 బిలియన్ డాలర్లకు తీసుకొచ్చింది. ఇజ్రాయెల్‌కు ఏటా ఐటీ రంగం ద్వారా 14 శాతం ఆదాయం లభిస్తోంది. ఆ దేశ ఆర్థివ్యవస్థలో ఇది అత్యంత కీలకం. ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో మైక్రోసాఫ్ట్, గూగుల్, ఇంటెల్, విప్రో, టీసీఎస్ సహా 500కు పైగా అంతర్జాతీయ ఐటీ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటిలో మొత్తంగా సుమారు లక్ష మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు ఇతర దేశాలకు చెందిన పలు కీలక ప్రాజెక్టులను ఇజ్రాయెల్‌లోని ఐటీ సంస్థలు చేపడుతున్నాయి. యుద్ధం నేపథ్యంలో కంపెనీ నిర్వహణ సజావుగా జరిగే అవకాశం లేకపోవడంతో ఆయా కంపెనీలు చేపడుతున్న ప్రాజెక్టులను భారత్ సహా యూరప్‌లోని దేశాలకు తరలించాలని నిర్ణయిస్తున్నట్లు తెలిసింది. 1962లో చైనాతో, 1965, 1971 సంవత్సరాల్లో పాకిస్థాన్‌తో యుద్ధ ఏర్పడినపుడు భారత్‌కు ఇజ్రాయెల్ కీలకమైన ఆయుధాలు సమకూర్చింది. ఇజ్రాయెల్ తయారుచేసే అత్యాధునిక తుపాకులు, డ్రోన్లు, క్షిపణులను ఎక్కువగా కొంటున్నది ఇండియానే. ఆ దేశ మొత్తం రక్షణ ఎగుమతుల్లో అధికభాగం భారత్‌కే చేరుతున్నాయి. ఇజ్రాయెల్ వద్ద అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు నిర్వహణపరంగా అపారమైన అనుభవముంది. భారత్ వద్ద అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాలు మెండుగా ఉన్నాయి. 'భారత్‌లో తయారీ' కార్యక్రమానికి ఈ సామర్థ్యాలన్నింటినీ జతచేస్తే అద్భుతాలు సృష్టించవచ్చని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఆ దిశగా భారత్, ఇజ్రాయెల్ రక్షణ సంస్థలు సంయుక్తంగా ఇండియాలో ఆయుధాలను ఉత్పత్తి చేయనున్నట్లు తెలిసింది.

## నేడు బీజేపీ 'సంకల్ప పత్ర్'

వికసిత భారత్ థీమ్‌తో మేనిఫెస్టోను రూపొందించినట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. అభివృద్ధి, దేశ శ్రేయస్సు, యువత, మహిళలు, పేదలు, రైతులే ప్రధాన అజెండాగా దీన్ని తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. సంకల్ప పత్రం కోసం దాదాపు 15 లక్షల సూచనలు రాగా.. ఇందులో 4 లక్షలకు పైగా అభిప్రాయాలను ప్రజలు నమో యాప్ ద్వారా తెలియజేశారు. మేనిఫెస్టో కోసం 15 లక్షల సూచనలు బీజేపీకి వచ్చాయి. వాటిలో 4 లక్షల సూచనలు నమో యాప్ ద్వారా, 11 లక్షల సలహాలు వీడియోల రూపంలో వచ్చాయి. 27 మందితో కూడిన బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కో-ఆర్డినేటర్‌గా, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కో-కోఆర్డినేటర్‌గా ఉన్నారు. వాటన్నంటిని పరిశీలించిన కమిటీ మేనిఫెస్టోను రూపొందించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అన్ని రాష్ట్రాలకు చెందిన కీలక హామీలు మేనిఫెస్టోలో ఉండే అవకాశం ఉంది. అభివృద్ధి భారతం లక్ష్యంగా మహిళలు, యువత, పేదలు, రైతుల అభ్యున్నతికి మేనిఫెస్టో భరోసా ఇవ్వనుంది. సాధించగలిగిన హామీలను మాత్రమే ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం మేనిఫెస్టో ప్రధాన ఉద్దేశంగా చెప్పనుంది. కల్చరల్ నేషనలిజంపై దృష్టిసారిస్తూ 2047 నాటికి అభివృద్ధి భారతం సాధిస్తామనేది మోదీ ప్రధాన గ్యారెంటీగా ఉండనుంది. 'సబ్ కా సాథ్ సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్ సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో సంకల్ప్ పత్ర ఉటుందని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ న్యాయ పత్రం పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది.




## జాతీయం అంతర్జాతీయం

జనంసాక్షి

### బీఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.

# 21న భారత్‌కు మస్క్

### పర్యటనలో స్టార్‌లింక్ ప్రస్తావన..? • త్వరలో అనుమతులు..?



**జనంసాక్షి:**ప్రపంచ ఎలక్ట్రిక్‌కార్ల దిగ్గజ సంస్థ టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21న భారత్‌కు రానున్నారు. ఈ తరుణంలో భారత్‌లో టెస్లా ప్లాంట్ తయారీకి సంబంధించిన అంశాలు చర్చించనున్నట్లు తెలిసింది. దాంతోపాటు ప్రధానితో చర్చలు జరుపనున్నట్లు సమాచారం. అయితే కేవలం టెస్లా అంశమే కాకుండా మస్క్ కీలక ప్రాజెక్ట్ అయిన శాటిలైట్ ఇంటర్‌నెట్ సేవలందించే స్టార్‌లింక్‌ను కూడా ఇండియాలో ప్రవేశపెట్టేలా అధికారులతో చర్చలు జరుపనున్నట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలిసింది. స్టార్‌లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ యూనిట్‌కు సంబంధించి లైసెన్స్ ప్రక్రియ ఇప్పటికే టెలికమ్యూనికేషన్స్ విభాగం(డీఓటీ) పరిశీలనలో ఉంది. ఇటీవల శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల కోసం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ), ట్రయల్ స్పెక్ట్రమ్‌పై పని చేసేందుకు డీఓటీ లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది. స్టార్‌లింక్ లైసెన్స్ కోసం గతంలోనే ఆ సంస్థ గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ సర్వీసెస్ లైసెన్స్(జీఎంపీసీఎస్) కోసం దరఖాస్తు చేసింది. అయితే డేటా స్టోరేజీ, ట్రాన్స్‌ఫర్ విషయంలో సంతృప్తికర సమాధానం ఇవ్వకపోవడంతో లైసెన్స్ రద్దు అయింది. తాము అంతర్జాతీయంగా ఉన్న ప్రమాణాలనే పాటిస్తామని అప్పట్లో స్టార్ లింక్ పేర్కొంది. దాంతో ప్రభుత్వం తమ దరఖాస్తును తిరస్కరించింది. డేటా స్టోరేజీ విషయంలో భారత నియమ నిబంధనలే పాటించాలని ప్రభుత్వం స్టార్ లింక్‌కు స్పష్టం చేసింది. తర్వాత కొన్నిరోజులకు తిరిగి దరఖాస్తు చేసుకుంది. ఈ క్రమంలో స్టార్ లింక్ ఇచ్చిన సమాధానం పట్ల ప్రభుత్వం సంతృప్తి చెందింది. సెక్యూరిటీ చెక్ తర్వాత శాటిలైట్ సర్వీసులకు సంబంధించిన అనుమతులు మంజూరు అవుతాయని తెలిసింది. దేశీయంగా భారతీ ఎయిర్‌టెల్ మద్దతున్న వన్ వెబ్, రిలయన్స్ జియో శాటిలైట్ సర్వీసులకు మాత్రమే ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. స్టార్ లింక్‌కు కూడా అనుమతులు లభిస్తే మూడో సంస్థ అవుతుంది. అదే జరిగితే ఎయిర్‌టెల్, జియోకు ఈ విభాగంలో గట్టి పోటీ ఎదురుకానుంది. మరోవైపు ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ సైతం శాటిలైట్ ఇంటర్నెట్ సేవల కోసం దరఖాస్తు చేసుకుంది. అయితే ఈ ప్రతిపాదనపై డాట్ ఇంకా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. టెస్లా కంపెనీను భారత్‌లో ప్రవేశించేలా చేసేందుకు నిబంధనల్లో మార్పులు తీసుకురావాలని మస్క్ గతంలో ప్రధానితోపాటు ఇతర కేంద్రమంత్రులు, అధికారులతో సమావేశమైన సంగతి తెలిసిందే. ఇటీవల విదేశీ ఈవీ తయారీ కంపెనీలు భారత్‌లో తమ కార్యకలాపాలు సాగించేలా, ఇక్కడ పెట్టుబడిపెట్టేలా కేంద్రం కొత్త ఈవీ పాలసీను రూపొందించింది. ఈ పరిణామాలు చోటుచేసుకున్న కొద్ది రోజులకే ఈవీ తయారీలో టాప్‌స్థాయిలో ఉన్న టెస్లా చీఫ్? మస్క్ భారత్ పర్యటన రాబోతుండడం పరిశ్రమవర్గాల్లో ఆసక్తి కలిగిస్తుంది.

## జనక్ భవన్‌లో శ్రీపాదరావు వర్ధంతి కార్యక్రమం..

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**



స్థానిక జనక్ భవన్‌లో ఆర్‌జీ–1 వైస్ ప్రెసిడెంట్ సదానందం అధ్యక్షతన శ్రీపాదరావు 25 వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ పాల్గొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహరెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ జనరల్ సెక్రెటరీ వంగ లక్ష్మీపతిగౌడ్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు వడేపల్లి దాస్, ఐఎన్‌టీయూసీ సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్, బ్రాంచ్ నాయకులు గుండేటి శ్రీనివాస్, లగిషెట్టి ఆంజనేయులు, మంద రమేష్, అల్లావుద్దీన్, తుంగాని శ్రీనివాస్, రాజయ్య తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరాన్ని సమస్యారహితంగా తీర్చిద్దిదడంలో..
# పారిశుద్ధ పర్యవేక్షకులు సహకరించాలి..

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**



నగరాన్ని సమస్యారహితంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య పర్యవేక్షకులు సహకరించాలని రామగుండం నగరపాలక సంస్థ కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ కోరారు. శనివారం ఉదయం పారిశుధ్య పర్యవేక్షకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్ధవంతంగా పారిశుధ్య నిర్వహణ చేయడంతో పాటు ప్లాస్టిక్ నిషేధం అమలు, కుక్కల బెడద, నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలు, వీధి ధీపాలు, అక్రమ నిర్మాణాలు తదితర సమస్యలు డివిజన్‌లో గుర్తించి సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరింపజేయడంలో పారిశుధ్య పర్యవేక్షకులు ప్రధాన పాత్ర పోషించాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వర్‌రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ నాగభూషణం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, పారిశుధ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు. అనంతరం మల్లికార్జున్ నగర్ లోని పెద్ద కాలువలో కొనసాగుతున్న పూడిక తొలగింపు పనులను, కోదండ రామాలయంలో మట్టి లెవెలింగ్ పనులను కమీషనర్ పరిశీలించారు.

## అంబేడ్కర్ ఆశయాలను యువత ఆదర్శాలుగా తీసుకోవాలి..

**- దళిత పరివర్తన్ సేన జిల్లా అధ్యక్షులు శంకర్..**

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**



డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ ఆచరించిన ఆశయాలను యువత ఆదర్శాలుగా ఎంచుకొని అనుసరించి చైతన్యవంతులుగా నిలవాలని దళిత పరివర్తన సేన కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, దళిత రత్న ఈదునూరిశంకర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని గోదావరిఖని పవర్‌హౌస్‌కాలనీలోని శాఖ గ్రంథాలయం దళిత పరివర్తన్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్‌కు ఘనంగా పూలమాలతో నివాళులర్పించిన అనంతరం ఈదునూరి శంకర్ మాట్లాడుతూ సమాజంలో నేటికీ పెరిగిపోతున్న అసమానతలను అంబేద్కర్ చూపిన బాటలో యువత ముందుండి దళిత ప్రగతిశీల పరివర్తనం తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. గ్రంథ పఠనం ద్వారా క్షరజ్ఞానంతో విజ్ఞానమైన ఆలోచనల ద్వారా ప్రపంచ మేధావిగా అంబేడ్కర్ నిలిచారని, రాజ్యాంగం ద్వారా అనేక హక్కులు కల్పించి, మానవ చాంపియన్ గా నిలిచారని అందుకే అంబేడ్కర్ స్ఫూర్తి వర్ధిల్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఆర్–1 ల్యాబ్ టెక్నీషియన్ లతాసాగర్, నాయకులు అనిల్ కుమార్, శనిగల శ్రీనివాస్, బచ్చల ప్రసాద్, ప్రదీప్‌కుమార్, చరణ్ దీప్, కరణ్, శ్రీలక్ష్మి, సువర్ణ, ఎండి ఉస్మాలతో పాటు గ్రంథాలయాల పాఠకులు పలువురు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు బ్రతికి ఉంటే ముఖ్యమంత్రి అయ్యే వారు..

**ఇప్పుడున్న రాజకీయ నాయకులు శ్రీపాదరావును ఆదర్శంగా తీసుకోవాలి..**

**రామగిరి, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**



రామగిరి మండలం సెంటనరీకాలనీ లో బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు మాట్లాడుతూ శ్రీపాదరావు గారి వర్ధంతి సందర్భంగా ఆయన మరణం తెలంగాణ ప్రజలకు తీరనిలోటని ఆయన రాజకీయ పార్టీలకు అతీతంగా అనేకమైన ముఖ్యమంత్రుల దగ్గర పని చేసిన నాయకుడు గతంలో చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నిదురమల్లి జనార్దన్ రెడ్డి, నందమూరి తారక రామారావు గారు ఇలాంటి నాయకుల దగ్గర కూడా ఒక మంచి పేరు తెచ్చుకున్న నాయకుడు శ్రీ పాదరావు గారు అందరికీ అజాతశత్రువుగా ఉండే అతను ఎవరైనా తప్పు చేస్తే తప్పు అని చెప్పే అతను వీళ్లు నా వాళ్ళు వారు వేరే వాళ్ళు అని ఎప్పుడు చూడలేదు మంథని ప్రాంతం ఒకప్పుడు ఎంతో దారుణంగా ఉండేది మంథని అభివృద్ధి చేయాలనే అతని ఆశ కోరిక ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు శ్రీపాదరావుని ఆదర్శంగా తీసుకొని రాజకీయాలు చేయాలి కానీ ఇప్పుడు మారుతున్న రాజకీయాలు కేవలం కక్ష సాధింపు తప్ప గ్రూపు తగాదాలు తప్ప అవినీతి అరాచకాలు తప్ప ప్రజలకు మంచి చేద్దామని ఆలోచన లేదు శ్రీపాదరావు గారు చనిపోకపోతే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందేది అని అన్నారు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణలో వేరుపడ్డక టిఆర్ఎస్ పార్టీ అవినీతికి పెద్దపీట వేసిందని దోచుకోవడం కే మారింది తప్ప ప్రజల సంక్షేమం పట్టించుకోలేదని అన్నారు..శ్రీ పాదరావు లేని లోటును ఎవరు పూడ్చలేరని అన్నారు..ఆయన బ్రతికి ఉంటే తెలంగాణ ప్రాంతం ఎప్పుడో అభివృద్ధి చెందేది అని అన్నారు ఈ సమావేశంలో తీగల శ్రీధర్ మెరుగు శ్రీకాంత్ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో పర్యటించిన ఎస్టేట్ జీఎం

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 13 (జనంసాక్షి) :**



సింగరేణి సంస్థ ఆర్జీ–2 డివిజన్‌లో శనివారం కొత్తగూడెం నుండి వచ్చిన ఎస్టేట్ జీఎం బండి వెంకటయ్య పర్యటించారు. ఈ డివిజన్‌లో పెద్దంపేట, మంగళపల్లి ఆర్‌అండ్‌ఆర్ తదితర వాటిపై అధికారులతో చర్చించారు. జీఎం ఎస్టేట్స్ కార్పొరేట్‌గా పదవీ బాధ్యతలు స్వీకరిం చి మొదటిసారి ఆర్జిటు ఏరియాకు వచ్చిన సందర్భంగా ఆయనను ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి సూర్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహుకరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం వెంకటేశ్వర్ రావు, ఓసిపి–3 ప్రాజెక్టు అధికారి సుంకరి మధుసూదన్, డీజీఎం (పర్సనల్) జి రాజేంద్రప్రసాద్, డిజీఎం (ఐఈడీ) మురళీకృష్ణ, ఎస్టేట్స్ అధికారులు శ్రీనివాస్, జే. సునీత, ఐటీ మేనేజర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు నాగలి బహుకరణ

**మంథని, (జనంసాక్షి ) :**



పెద్దపల్లి పార్లమెంటరీ ఎన్నికల నేపథ్యంలో మంథని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి, పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు రైతు నాగళ్ళను బహుకరణగా అందజేశారు.



## జీడీకే.1అండ్3 ఇంక్లయిన్ గనుల పరిశీలన..

**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**

డీజీకే.1 అండ్ 3 ఇంక్లయిన్ మొదటి షిఫ్ట్, రిలే–సిలో వై.రఘు రామిరెడ్డి జీఎం(ఈఅండ్ఏం) అండర్ గ్రౌండ్ మైన్స్, రామ మూర్తి –ఏరియా ఇంజనీర్, ఎజెంట్ బాణోతు సైదులు, ఓదెలు గ్రూప్ ఇంజనీరు నం.4 సీమ్‌లోని 4ఎస్/26 డిపిల్లరింగ్ డిస్ట్రిక్ట్ భూగర్భ జిల్లాను తనిఖీ చేసారు. భూగర్భ గనిలో ఎస్‌డిఎల్ యంత్రాలను పరిశీలించారు. యంత్రాల పనితీరు అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట మేనేజర్ రమేష్‌బాబు, పిట్ ఇంజనీర్ పి.శేఖర్, జూనియర్ సర్వే అధికారి ఐ.శ్రీనివాసు తదితరులు ఉన్నారు.

## రామగుండం ఏరియా-1లో క్వార్టర్ కౌన్సెలింగ్..



**గోదావరిఖని, ఏప్రిల్ 13, (జనంసాక్షి) :**

రామగుండం ఏరియా–1లోని శివాజీనగర్, హనుమాన్‌నగర్, గాంధీనగర్‌లలో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో క్వార్టర్స్ అలాట్‌మెంట్ కొరకు కౌన్సెలింగ్ నిర్వహించటం జరిగింది. క్వార్టర్ కౌన్సిలింగ్ రోడ్డు వెడల్పు కిందపోతున్న పలు క్వార్టర్ లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సిలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్‌లను కేటాయించటం జరిగింది. ఇట్టి క్వార్టర్ కౌన్సిలింగ్ లో సెక్టార్–1 క్వార్టర్స్ నివాసులకు క్వార్టర్ లను కేటాయించటం జరిగింది. క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా హౌజ్ అలాట్ మెంట్ కమిటి అధికారుల సమక్షంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో హౌజ్ అలాట్ మెంట్ కమిటి యస్.ఒ.టు జియం రాంమోహన్, పర్సనల్ (ఏజియం) సి.హెచ్.లక్ష్మినారాయణ, ఏ.ఐ.టి.యు.సి జిడికే.2 పిట్ సెక్రటరి పర్లపల్లి రామస్వామి, సీనియర్ పిఒ హనుమంతరావు, పి.ఒఎ వూట్ల దేవాచారి, క్వార్టర్ సెక్షన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీపాదరావు 25వ వర్ధంతి

**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**

పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ఆదేశాల మేరకు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశమాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు 25వ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఏలువాక రాజయ్య సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా పనిచేసి అజాత శత్రువుగా పేరుపొందారు అంతేకాకుండా దేశంలోనే ఒక ఉన్నతమైన స్పీకర్ గా పనిచేసిన ఘనత ఆయనకే దక్కింది మంథని నియోజకవర్గంలో మారుమూల గ్రామాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ఆయనకే దక్కింది అంతేకాకుండా బస్సు డిపో ను ఏర్పాటు చేసి ప్రజలకు సేవ అందించారు అలాగే శ్రీపాద రావు ఆశయ సాధనాలకు ముందుకు తీసుకుపోతూ ఇప్పుడు వారి తనయుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలంగాణలో ఒక మంచి పరిపాలనలో ఆయన వంతు కృషి చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు అలాగే ప్రతి కాంగ్రెస్ కార్యకర్త శ్రీపాద రావు ఆశయ సాధనాలను ముందుకు తీసుకుపోయి కాంగ్రెస్ పార్టీ బలపటానికి కృషి చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్ ,తూముల సుభాష్ రావు పుష్పకళా శ్రీమాన్ ప్ కిసాన్ సర్ మండల అధ్యక్షులు కుమార్ యాదవ్ పట్టణకాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్ కాంగ్రెస్ నాయకులు వేముల రాజు బొడ్డుపల్లి శ్రీనివాస్ విజయేందర్ రెడ్డి పూజారి మహేందర్ ఫసి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుతల రామాయణ కార్యక్రమానికి హాజరైన "నల్ల మనోహర్ రెడ్డి..

**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం ఆశన్నపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న చిరుతల రామాయణ కార్యక్రమాలకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు హాజరై రామాయణ హితీయాసాన్ని ప్రజలకు వివరించి చెప్పిన నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి వారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా దివంగత మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు వర్ధంతి వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :**



మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 25వ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం తో పాటు నగరంలోని శ్రీపాద విగ్రహం వద్ద ఘనంగా జరిగినాయి. మొదట జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీపాదరావు చిత్రపటానికి నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద గల శ్రీపాద విగ్రహానికి నరేందర్రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్ లతో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... శ్రీపాద రావు 25వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులం నివాళులు అర్పిస్తున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసనసభ స్పీకర్గా ,ఐదుసార్లు శాసనసభ్యులుగా, అజాతశత్రువుగా అందరి మన్ననలను పొంది, రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఏనలేని కృషి చేసిన వ్యక్తి అని తండ్రి ఆశయాలను తనయుడైన దుద్దిల్ల శ్రీధర్ బాబు నెరవేరుస్తూ, వారి అడుగుజాడల్లో నడుస్తూ, అభివృద్ధి విషయంలో ఒక మంథని ప్రాంతానికే పరిమితం కాకుండా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశాడని, ప్రజా సమస్యల మీద అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలను పొందుతున్న శ్రీధర్ బాబు పలు పదవులను చేపట్టి తండ్రికి తగ్గ తనయుడిగా నిలిచినారని, శ్రీపాద రావు ని ఆదర్శంగా తీసుకొని మనస్ఫూర్తిగా నివాళులు అర్పిస్తూ, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తామని అన్నారు. మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా ఉన్న శ్రీపాద రావు ఈ రాష్ట్రానికి ఎనలేని సేవలు చేశారని స్నేహశీలి, మృదుభాషి గా పేరున్న శ్రీపాద రావు తనయుడు శ్రీధర్ బాబు రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తు, వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు వెన్న రాజ మల్లయ్య, బొబ్బిలి విక్టర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, నిహాల్ హైమద్, కామ్రెడ్డి రాంరెడ్డి, దన్నా సింగ్, కమరుద్దీన్, కుర్ర పోచయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ బారి, దండి రవీందర్, నెల్లి నరేష్, దీకొండ శేఖర్, పోరండ్ల రమేష్, గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, సలీముద్దీన్, రోళ్ల సతీష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, మెతుకు కాంతయ్య, కొట్టే ప్రభాకర్, జనగామ సతీష్ రావు, లైక్, మాదాసు శ్రీనివాస్, షహిన్షా, ఎజ్రా, మాలోతు మహాలక్ష్మి, హస్త పురం తిరుమల, జ్యోతి రెడ్డి, ఉరడి లత తదితరులు పాల్గొన్నారు.




## బిపి మండల్ సిఫార్సులు అమలు చేయాలి

**- జికెఎస్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్**

**- పెద్దపల్లిలో జికెఎస్‌ఎస్ ఆవిర్భావ వేడుకలు**



**పెద్దపల్లి, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :**

ప్రభుత్వానికి, గొర్రె కాపరులకు మధ్య వారధిలా బిపి మండల్ సిఫార్సుల అమలు కోసమే గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఆవిర్భవించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. గొత్తెల కాపరుల సంక్షేమ సంఘం 4వ ఆవిర్భావ దినోత్సవం, బిపి మండల్ 42వ వర్ధంతిని పెద్దపల్లి జిల్లా కేంద్రం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గొత్తెల కాపరుల సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వేల్పుల నాగరాజు యాదవ్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మారం తిరుపతి యాదవ్ హాజరై జెండా ఆవిష్కరణ చేశారు. బిపి మండల్ 42వ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్‌తో కలిసి మండల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గొర్రెల కాపరులకు సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెగ్యులేటర్ మార్కెట్ ఆవశ్యకతపై వివరించామన్నారు. రెగ్యులేటర్ మార్కెట్ తో గొర్ల కాపరులు, మాంస వినియోగదారులు తూకం పద్ధతిలో గొర్రెలను, మేకలను కొనుక్కునే అవకాశం దొరుకుతుందని తద్వారా రైతులకు, వినియోగదారులకు సరైన న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ మార్కెట్లను ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల అనుసంధానంతో నిర్వహించినట్లయితే సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతమవుతాయని ముఖ్యమంత్రికి వివరిస్తూ లేఖ రాయడం జరిగిందని అన్నారు. రెగ్యులేటరీ మార్కెట్ ఏర్పాటు కోసం నిరంతరం పోరాటం చేస్తామని, సంఘాల ఆర్థిక బలోపేతం కోసమే జికెఎస్ఎస్ పనిచేస్తుందని, బిపి మండల్ సిఫార్సుల అమలు కోసం పోరాటం చేఇస్తామని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ మాట్లాడుతూ బిపి మండల్ సిఫారసులు అమలయితే దేశంలో బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, ప్రజా ప్రతినిధులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పుల నాగరాజు యాదవ్, మేకల నరసయ్య యాదవ్, అట్ల సాగర్ యాదవ్, ఆవుల రాజేష్, బత్తిని లక్ష్మణ్, తమ్మనవేని అంజి, కొమ్మ లచ్చయ్య, మల్లెత్తుల ఐలయ్య, కాల్వ కొమురయ్య, గంగనేని రఘు, కొమ్మ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తా

**- స్థానికుడినైన నాగెలుపుకు సహకరించాలి - ప్రొఫెసర్ డా. నతానియేలు**

**పెద్దపల్లి,ఏప్రిల్ 13(జనంసాక్షి) :**

స్థానికుడినైన నాగెలుపుకు ప్రజలు సహకరించాలని పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రొఫెసర్ డా. నతానియేలు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుండి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని తెలిపారు. ఇప్పటివరకు స్థానికేతరులు పెద్దపల్లి ఎంపీలుగా గెలిచారని, నియోజకవర్గంపై పూర్తి స్థాయిలో అవగాహన, పట్టు లేకపోవడంతో అభివృద్ధి జరగలేదన్నారు. పాలిటెక్నిక్, మైనింగ్, పిజి కళాశాలలు, విశ్వ విద్యాలయం లేవని ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక నాయకత్వం ఎంపీగా గెలవక పోవడమే ఇందుకు కారణమన్నారు. పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన తాను స్థానికుడనని ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే విధ్య, వైద్యం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగు పరిస్తానని హామీ ఇచ్చారు. సమావేశంలో కర్రె మహేందర్ రెడ్డి, జంగ మహేందర్ రెడ్డి, పల్లెల్ల వీరస్వామి, దొడ్డె బాపు పాల్గొన్నారు.

### టీ20 ప్రపంచకప్ వికెట్ కీపర్ రేసులో

## పంత్, శాంసన్, రాహుల్, ఇషాన్

ఐపీఎల్ ముగిసిన వారం రోజులకే ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. కాబట్టి పొట్టి ప్రపంచకప్ లో సత్తా చాటేందుకు ఐపీఎల్ ఒక చక్కటి వేదిక. పైగా ఇక్కడ ఎంత మెరుగ్గా రాణిస్తే ప్రపంచకప్‌కు ఎంపికయ్యే అవకాశాలు అంత ఎక్కువగా ఉంటాయి. ముంబైతో జరిగిన మ్యాచ్‌లో దినేష్ కార్తీక్‌ను ఆటపట్టించడం ద్వారా రోహిత్ శర్మ కూడా ఈ విషయాన్ని సూచించాడు. అప్పటి నుంచి వికెట్‌కీపర్‌ల విషయంలో చర్చలు మొదలయ్యాయి. టీమిండియా తరఫున ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, జితేష్ శర్మలు వికెట్ కీపర్ ఎంపికలుగా అందుబాటులో ఉన్నారు. ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ బ్యాటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్, ఐపిఎల్‌ను విశ్లేషిస్తూ, ప్రస్తుతం ప్రపంచ కప్ రేసులో ఏ వికెట్ కీపర్ ముందంజలో ఉన్నాడో చెప్పాడు. కాగా క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం, జట్టులో వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ స్థానం దాదాపు ఖాయమైంది. రాబోయే ఐపీఎల్‌లో మ్యాఉల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే పంత్ టీ20 ప్రపంచకప్ ఆడడం ఖాయం. ఇప్పుడు ఇదే విషయంపై ఆడమ్ గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ.. పంత్‌ను ప్రపంచకప్ జట్టులో చూడాలని కోరుకుంటున్నానన్నాడు. పంత్‌తో పాటు సంజూ శాంసన్‌ను జట్టులో కొనసాగించడంపై కూడా మాట్లాడాడు గిల్ క్రిస్ట్.రిషబ్ పంత్ ఇప్పటివరకు 5 మ్యాచ్‌లలో 153 పరుగులు చేసాడు. ఇందులో 2 అర్ధసెంచరీలు కూడా ఉన్నాయి. అతని స్ట్రైక్ రేట్ (154) కూడా అద్భుతంగా ఉంది. ఘోరమైన ప్రమాదం నుండి తిరిగి వచ్చిన తర్వాత అతను చేసిన బ్యాటింగ్ మరియు కీపింగ్ కారణంగా పంత్‌కు చాలా మద్దతు లభిస్తోంది. ఇది కాకుండా, గాయానికి ముందు పంత్ ఆడిన కొన్ని మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ప్రపంచకప్ రేసులో అతనిని ముందు వరుసలో నిలబెట్టాయి. పంత్ తర్వాతి ప్లేసులో సంజూ శాంసన్ ఉన్నాడు. అతను 5 %ఖూ% మ్యాచ్‌లలో 82 సగటు, 157 స్ట్రైక్ రేట్‌తో 246 పరుగులు చేశాడు. క్రమశిక్షణ విషయంతో వివాదాల్లోకి వచ్చిన ఇషాన్ కిషన్ కూడా రేసులో ఉన్నాడు. అయితే ఇప్పటివరకు అతను 5 మ్యాచ్‌లలో 32 సగటుతో 161 పరుగులు చేశాడు. అయితే ఇషాన్ 183 స్ట్రైక్ రేట్‌తో ఆడుతుండడం ప్లస్ పాయింట్. ఇటీవల అతడిని ప్రపంచకప్ జట్టు ఎంపిక గురించి అడిగారు. ప్రస్తుతం ఎంపిక గురించి ఆలోచించడం లేదని కిషన్ చెప్పాడు. నా ఆటను ఆస్వాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు. ప్రదర్శన పరంగా కేఎల్ రాహుల్ చివరి స్థానంలో నిలిచాడు. లక్నో సూపర్ జెయింట్‌కు కెప్టెన్‌గా ఉన్న సమయంలో రాహుల్ 4 మ్యాచ్‌ల్లో 126 పరుగులు చేశాడు. సగటు 31.50 స్ట్రైక్ రేట్ 128. ప్రదర్శన పరంగా రాహుల్ చాలా వెనుకబడి ఉన్నాడు. కానీ అతనికి ప్రపంచకప్ వంటి పెద్ద ఈవెంట్లలో ఆడిన అనుభవం ఉంది.



## 9 బంతుల్లోనే మ్యాచ్ మలుపు తిప్పేశాడు

గాయం నుంచి కోలుకుని తిరిగి బరిలోకి దిగడం, అద్భుత ప్రదర్శన కనబరచడం.. ఏ ప్లేయర్‌కు అంత ఈజీ కాదు. కానీ ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్ కుల్దీప్ యాదవ్ చాలా సింపుల్‌గా తన రీ-ఎంట్రీను గ్రాండ్ స్టైల్‌లో చూపించాడు. గాయంతో రెండు మ్యాచ్‌లకు దూరమైన కుల్దీప్.. శుక్రవారం లక్నోతో మ్యాచ్ అదిరిపోయే రీ-ఎంట్రీ ఇచ్చాడు. లక్నో సూపర్‌జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఒంటిచేత్తో తన జట్టుకు విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు. తన స్పిన్ మాయాజాలంతో తొలి ఓవర్‌లోనే లక్నో జట్టులోని కీలకమైన ఇద్దరు బ్యాటర్లను పెవిలియన్‌కు పంపాడు. వరుస బంతుల్లో ఆ జట్టు బ్యాటర్లు మార్కస్ స్టోయినిస్, నికోలస్ పూరన్‌ను అవుట్ చేశాడు. 8వ ఓవర్‌లో కుల్దీప్ యాదవ్ ధాటికి లక్నో జట్టు విలవిలలాడిపోయింది. ఈ ఓవర్ మూడో బంతికి మార్కస్ స్టోయినిస్‌ను ట్రాప్ చేసిన కుల్దీప్.. ఆ వెంటనే నికోలస్ పూరన్‌ను ఫస్ట్ బంతికే బౌల్డ్ చేశాడు. పూరన్‌ను గోల్డ్ డకౌట్ చేసిన గూగ్లీకి క్రికెట్ ఫ్యాన్స్ ఫిదా అయ్యారు. పూరన్, స్టోయినిస్‌లతోనే కుల్దీప్ ఆగలేదు.. ఆ తర్వాతి ఓవర్‌లో లక్నో కెప్టెన్ కేఎల్ రాహుల్ వికెట్ కూడా పడగొట్టాడు. కుల్దీప్ వేసిన వేగవంతమైన బంతిని కట్ చేసేందుకు రాహుల్ ప్రయత్నించగా, బంతి బ్యాట్ ఎడ్జ్‌కు తగిలి కీపర్ పంత్ చేతికి క్యాచ్ అవుట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలోనే కుల్దీప్ కేవలం 9 బంతుల్లో 3 వికెట్లు తీసి మ్యాచ్ మలుపు తిప్పాడు. కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌కు ఢిల్లీ.. టోర్నమెంట్‌లో తన రెండో విజయం అందుకుంది.



## టీమిండియాకు మరో పరాభవం

భారత పురుషుల హాకీ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. ఆస్ట్రేలియా పర్యటనలో నాలుగు మ్యాచుల్లోనూ ఓడిన టీమిండియా ఆఖరి పోరులోనూ చేతులెత్తేసింది. దాంతో, ఆతిథ్య ఆస్ట్రేలియా 5-0తో టెస్ట్ సిరీస్ కైవసం చేసుకుంది. శనివారం జరిగిన చివరి మ్యాచ్‌లోనూ జోరు చూపించిన ఆసీస్ 3-2తో గెలుపొందింది. హర్మన్‌ప్రీత్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు తొలి గోల్ కొట్టినా.. ఆ తర్వాత ఆస్ట్రేలియన్లు తమ సత్తా చూపించారు. దాంతో, ఓదార్పు విజయంతో సిరీస్‌ను ముగించాలనుకున్న టీమిండియా కల చెదిరింది. ఆట మొదలైన నాలుగో నిమిషంలోనే భారత్ ఖాతా తెరిచింది. రాజ్ కుమార్ పాల్ సాధించిన పెనాల్టీ కార్నర్‌ను హర్మన్‌ప్రీత్ గోల్‌గా మలిచాడు. అయితే.. ఆ తర్వాత ఆస్ట్రేలియ ఆటగాళ్లు భారత గోల్‌పోస్ట్‌పై దండెత్తారు. రెండో అర్ధ భాగంలో ఏకంగా మూడు గోల్స్‌తో టీమిండియా గెలుపు ఆశలపై నీళ్లు చల్లారు. 53వ నిమిషంలో బాబీ సింగ్ దామి గోల్ చేసినా అప్పటికే మ్యాచ్ ఫలితం తేలిపోయింది. దాంతో, భారత జట్టు 0-5తో సిరీస్ కోల్పోయింది.

## బ్రాడ్, స్మిత్‌లకు నోరూరింది

### సాబుదానా వడ, వడా పావ్ రుచి చూశారిలా..!



ఐపీఎల్ 17వ సీజన్‌లో ఉత్కంఠ పోరాటాలు, స్టార్ ఆటగాళ్ల బ్యాటింగ్ విన్యాసాలు అభిమానులను అలరిస్తున్నాయి. ఇక ఒక్కో మ్యాచ్‌లో ఇరగదీసిన క్రికెటర్ల ఆటను వర్ణించేందుకు కామెంటేటర్లకు మాటలు చాలడం లేదు. మ్యాచ్ సమయంలో కామెంటరీ బాక్స్‌లో నోటికి పని చెప్పే స్టువార్ట్ బ్రాడ్, స్టీవ్ స్మిత్‌లు భారతీయ ఆతిథ్యాన్ని ఎంజాయ్ చేస్తున్నారు. స్టార్ స్పోర్ట్స్ కామెంటరీ ప్యానెల్‌లో సభ్యులైన ఈ ఇద్దరూ తాజాగా మహరాష్ట్ర వంటకాలను రుచి చూశారు. స్టార్ స్పోర్ట్స్ సోషల్ మీడియా సెల్ సభ్యులతో కలిసి బ్రాడ్, స్మిత్‌లు ముంబైలోని ఒక రెస్టారెంట్‌కు వెళ్లారు. స్థానికంగా ఫేమస్ అయిన సాబుదానా వడ, వడా పావ్, మిసల్ పావ్‌లను తిన్నారు. సాబుదానా వడలో పచ్చి మిర్చి ఘాటుకు నోరు మండిపోయిందని బ్రాడ్, స్టీవ్ స్మిత్‌లు చెప్పారు. ఆ తర్వాత ఇద్దరూ మహారాష్ట్ర ప్రత్యేక పానీయం పీయుష్‌ను టేస్ట్ చేశారు. స్మిత్, బ్రాడ్ చిరుతిండి తింటున్న వీడియోను స్టార్ స్పోర్ట్స్ ఎక్స్ ఖాతాలో పెట్టింది. దానికి.. 'డే అవుట్‌లో భాగంగా స్టీవ్ స్మిత్, స్టువార్ట్ బ్రాడ్‌లు మహారాష్ట్ర వంటకాలను రుచి చూశారు' అని క్యాప్షన్ రాసుకొచ్చింది. ప్రస్తుతం ఆ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

నిరుడు స్వదేశంలో యాషెస్ సిరీస్ అనంతరం బ్రాడ్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. కెరీర్‌లో అత్యధిక వికెట్లు తీసిన రెండో ఇంగ్లండ్ బౌలర్‌గా చరిత్రకెక్కిన బ్రాడ్ ప్రస్తుతం కామెంటేటర్‌గా రాణిస్తున్నాడు. ఇక స్మిత్ విషయానికొస్తే.. ఆస్ట్రేలియా తరఫున టెస్టులు, వన్డేలు ఆడుతున్నాడు. కానీ, ఐపీఎల్ 17వ సీజన్‌కు మాత్రం దూరంగా ఉన్నాడు. దాంతో, ఈ ఇద్దరితో స్టార్ స్పోర్ట్స్ టీవీ ఛానెల్ ఐపీఎల్ 17వ సీజన్ కామెంటరీ కోసం ఒప్పందం చేసుకుంది.



## ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు

### చరిత్ర సృష్టించిన నేపాల్ హిట్టర్

టీ20ల్లో మరో సంచనలం నమోదైంది. పొట్టి ఫార్మాట్‌లో 9 బంతుల్లోనే యాభై కొట్టిన నేపాల్ చిచ్చరపిడుగు దీపేంద్ర సింగ్ ఐరీ మరోసారి చరిత్ర సృష్టించాడు. ఊచకోతకు కేరాఫ్ అయిన దీపేంద్ర ఈసారి ఏకంగా ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు కొట్టాడు. ఈ ఫీట్ సాధించిన మూడో ఆటగాడిగా చరిత్రపుటల్లో నిలిచాడు. దీపేంద్ర కంటే ముందు టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్, వెస్టిండీస్ విధ్వసంక క్రికెటర్ కీరన్ పోలార్డ్‌లు పొట్టి క్రికెట్‌లో ఈ ఘనత సాధించారు. ఏసీసీ ప్రీమియర్ కప్‌లో భాగంగా ఖతార్‌పై దీపేంద్ర విశ్వరూపం ప్రదర్శించాడు. కమ్రాన్ ఖాన్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్‌లో ఒక్క బంతినీ వదలకుండా స్టాండ్స్‌లోకి పంపాడు. అతడి ధాటికి కమ్రాన్ ఆ ఓవర్‌లో 36 పరుగులు సమర్పించుకున్నాడు. 9 బంతుల్లోనే అర్ధ శతకం గతంలో దీపేంద్ర టీ20ల్లో వేగవంతమైన హాఫ్ సెంచరీతో వార్తల్లో నిలిచాడు. ఈ విధ్వంసక ఆటగాడు మంగోలియాపై కేవలం 9 బంతుల్లోనే అర్ధ శతకం బాదాడు. యువరాజ్ సింగ్ 12 బంతుల్లోనే 50 కొట్టిన రికార్డు బద్దలైంది.




## లక్నో సూపర్ జెయింట్స్ కొత్త జెర్సీ రివీల్

లక్నో సూపర్ జెయింట్స్ కొత్త జెర్సీని రివీల్ చేసింది. నేడు కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరగనున్న మ్యాచ్‌లో ఆ జట్టు ఆటగాళ్లు ఈ మెరూన్ రంగు జెర్సీలో కనిపించనున్నారు. కోల్‌కతాలోని ప్రముఖ ఫుట్ బాల్ క్లబ్ మోహన్ బగాన్‌కు గౌరవార్థంగా లక్నో ఆటగాళ్లు ఈ స్పెషల్ జెర్సీ వేసుకోనున్నారు. మోహన్ బగాన్ క్లబ్ యజమాని సంజీవ్ గోయెంకా.. ఐపీఎల్ ఫ్రాంచైజీ లక్నోకు యజమానిగా ఉన్నారు. కేకేఆర్‌ను ఎదుర్కొనేందుకు ఫ్రాంచైజీ మరోసారి మెరూన్ మరియు గ్రీన్ జెర్సీలో రంగంలోకి దిగేందుకు సిద్ధమైంది. ఇంతకు ముందు.. గత సీజన్‌లో కోల్‌కతాతో లక్నో తలపడినప్పుడు కూడా జెర్సీని మార్చారు. ఇక ఈ ప్రత్యేక జెర్సీ పాన్ పసంద్ చాక్లెట్‌లా ఉందంటూ క్రికెట్ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.





## నలంద స్కూల్‌ను సందర్శించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం, ఏప్రిల్ 13,(జనం సాక్షి):** ఖమ్మం నగరంలోని యుపీహెచ్ కాలనీలో ఉన్న నలంద స్కూల్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సందర్శించారు. మంత్రి తుమ్మలకు స్కూల్ కరస్పాండెంట్ కుడారపు సూరిబాబు-ఉషా మాధురి, దంపతులు, కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తన గెలుపులో తన వంతు పాత్ర పోషించినందుకు సూరిబాబును అభినందించారు. ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరో సా ఇచ్చారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దారని ఆకాంక్షించారు. అనంతరం నలంద స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార విందులో అల్పాహారం సేవించారు. కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట ఫేమా కన్వీనర్, ప్రముఖ విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, కార్పొరేటర్లు దుద్దుకూరి వెంకటేశ్వర్లు, మలీదు జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పాఠశాల యాజమాన్య సభ్యులు అశోక్ రెడ్డి, శశిధర్ రెడ్డి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖాకీ కో న్యాయం.. కామన్ మ్యాన్‌కు మరో న్యాయమా?



సామాన్య ప్రజలు బారికేడ్ల బయటనే నిలిపి ఉంచిన వాహనాలు



బారికేడ్లను దాటి ట్యాంక్ బండ్ పరిసరాల్లోకి చొరబడి నిలిపిన ఒక ఖాకీ వాహనం

- మంత్రి ఇలాఖాలో ఖాకీలకు ప్రత్యేక అనుమతి ..?
- తీరు మార్చుకొని ఖాకీలు ..?

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి):** అతను వివాదాలకు కేరాఫ్ గా నిలిచిన ఖాకీ. బిఆర్ఎస్ తో అంటకాగి కాంగ్రెస్ శ్రేణుల పై అనేక అక్రమ కేసులు పెట్టిన ఘన చరిత్రను మూట కట్టుకున్నాడు. ఖమ్మం లకారం ట్యాంక్ బండులో అందరికి ఓ న్యాయం ఖాకీలకు మరో న్యాయం దర్శనమిస్తుంది. ఖాకీలంటే సామాన్య ప్రజానీకానికి అమితమైన గౌరవం ఉంటుంది. ఖాకీ యూనిఫార్మ్ ను చూసి ఇచ్చే గౌరవం తప్పా మరొకటి కాదనేది అక్షరసత్యం. ట్యాంక్ బండ్ లో అందరి వాహనాలు బయటనే పార్కింగ్ చేయాలనే నిబంధన ఉంది. బారికేడ్లు అడ్డుగా పెట్టి వావానాలు లోనికి రాకుండా బారికేడ్ల మీద అని రాసి కూడా ఉంటుంది. ఎవరి వాహనాలైన బయటనే నిలుపుతారు. అందరికి ఒక న్యాయం నర్తించే చోట ఓ ఖాకీ కారుకు మాత్రం ప్రత్యేక అనుమతి లభించింది. బారికేడ్లను దాటుకొని అతని కొత్త కారుకు ప్రత్యేకంగా ప్రదేశాన్ని కేటాయించారు. దాంతో ట్యాంకు బండు కు వచ్చిన సామాన్య ప్రజలు కనీసం సైకిల్ ని బారికేడ్లు దాటి రానివ్వని ట్యాంక్ బండ్ నిర్వాహకులు పెద్ద కారుని ఎలా అనుమతించారని ప్రశ్నిస్తున్నారు. ఎప్పటి లాగే అక్కడి సిబ్బంది అడ్డుకొని ఉంటారు కాని ఆ ఖాకీనే తన దర్జాను వెలగపెట్టి ఉంటాడని సామాన్య ప్రజలు భావిస్తున్నారు. మంత్రి తుమ్మల సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టి , సామాన్య ప్రజలకు అభ్యంతరం కలిగించే అంశాల జోలికి వెళ్లనివ్వరు. అలాంటి మంత్రి పాలిస్తున్న చోట ఇలాంటి ప్రత్యేక అనుమతులకు చోటు ఏలా అనేది అర్థం కాని ప్రశ్న.

## కోరిక ఉన్నా చదవలేక పోయా

- డిగ్రీ డిస్ కంటిన్యూ చేశా...
- నామ నాగేశ్వరరావు పాత స్మృతులు



**ముదిగొండ, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** తనకు బాగా చదువుకోవాలని కోరిక ఉన్నా చదవలేక పోయానని ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆవేదనగా చెప్పారు. అందుకే తాను చదువుకోలేక పోయినా, ఇప్పటి తరం పిల్లలు ఆర్థిక సమస్యల వల్ల వారి చదువు ఆగిపోవద్దనే ఉన్నతాశయంతో తాను ఎందరో విద్యార్థుల చదువుకు తాను ఆర్థిక సహాయం అందిస్తున్నానని నామ పేర్కొన్నారు. శనివారం మధిర నియోజకవర్గం పరిధిలోని ముదిగొండ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో నామ పాల్గొని ప్రసంగించారు. నామ పార్లమెంటు గ్రంథాలయం ఛైర్మన్ గా దాన్ని బాగా తీర్చిదిద్దారని, దేశంలోని అన్ని రాష్ట్రాల సంస్కృతులతో కూడిన పుస్తకాలను రప్పించి పార్లమెంటు లైబ్రరీలో అందుబాటులో ఉంచారని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు. తాము నామ ఆహ్వానం మేర ఢిల్లీ వెళ్లి నామ పార్లమెంటు లైబ్రరీని అభివృద్ధి చేసిన వైనాన్ని తాము స్వయంగా చూశామని బీఆర్ఎస్ నాయకులు చెప్పారు.



**నేను గొడ్లకు పోవాల్సి వచ్చింది...**

"నేను డిగ్రీ డిస్ కంటిన్యూ చేశాను, డిగ్రీ చేయలే... ఇంటర్ మీడియెట్ పాసయ్యాను. అంతే మా నాన్న చెప్పిండు మా నాన్న రైతు. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, ఒకరు గొడ్ల జీతగాడు ఉంటాడు ప్రతీ సంవత్సరం 8వతరగతి పాసైనప్పుడు నాకు 19 సంవత్సరాలే. బాలశిక్ష కూడా చదివినా, రెండు సంవత్సరాలు రెండేసి తరగతులు పాసయ్యాను. తర్వాత 5వ సంవత్సరం తీసుకుపోయి గవర్నమెంట్ స్కూలులో వేసిండ్రు...నా ఖర్మ కాలి ఆ సంవత్సరం గొడ్ల జీతగాడు దొరకలా. నీవు గొడ్లకు పోవాల్సిందే అని మా నాన్న చెప్పిండు.,అంతే నాన్న వాక్కు వేదవాక్కు. వయసు 13 సంవత్సరాలు 20, 25 ఎకరాల భూమి ఉంది కాని గొడ్ల జీతగాడు దొరకలా...గొడ్లకాడికి వెళ్లాను. ఇద్దరు పెద్ద జీతగాళ్లు, మధ్యతరగతి కుటుంబం ఇబ్బందేమీ లేదు కానీ గొడ్లకు వెళ్లడం మొదలు పెట్టినా....బీడు భూములు అక్కడ చేసేదేమీ లేదు...ఒక రోజు ఆలోచించి 11 సంవత్సరాలకే ఇంట్లో నాన్నకు చెప్పకుండా ఇంట్లో నుంచి పారిపోయాను. చదవాలని కోరిక ఉన్నా చదవలేక పోయినా అదొక చరిత్ర...అలా కష్టపడి ఉన్నత స్థానానికి ఎదిగాను. నా జీవిత చరిత్ర ప్రజలందరికీ స్ఫూర్తి దాయకం కావాలి" అని నామ నాగేశ్వరరావు వివరించారు.

**ఓటర్లు కాంగ్రెస్ పాలకులను నిలదీయాలి**


"మీరు ఓటర్లను అడగండి రైతుబంధు 15వేల రూపాయలు ఇచ్చి ఓటు అడుగు అని కాంగ్రెస్ నేతలను నిలదీయాలని నామ కార్యకర్తలకు సూచించారు. కల్యాణ లక్ష్మీ తులం బంగారం అడగండి గ్యారంటీల మీద అడగండి ఏ బూత్ ఆ బూత్ బూత్ కమిటీ, గ్రామ నాయకులు ఓటర్ల వద్దకు వెళ్లి గ్యారంటీలను అమలు చేయలేదని సర్కారు గురించి వివరించి చెప్పాలని నామ నాగేశ్వరరావు ఉద్వేగంగా కార్యకర్తలను ఉద్దేశించి కోరారు. కేసీఆర్ గారికి అండగా ఉండాలని కార్యకర్తలను కోరారు. కార్యకర్తల బలంతో ఖమ్మం జిల్లా చరిత్రను తిరగరాయాలని నామ కార్యకర్తలను కోరారు.

**జాతీయ రహదారులను నిర్మించా...**

ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో నేను పార్లమెంటుకు వెళ్లా, నేను ఖమ్మం జిల్లా అభివృద్ధి గురించి, తెలంగాణ గురించి తాను ఆలోచిస్తానని నామ చెప్పారు. తాను ఎంపీ కాకముందు ఖమ్మం జిల్లాలో ఒక్క హైవే లేదని, కానీ తాను ఎంపీ అయ్యాక తాను రాసిన లేఖలు, పార్లమెంటులో చేసిన పోరాటంతోనే జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. కేంద్ర మంత్రుల వద్దకు వెళ్లి పోరాడి జాతీయ రహదారులను నిర్మించానని నామ పేర్కొన్నారు. ఈ సమావేశం లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ, జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, మీగడ శ్రీనివాస్ యాదవ్, బంకా మల్లయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, అనంతరెడ్డి, ఎర్ర వెంకన్న, తోట ధర్మ, కొమ్మూరి స్వాతి, వీరారెడ్డి, భిక్షం, కోడే బాబు, పర్సా సీతారామయ్య, పంది శ్రీను, రాజా సహ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రజా ఆశీర్వాద యాత్ర గ్రాండ్ సక్సెస్ : కొండా

**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్‌లో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యిందన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. యాత్ర చివరి రోజు సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ కు ముందు ప్రజలందరి ఆశీర్వాదం తీసుకోవడానికే యాత్రను చేపట్టానన్నారు. కానీ ఈ యాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన చెప్పారు. యాత్ర లో భాగంగా గ్రామాలకు వెళ్లిన తనకు మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారన్నారు.




వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ప్రజలందరి ఆదరాభిమానాలను చూశాక తాను 3 లక్షల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదన్నారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన, కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయని ఆయన చెప్పారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కూడా ఈ సారి తన గెలుపు కోసం పని చేయడా నికి సిద్ధమయ్యారని ఆయన తెలిపారు.

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైరయ్యారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. దీంతో వారంతా ఇప్పుడు రంజిత్ రెడ్డికి సహకరించడం లేదన్నారు. ఓటమి భయం పట్టుకోవడంతో రంజిత్ రెడ్డి కులాలు, మతాల పేరిట ఓట్లు అడుక్కుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో లో చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని బీజేపీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

### అభయ వెంకటేశ్వర స్వామిని

## సందర్శించిన నామా, వద్దిరాజు



**ఖమ్మం, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం నగరం ఖానాపురం హవేలిలో కొలువైన స్వయంభు అభయ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆల యాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి శనివారం ఉదయం ఖమ్మం ఖానాపురం హవేలి యుపీహెచ్ కాలనీలో నెలకొన్న శ్రీవెంకటేశ్వర స్వామి 20వ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ పాలక మండలి సభ్యులు, అర్చకులు ఎంపీలు రవిచంద్ర, నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ మధులకు మంగళవాయిద్యాలు, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.స్వామి వారిని దర్శించుకుని తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు,వేద పండితు లు ఆశీర్వచనాలు పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సార్వత్రిక సమరం
జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
14 ఏప్రిల్ 2024


## వందరోజుల్లోనే కాంగ్రెస్‌పై భ్రమలు తొలిగిపోయాయి

- అతితక్కువ సమయంలోనే అత్యధిక ప్రజావ్యతిరేకత
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** చరిత్రలోనే అతి తక్కువ సమయంలో అత్యధిక ప్రజా వ్యతిరేకతను కాంగ్రెస్ సర్కారు మూటగట్టుకున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ స్పష్టంచేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై వందరోజుల్లోనే ప్రజానీకానికి ఉన్న అన్ని భ్రమలు తొలగిపోయాయని తెలిపారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతలతో ఇవాళ హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నాగర్ కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వందకు వందశాతం గెలవబోతున్నారని కుండబద్దలు కొట్టారు. నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అత్యధిక మెజారిటీ సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని ఈ సందర్భంగా కేటిఆర్ తేల్చిచెప్పారు. ఇటీవల కొడంగల్ లో జరిగిన ఒక సమావేశంలో ముఖ్యమంత్రిలో ఓటమిభయం స్పష్టంగా కనిపించిందని తెలిపారు. తనకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయని సీఎం అసహనంతో మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. పరిపాలన చేతకాకపోవడం వల్లే ప్రజల దృష్టి మరల్చేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. అసమర్థ ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని స్పష్టంచేశారు.

## బాపు, బేటా, బేటీల పాలనలో రాష్ట్రం అప్పులపాలు

- చీమలు పెట్టిన పుట్టలో పాములాగా రాష్ట్రాన్ని దోచేశారు
- పేదలను బలహీన వర్గాలను సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ
- పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** గత పదేండ్లలో బాపు, బేటా, బేటీల పాలనలో రాష్ట్రం అప్పుల పాలైందని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆమె ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆసిఫాబాద్‌లో శనివారం ప్రచారంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాహుల్ గాంధీ కావాలనుకుంటే యూపీఏ పదేళ్ల కాలంలోనే ప్రధానమంత్రి అయ్యేవారని, కానీ ఏనాడూ ఆయన పదవిని ఆశపడకుండా ప్రజలందరినీ కలిపి ఉంచడమే ఆయన లక్ష్యంగా భావించారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల మీద గౌరవంతోటే వంద రోజుల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, 500కి సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళలను, బలహీన వర్గాలపై గౌరవంతో, వారి అభివృద్ధిక కోసం కృషి చేస్తుందన్నారు. అందుకే ఆదిలాబాద్ పార్లమెంట్‌కు మహిళకు టికెట్టిచ్చి గౌరవించిందన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణను భారీ మెజార్టీ తో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే వ్యక్తికి పట్టం కట్టి దేశా అభివృద్ధిలో యువత భాగస్వాములు అవాలని కోరారు. బీఆర్ఎస్, బిజెపీల పని తీరును గత 10 సంవత్సరాల నుంచి చూస్తున్నాం. కుళ్ళు కుతంత్రాలతో నిండి, బలహీన వర్గాల హక్కులను హరించి, పాలన కొనసాగించారని విమర్శించారు. లిక్కర్ స్కామ్, ఫోన్ ట్యాపింగ్, భూ మాఫీయాలను గత 10 సంవత్సరాల నుంచి కేసీఆర్, కేటీఆర్ పెంచి పోషించారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ బలహీన వర్గాలను మోసం చేస్తూ, వారిని అణిచివేసే దొరతనం, అహంకారం కేటీఆర్‌కు ఇంకా తగ్గలేదన్నారు. కేటీఆర్ బలహీన వర్గాలను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఉద్యమ పేరు చెప్పుకుంటున్న కేటీఆర్ ఉద్యమ సమయంలో ఎక్కడున్నారు అందరికీ తెలిసిందే. యువత, బడుగు, బలహీన వర్గాలు పోరాటం చేస్తే తెలంగాణ వచ్చిందని, చీమలు పెట్టిన పుట్టలో పాములాగా కెసిఆర్ కుటుంబం చొరబడి తెలంగాణను నాశనం చేశారని దుయ్యబట్టారు. ఉద్యమ సమయంలో అడ్రస్ లేని లిక్కర్ రాణి, తెలంగాణ వచ్చిన తర్వాత బాపు బేటా బేటీల పాలనలో తెలంగాణ ప్రజలు ఎంతో నష్టపోయారని అన్నారు. కేసీఆర్ పాలనలో జరిగిన ఒక్కొక్క స్కాములు బహిర్గతమైతుంటే తెలంగాణ ప్రజలు నివ్వరబోతున్నరని అన్నారు.

## బిజెపి పదేళ్ల పాలనలో చేసింది శూన్యం

- భూ కబ్జాదారులకు ఓటు వేయకండి
- వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య
- వెయ్యి మంది కాంగ్రెస్ పార్టీలో చేరిక




**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 13 (జనం సాక్షి) :** బీజేపీ పదేండ్ల కాలంలో చేసిందేమీ లేదని వరంగల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు. వరంగల్ హంటర్ రోడ్ లోని డీ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పశ్చిమ శాసనసభ నియోజక వర్గ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశంలో కడియం కావ్య, శాసన సభ్యులు జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలో డివిజన్ లవారిగా దాదాపు 1000 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ సేవ అనే పదానికి అర్థం తెలియని వాళ్ళు రాజకీయాల ముసుగులో భూ కబ్జాలు, దోపిడీలకు తెరలేపారని, భారతీయ జనతా పార్టీ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి చెప్పలేక, చిల్లర మాటలతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. వర్ధన్నపేట భూకబ్జాల తరువాత మిగతా నియోజక వర్గాల్లో దోపిడీ కోసం మీ ముందుకు ఓ దొంగ వస్తున్నాడని, జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ, ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తోందన్నారు. అన్ని కులాలు, మతాలతో కూడుకున్న సెక్యులర్ పార్టీ కాంగ్రెస్ అని కడియం కావ్య గుర్తు చేశారు. స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ మే 13వ తారీకు జరిగే ఎన్నికలు భారతదేశ పరిస్థితిని నిర్ణయించ బోతున్నాయన్నారు. మోడీ దేశవ్యాప్తంగా కులాల మతాల మధ్య చిచ్చుపెట్టి సామాన్య సామాజిక వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తూ దళితుల మీద దాడులు చేస్తూ హత్యలు చేయించాడని, అందుకు బీజేపీకి ఓటేయాలా? అని ప్రశ్నించారు. వరంగల్ ఇంటి బిడ్డ డాక్టర్ కడియం కావ్యని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. సమావేశంలో పరకాల శాసనసభ్యులు కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి , వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్ నాగరాజు , వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ కడియం కావ్యాను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎన్నారై బిఆర్ఎస్ యూకే అధ్యక్షులు అశోక్



**లండన్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎన్నారై బిఆర్ఎస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి కోరారు. ఆయన అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి యూకే కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 100 రోజుల కాంగ్రెస్ పాలనలో విద్యుత్ సమస్యలు, నీళ్ల సమస్యలు, రైతుల ఆత్మహత్యలు,కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలుచేయకపోవడం పై ప్రజలు ఆగ్రహం ఉన్నారని, ప్రజల పక్షాన నిలబడి పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని నియోజికవర్గాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల్ని భారీ మెజారిటీతో పర్లియామెంట్ కు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేడు సోషల్ మీడియా ప్రభావం అభ్యర్థుల గెలుపులో ఎంతో కీలకంగా మారిందని, ఉద్యమ సమయం నుండి ఎన్నారై బీ.ఆర్.యస్ యూకే సోషల్ మీడియా వేదిక ద్వారా పార్టీ కి ఎంతో సేవలందించిన సంగతి గుర్తు చేస్తూ రానున్న ఎన్నికల్లో తప్పకుండా బీ.ఆర్.యస్ పార్టీ గెలుపుకై అహర్నిశలు శ్రమిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి, రాష్ట్ర సమస్యల పట్ల పార్లమెంట్ వేదికగా తెలంగాణ గొంతుకై పనిచేసేది అవసరమైతే పోరాటం చేసేది కెసిఆర్ గారి నాయకత్వంలోని గులాబీ పార్టీ ఎంపీలు మాత్రమేనని, మరి రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సంబంధించి స్థానికంగా ఉన్న బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై బి.ఆర్.యస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి, అడ్వైసరి బోర్డు వైస్ చైర్మన్ చందుగౌడ్ సిక్కా, ఉపాధ్యక్షులు నవీన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ కడుదుల, కార్యదర్శి సత్యమూర్తి చిలుముల, ఎన్నారై భారస నాయకులు రవి ప్రదీప్ పులుసు, అబ్దుల్ జాఫర్, వెంకట్ రెడ్డి డొంతుల, సురేష్ గోపతి, వీర ప్రవీణ్ కుమార్, రమేష్ ఎసెంపెల్లి, రవి రేతినేని, సత్యపాల్ పింగిళి, పృథ్వీ రావుల, గణేష్ కుప్పలా, మధు యాదవ్ ఆబోతు పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగొద్దు

- పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా
- కాగ్నా నది నుండి తాగు నీరు అందించే పంప్ హౌస్ పరిశీలన



**కొడంగల్ ఏప్రిల్13(జనం సాక్షి) :** తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూరు సమీపంలోని కాగ్నా నది నుండి త్రాగు నీరు అందించే పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ప్రిన్సిపల్ సెక్రటరీ పరిశీలించారు. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించడం జరుగుతుందని ఆయన అన్నారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్టిలను ఏర్పాటు చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. కాగ్న నది ఇంటెక్ వెల్ నుండి కొడంగల్ ,యాలాల మండలంలోని గ్రామాలకు మంచి నీరు 2.5 ఎంఎల్డి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకోవడానికి వీలుగా ప్రతి గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల నిధులతో 19,605 చేతిపంపులు, 14708 సింగల్ ఫేస్ , 5 హెచ్పి పంపుసెట్లు, 605 మంచినీటి బావులు, 662 కిలోమీటర్ల ఇంట్రా పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద అవును నువ్వు చెప్పడానికి జరిగిందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు 3.54 కోట్ల నిధులను మంజూరు చేయగా ఈ నిధులతో 1044 పంపు సెట్లు 495 చేతిపంపులకు మరమ్మత్తులు చేయించామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 23975 గ్రామాలకు 37002 ఓహెచ్ఎస్ఆర్ ల ద్వారా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటిని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఓహెచ్ఎస్ఆర్ క్లోరినేషన్ చేసి పరిశుద్ధమైన మంచినీటిని ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం పరిగి మండలం రాఘవపూర్ 135 ఎమ్.ఎల్.డి నీ సందర్శించి ఏఏ గ్రామాలకు త్రాగునీరు చేరుతున్న విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యటనలో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఎస్ఈ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు బాబు శ్రీనివాస్ , చల్మారెడ్డి, వెంకటరమణ, జెడ్పి సీఈఓ సుధీర్, డిపిఓ జయసుధ, ఆర్డిఓ శ్రీనివాస్,తహసిల్దర్ బి.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటు అవసరం

- రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త






**ఎల్బీనగర్/ ఉప్పల్, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని రాష్ట్ర టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఉప్పల శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ వేసవికాలంలో తాగేందుకు గుక్కెడు నీరు లభించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను ఆయన అభినందించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని గెలిచేందుకు మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతకుముందు ఉప్పల శ్రీనివాస్ గుప్తను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ అధ్యక్షులు సి.దత్తయ్య, ప్రధాన కార్యదర్శి అనపూసల రామస్వామి, సభ్యులు మధు, దుర్గాప్రసాద్, మహేందర్ గౌడ్, ఎస్.వెంకటేష్, రోహిత్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఉప్పల్, రామంతాపూర్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సైతం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు పాండు గుప్తా, ఐవీఎఫ్ మేడ్చల్ జిల్లా జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి రమేశ్, కోశాధికారి బోనగిరి శ్రవణ్‌కుమార్, ఐవీఎఫ్ స్టేట్ ఆధ్యాత్మిక చైర్మెన్ బోనగిరి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బీఆర్ఎస్ పని ఖతం

- బీజేపీ తెలంగాణకు మోసం చేసింది
- డిండి ఎత్తిపోతల పథకానికి ఏదుల నుండి నీరు తీసుకువస్తాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**దేవరకొండ, ఏప్రిల్ 13 (జనంసాక్షి) :** రాష్ట్రంలో బీఆర్ఎస్ పని ఖతమైందని మంత్రి ఉత్తవమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ప్రాంతంలో ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో 13,14 ఎంపీ సీట్లను కాంగ్రెస్ గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, కేసిఆర్‌కు బైబై చెప్పారని,వాళ్ళ అహంకారం, పిచ్చి పిచ్చి మాటలల్లే ప్రజలు ఆపార్టీని బొంద పెట్టారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎంతో అన్యాయం చేసింది, రాష్ట్ర విభజన తరువాత ఏపీకి నిధులు ఇచ్చి, మనకు ఇవ్వాల్సిన నిధులు మాత్రం తుతూ మంత్రంగా ఇచ్చిందన్నారు. బీజేపీ తెలంగాణకు మోసం చేసింది, వాళ్ళకు ఓట్లడిగే అర్హత లేదని, మోడీ ప్రభుత్వం ప్రైవేటు కంపెనీలకు రద్దు చేసి 50 లక్షల ఉద్యోగాలు రాకుండా చేశారన్నారు. రాష్ట్రంలో గిరిజనుల రిజర్వేషన్లు పెరగడానికి నేనే కారణమని,రాష్ట్ర సమస్యలపై పార్లమెంట్‌లో మోడీ ప్రభుత్వాన్ని గడగడలాడిం చానన్నారు. రాష్ట్రంలో ప్రతి పంటకు మద్దతు ధర ఇస్తామన్నారు. కేసిఆర్ లా కుర్చీ వేసుకుని కూర్చుని ప్రాజెక్టుకు పూర్తి చేస్తానని మాట్లాడనని ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టుతోపాటు ఈ ప్రాంతంలో ఉన్న అన్ని ఎత్తిపోతల పథకాలను పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల ఎంపీపీ లు జడ్పిటిసిలు మాజీ సర్పంచులు పిఎసిఎస్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105